సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
శనివారం | 6 డిసెంబర్ 2025 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 46
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశం...

APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం విదియ రా.12.54, మృగశిర మ.11.59, వర్జ్యం రా.7.52 నుంచి 9.23 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.6.19 నుంచి 7.48 వరకు

# భారత్ తటస్థంగా ఉండదు

- మేం శాంతికే సపోర్ట్ చేస్తాం
- దౌత్యం ద్వారా ఈ వివాదం ముగించాలి
- భారత్‌కు నిజమైన స్నేహితుడు రష్యా
- ఉక్రెయిన్ యుద్ధంపై ప్రధాని మోడీ స్పందన, సాంకేతికత, కృత్రిమమేధ, అంతరిక్ష రంగాల్లో కలిసి పనిచేస్తామన్న పుతిన్

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా లేదని, శాంతివైపు ఉందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జరిగిన చర్యలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో మోదీ ఈ విషయాన్ని చెప్పారు. కేవలం చర్చలు, దౌత్యం ద్వారా ఈ వివాదం ముగియాలని ఆయన పేర్కొన్నారు. శాంతియుత పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.



6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ
- లాభాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు
- వృద్ధి రేటు అంచనాలను 7.3 శాతానికి పెంచిన కేంద్ర బ్యాంక్
- ద్రవ్యోల్బణం అంచనాలను 2 శాతానికి తగ్గింపు
- పీఎస్‌యూ బ్యాంకింగ్ రంగ షేర్లలో బలమైన కొనుగోళ్లు

## పండుగ వాతావరణంలో మెగా పీటీఎం

- మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీలో కార్యక్రమం
- పాల్గొన్న సీఎం చంద్రబాబు, విద్య, ఐటీ మంత్రి లోకేష్
- పెద్ద ఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు
- గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం
- ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం
- విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించిన ముఖ్యమంత్రి
- నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీ లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(మెగా పీటీఎం 3.0) ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ముందుగా భామిని ఆదర్శ పాఠశాల ఆవరణానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు.



2లో

## వికసిత్ భారత్‌కు అవసరమైన సహకారం



6లో

ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్ష

భారత్- రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు.

## రష్యా జీ-7 కూటమిలో చేరబోదు



6లో

- అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్
- మా విధానాలు ఎవరికీ వ్యతిరేకం కాదన్న పుతిన్


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## పిల్లల తల్లిదండ్రుల మైండ్ సెట్ మారాలి

- ప్రభుత్వ పాఠశాలలపై మరింత అవగాహన రావాలి
- 2029కల్లా దేశంలో నెం.1గా ఏపీ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతా
- పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా విధానం
- విద్యతో పాటు నైతిక విలువలు కూడా విద్యార్థులకు అవసరం
- భామిని మెగా పిటిఎంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్



2లో

ప్రభుత్వ పాఠశాలలు అంటే కొంత మందికి చిన్న చూపు ఉంది, ఆ మైండ్ సెట్ మారాల్సిన అవసరం ఉంది. 2029కల్లా రాష్ట్రంలో విద్యారంగాన్ని నెం.1 చేసే బాధ్యత తీసుకుంటా. టెక్నాలజీతో జోడించి మెరుగైన విద్యను అందిస్తా. మూడేళ్లలో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ సాధించాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ఆయన ఆదేశాలను తు.చ తప్పకుండా అమలుచేసేందుకు కృషిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు.

## తెలుగుదేశంలో వ్యక్తులు కాదు పార్టీ శాశ్వతం



3లో

- చట్టబద్ధమైన పనుల కోసం కేడర్ వెళితే అధికారులు స్పందించాలి
- అధికారంలోకి రావడం వెనుక కార్యకర్తల కష్టం దాగి ఉంది
- హుండీలో రూ.50 కోట్లు కొట్టేస్తే సైకో దృష్టిలో చిన్న దొంగతనమా?
- పాలకొండ టీడీపీ కార్యకర్తల సమావేశంలో యువనేతలోకేష్

## దేశానికి పనికొచ్చే శక్తులుగా విద్యార్థులు ఎదగాలి

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతర సమన్వయం అవసరం
- మంత్రి నారా లోకేష్ చొరవతో చేపట్టిన మెగా పీటీఎంలు మంచి ఫలితాలు ఇస్తాయి
- జెన్‌జీ కాలంలో విభిన్న రంగాల్లో సృజన అందరికీ తప్పని సరి
- గంజాయి, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని కలిసికట్టుగా నిర్మిద్దాం
- చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూల్‌లో పిటిఎంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్



2లో

## అంతా ఇంతే!




స్కూల్లో దాదాగిరి చేస్తున్నాడు, పుతిన్ అంతటి వాడవుతాడేమో

## బెత్తం దెబ్బలు తీపి గుర్తులుగా మిగిలిపోవాలి



2లో

- దెబ్బలు తిన్న చేతులే... నేడు జాతీయస్థాయిలో సంతకాలు చేస్తున్నాయి
- ఆనాటి విద్యార్థుల గురుభక్తిని నేటి విద్యార్థులతో పంచుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- ఉపాధ్యాయులది, విద్యార్థులది గొప్ప అవినావభావ అనుబంధం : మంత్రి ఆనం

## గ్రామీణ ప్రజల ఆరోగ్యానికే కూటమి తొలి ప్రాధాన్యత

- అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్ సెంటర్లు మంజూరు
- వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం
- ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి అడుగులు
- అనుసంధానానికే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్‌తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు.



3లో



## ఏపీ సీఎంను కలిసిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు హాజరుకావాలని ఆహ్వానం




# పండుగ వాతావరణంలో మెగా పీటీఎం

**● మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీలలో కార్యక్రమం ● పాల్గొన్న సీఎం చంద్రబాబు, విద్య, ఐటి మంత్రి లోకేష్ ● పెద్దఎత్తున హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు ● గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సీఎం ● ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారం ● విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించిన ముఖ్యమంత్రి ● నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు**




పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం భామిని ఆదర్శ పాఠశాల, జూనియర్ కాలేజీలో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్(మెగా పీటీఎం 3.0) ఆద్యంతం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ వేడుకకు పెద్దఎత్తున విద్యార్థులు, తల్లిదండ్రులు హాజర య్యారు. ముందుగా భామిని ఆదర్శ పాఠశాల ఆవరణానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సీఎం, మంత్రి లోకేష్ ఇంటరాక్ట్ అయ్యారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి లోకేష్ వివరించారు. ఎఫ్ఎల్ఎన్ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, ప్రోగ్రెస్ రిపోర్ట్ లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. అనంతరం జాదూ పిటార్, గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ ను పరిశీలించారు. లిపాఠశాలలో స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్ సందర్శనలి పాఠశాలలో స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్ ల్యాబ్, స్టెమ్ ల్యాబ్ ను మంత్రి లోకేష్ తో కలిసి చంద్రబాబు పరిశీలించారు. వివిధ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. విద్యార్థులు రూపొం దించిన పలు ఆవిష్కరణలు, ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. లివిద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖిలి ల్యాబ్ లను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ పాఠశాలలోని తొమ్మిదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్ లు, హాజరు శాతంను పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల పనితీరు, ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల అభ్యసన ఫలితాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి వాకబు చేశారు. తల్లిదండ్రుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అందరితో కలిసి ఫోటోలు దిగారు. లిప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి శ్రీకారంలి భామిని ఆదర్శ పాఠశాల వేదికగా ప్రభుత్వ పాఠశాలల్లో క్లిక్కర్ విధానానికి మంత్రి నారా లోకేష్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. తరగతి గదిలో వీడియో ప్రదర్శించి క్లిక్కర్ విధానం ద్వారా స్టూడెంట్ అసెస్ మెంట్ చేశారు. క్లిక్కర్ విధానంలో 2,300 వీడియోలు రూపొందించినట్లు ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబునాయుడుకు వివరించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు దిగారు. లినైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలులి మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ను పురస్కరించుకుని సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల మైండ్ సెట్ మారాలి

**● ప్రభుత్వ పాఠశాలలపై మరింత అవగాహన రావాలి ● 2029కల్లా దేశంలో నెం.1గా ఏపీ విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతా ● పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా విధానం ● విద్యతో పాటు నైతిక విలువలు కూడా విద్యార్థులకు అవసరం ● భామిని మెగా పిటిఎంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్**




పాలకొండ: ప్రభుత్వ పాఠశాలలు అంటే కొంత మందికి చిన్న చూపు ఉంది, ఆ మైండ్ సెట్ మారాల్సిన అవసరం ఉంది. 2029కల్లా రాష్ట్రంలో విద్యారంగాన్ని నెం.1 చేసే బాధ్యత తీసుకుంటా. టెక్నాలజీతో జోడించి మెరుగైన విద్యను అందిస్తా. మూడేళ్లలో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ సాధించాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. ఆయన ఆదేశాలను తు.చ తప్పకుండా అమలుచేసేందుకు కృషిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. పాలకొండ నియోజకవర్గం భామిని ఎపి మోడల్ స్కూలులో నిర్వహించిన మెగా పిటిఎం 4.0 కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... తల్లి రుణం, తండ్రి రుణం, గురువు రుణం. ఇవి ప్రతి ఒక్కరు తీర్చాల్సిన రుణాలు. శ్రీకాకుళంకి చెందిన ప్రముఖ కథా రచయిత కాళీపట్నం రామారావు (కారా) మాస్టారు ఒక గొప్ప మాట చెప్పారు. మనం తీర్చాల్సిన ఇంకో ముఖ్యమైన రుణం ఉందని చెప్పారు. అదే సామాజిక రుణం. సమాజం మనకి ఎంతో ఇస్తోంది, సమాజానికి మనం ఎంతోకొంత తిరిగి ఇవ్వాలి. బడిని బాగుచేసి సామాజిక రుణం తీర్చుకుందాం. ఆయన ఇప్పుడు మన మద్యలో లేరు. కానీ, ఆయన రాసిన కథలు, లక్ష కదలతో అయన ఏర్పాటు చేసిన కథానిలయం ఎప్పటికి మనతోనే ఉంటుంది. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ మన కారా మాష్టారు. ఆయన గురించి మీరంతా తెలుసుకోవాలి.

**అంతా కలసి బడిని బలోపేతం చేయాలి**

దేశ భవిష్యతు క్లాస్ రూమ్ నుండే ప్రారంభం అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు గారు బలం గా నమ్ముతారు. ప్రపంచానికి నైపుణ్యం ఉన్న యువతను ఇవ్వాలనేది మన సీఎం గారి కల. అయన కల నేరవేరాలంటే విద్యావ్యవస్థకు పూర్వ వైభవం తీసుకురావాలి. ఇందులో అందరూ భాగస్వాములు కావాలి, బడిని బలోపేతం చెయ్యాలి. అందరిని బడితో అనుసంధానం చేయాలి. అదే లక్ష్యంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసే వేదిక మెగా పిటిఎం ప్రారంభించాం. మొదటి మెగా పిటిఎం బాపట్లలో చేసాం. రెండో మెగా పిటిఎం సత్యసాయి జిల్లాలో చేసాం. మూడో మెగా పిటిఎం పార్వతీపురం మన్యం జిల్లాలో చేస్తున్నాం. ఈ మూడు మెగా పిటిఎం కార్యక్రమాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. అభివృద్ధి వికేంద్రికరణ ఎలా చేస్తున్నామో అన్ని ప్రాంతాల్లో విద్యపై కూడా ఫోకస్ పెట్టాం.

**ఎన్నిపనులున్నా పిటిఎంకు వెళ్తా**

పిల్లలు దేవుడితో సమానం. పిల్లలు మన భవిష్యతు. పిల్లలు అంటే నాకు బాగా ఇష్టం.

అందుకే నేను విద్యాశాఖ ఎంచుకున్నా. మిమ్మల్ని చూస్తే నా పిటిఎం గుర్తుకు వస్తోంది. క్లాస్ లో మాది అల్లరి బ్యాచ్, మాక్లాస్ టీచర్ ఎప్పుడూ అమ్మకి కంప్లయింట్ చేసేది. మా నాన్న నా పిటిఎంకు రాలేదు. మీ పిటిఎం కి సిఎం వచ్చారు. మీరంతా అదృష్టవంతులు. ఎంత పని వత్తిడి ఉన్నా దేవాన్ష్ పిటిఎంకు వెళ్తా. పిల్లలు ఇంత కాన్ఫిడెన్స్ గా మాట్లాడటం చూసి ఆశ్చర్యపోయా. మన పిల్లలు అద్భుతంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

**ఒక తల్లికష్టం రాష్ట్రానికి సిఎంని చేసింది**

చదువు విలువ గురించి మీకు ఒక కథ చెప్తాను. ఆ కాలంలో మన దేశాన్ని బ్రిటిష్ వాళ్ళు పరిపాలిస్తున్నారు. ఒక అబ్బాయి తల్లి కష్టపడి కొడుకుని చదివించారు. ఒకసారి కొడుకుకి మూడు రూపాయలు ఫీజు కట్టాలి. ఆమె దగ్గర డబ్బులు లేవు, తన పుట్టింటి వాళ్ళు ఇచ్చిన పట్టుచీర తాకట్టు పెట్టి ఫీజు కట్టారు. తల్లి పడిన కష్టానికి ఫలితం దక్కింది. తల్లి కష్టపడటం చూసిన కొడుకు కష్టపడి చదివాడు. బారిస్టర్ అయ్యాడు, ఒక పేపర్ కి ఎడిటర్ కూడా అయ్యాడు.స్వాతంత్ర్య సమరయోధుడు గా మారి బ్రిటిష్ వాళ్ళను ఎదురించాడు. స్వాతంత్ర్యం వచ్చాక ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే మన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారు. స్వాతంత్ర్యం రాక ముందే చదువు విలువ తెలుసుకున్న అ తల్లి పేరు సుబ్బమ్మ. ఇది పిల్లలంతా మర్చిపోకూడదు. మనం ఈస్థాయికి రావడానికి తల్లిదండ్రుల త్యాగాలు ఉన్నాయి. మనకు జ్వరం వస్తే వారు బాధపడతారు. వారి కలలను నెరవేర్చాల్సిన బాధ్యత మీపై ఉంది.

**విద్యతోపాటు నైతిక విలువలూ ముఖ్యమే**

పిల్లల భవిష్యత్తు బాగుండాలి అంటే విద్య ఒక్కటే సరిపోదు. నైతిక విలువలు కూడా ఉండాలి. అందుకే మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చాగంటి కోటేశ్వరరావు గారిని నైతిక విలువలు నేర్పడానికి సలహాదారుగా నియమించారు. చాగంటి కేబినెట్ ర్యాంకు ఇచ్చినా ప్రభుత్వ వాహనం,ఫోన్ వాడటం లేదు. విద్యార్థుల కోసం ఆయన నైతిక విలువలపై పుస్తకాలు రూపొందించారు. 6వ నుండి 10వ తరగతి పిల్లలకు నైతిక విలువల పాఠాలు చెబుతున్నాం. విజయవాడలో విలువల విద్యా సదస్సు ఏర్పాటు చేసాం. ఎవరైనా అరగంట మాట్లాడితే బోర్ కొడుతుంది. కానీ చాగంటి గారు మాట్లాడుతుంటే పిన్ డ్రాప్ సైలెన్స్. ఆయన మాట్లాడుతుంటే 2 గంటలు పాటూ నేను, పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అంతా అలా వింటూ ఉండిపోయాం. తల్లి ప్రేమ, నాన్న త్యాగం, గురువు గొప్పతనం గురించి అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. అయన ఒక గొప్ప మాట చెప్పారు. మన తల్లితో చెప్పుకోలేని పనులు మనం అస్సలు చెయ్యకూడదు అని అన్నారు. ఇంకో ముఖ్యమైన విషయం.. మొన్న పుట్టపర్తిలో సత్య సాయిబాబా గారి శతదినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాను. గ్రౌండ్ లో వేలమంది విద్యార్థులు కింద 3 గంటలు కూర్చున్నారు. ప్రోగ్రామ్ అయ్యక అంతా లేచి నీట్ గా గ్రౌండ్ క్లీన్ చేసి వెళ్ళారు. ఒక్క పేపర్ ముక్క కూడా లేదు. మనం కూడా మన స్కూల్స్ ని అంతే నీట్ గా ఉంచుకోవాలి.

**స్టూడెంట్ అసెంబ్లీలో అద్భుత ప్రదర్శన చేశారు**

రాజ్యాంగ దినోత్సవం రోజు అమరావతిలో నిర్వహించిన స్టూడెంట్ అసెంబ్లీలో విద్యార్థులు అద్భుత పనితీరు కనబర్చారు.మాక్ అసెంబ్లీలో శాసనసభ్యులకన్నా అద్భుతంగా మాట్లాడి మా అందరికీ దశ,దిశ ఇచ్చారు. ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ఉంది. మహిళలను కించపర్చే పదాలు గాజులు తొడుక్కున్నావా, చీరకట్టుకున్నావా, అమ్మాయిలా ఏడవొద్దు వంటి పదాలకు ఫుల్ స్టాప్ పెట్టండి. విద్యామంత్రి లోకేష్ చెప్పాడు, అలాంటివి వాడొద్దని చెప్పండి. మహిళలను మగవారితో సమానంగా గౌరవించినపుడే సమాజం అభివృద్ధి, ఇతరదేశాలకన్నా ముందుంటుంది. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. చదువుకునేటప్పుడు నేను, బ్రహ్మణి చెరోసగం పనులు. నిజమైన మార్పు ప్రాథమిక పాఠశాల నుంచే మొదలవుతుంది. రాజ్యాంగం మనకి కొన్ని హక్కులు ఇచ్చింది. అవి మీకు తెలియాలని బాలల భారత రాజ్యాంగం పుస్తకం తెచ్చాం. ఆ పుస్తకం అందరూ చదవాలి.

**రాజకీయాలకు అతీతంగా స్కూళ్లు**

పాఠశాలల్లో రాజకీయాలు ఉండకూడదన్నది మా విధానం. అందుకే ఇప్పుడు స్కూళ్లలో ఎక్కడా ఎక్కడా సిఎం, డిప్యూటీ సిఎం, నా ఫోటో లేదు. విద్యను రాజకీయాలను దూరంగా పెట్టాలన్న సిఎంగారి ఆదేశాలను అమలు చేస్తున్నాం. ఇప్పుడు స్కూళ్లకు రాజకీయ పార్టీల రంగులు లేవు. పాఠశాలల్లో రాజకీయ కార్యక్రమాలు లేవు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి పేరుతో స్టూడెంట్ కిట్స్ ఇస్తున్నాం. డొక్కా సీతమ్మ గారి పేరుతో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సంస్కరణలు తెచ్చాం. క్లిక్కర్ టెక్నాలజీ తీసుకువచ్చాం. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ పంపాలని ఆదేశించారు. అక్కడ నేర్చుకొని ఆ క్వాలిటీ ఎడ్యుకేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే బాధ్యత తీసుకుంటా. లీప్ యాప్ ద్వారా మీ పిల్లల మార్కులు, అటెండెన్స్, ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుంది. లీప్ యాప్ ద్వారా తల్లిదండ్రులు, పిల్లలను అనుసంధానం చేస్తున్నాం.

**సంస్కరణలు అమలు చేస్తున్నాం**

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చాం. 9600 పాఠశాలల్లో వన్ క్లాస్ %-% వన్ టీచర్ విధానాన్ని అమలుచేస్తున్నాం. కరికులంలో మార్పులు చేసాం. టీచర్ ట్రాన్సఫర్ యాక్ట్ తీసుకొచ్చి పారదర్శకంగా బదిలీలు చేశాం. మౌలిక సదుపాయాల నుండి ఫలితాల వరకు పాఠశాలలకు స్టార్ రేటింగ్‌లు ఇచ్చాం. హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ తీసుకొచ్చాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ టార్గెట్ గా పెట్టుకున్నాం. స్కూల్స్ లో మానసిక ఆరోగ్యం, కెరీర్ కౌన్సిలర్లను నియమించాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. ఇన్ సర్వీస్ టీచర్స్ కు టెట్ ఐచ్ఛికం చేశాం. ఇన్నోవేటివ్ టీచర్స్ ను గుర్తిస్తున్నాం. మా అంతిమ లక్ష్యం విద్యార్థి అభ్యాస ఫలితాలు. %ాజూూూ% యాప్ లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభిప్రాయం ఇవ్వండి.

**పవనన్న సలహాలు ఇస్తున్నారు**

విద్యావ్యవస్థలో మార్పు తెచ్చేందుకు నాకు పవనన్న సలహాలు ఇస్తున్నారు. స్కూళ్ల స్థితిగతులపై డిస్కస్ చేస్తున్నాం. టీమ్ వర్క్ గా పనిచేస్తున్నాం. పవనన్నకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. విద్యావిధానంలో సంస్కరణలు తేవాలనుకున్నపుడు టీచర్ ట్రాన్సఫర్ యాక్ట్ పై 30నిమిషాలు చర్చ జరిగింది. యువకులం, ఉత్సాహవంతులం, మేం మిసైల్ అయితే చంద్రబాబు జిపిఎస్ లాంటి వారు. ఆయన మాకు దిశానిర్దేశం చేస్తారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉచితంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫాం, షూ, బెల్ట్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు ఉంటారు, నాణ్యమైన విద్య లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు, పాటలు, యోగా - అన్నీ ఉంటాయి. పదోతరగతి, ఇంటర్ లో ప్రతిభ కనబర్చిన వారికి షైనింగ్ స్టార్స్ అవార్డు కూడా ఇచ్చాం. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఎపి ప్రజలు గర్వపడేలా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఎపి మోడల్ స్కూలు ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బెత్తం దెబ్బలు తీపి గుర్తులుగా మిగిలిపోవాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆనాటి గురువుల బెత్తం దెబ్బలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపో యాయని, దెబ్బలు తిన్న అరచేతులే నేడు ఉన్నత స్థానాల్లో సంతకాలు చేస్తున్నా యని ఆనాటి సంగతులను, గురువుల గొప్పతనాన్ని మంత్రి ఆనం రామనా రాయణ రెడ్డి నేటి తరం విద్యార్థులకు వివరించారు. ఇందుకు నెల్లూరు జిల్లా, చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది. పాఠశాలలో శుక్రవా రం నిర్వహించిన తల్లిదండ్రులు, ఆత్మీయ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సోషల్ మీడియాలో ఒక వచ్చిన వీడియోను విద్యార్థులకు విద్యార్థులకు చూపించారు. ఆ వీడియోలో ఐఎఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ వంటి అత్యున్నత రంగాల్లో మంచి గుర్తింపు పొందిన వారందరూ, తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయురాలి వద్దకు వచ్చి, ఆమెతో వారి అనుబంధాన్ని గుర్తు చేసుకోవడం, తాము ఆనాడు తిన్న బెత్తం దెబ్బలను అరచేతులను చూపించి మళ్లీ కొట్టమని అడగడం వంటి మధురమైన దృశ్యాలను విద్యార్థులకు మంత్రి చూపించి, బెత్తం దెబ్బల మాధుర్యాన్ని, గురువులకు, విద్యార్థులకు ఉన్న అవినావభావ అనుబంధాన్ని నేటితరం విద్యార్థులకు వివరించారు, నేటితరం విద్యార్థులందరూ గురువులను, తల్లిదండ్రులను గౌరవిస్తూ సత్ప్రవర్తనతో ముందుకు సాగితే విజయాలను అందిపుచ్చుకోవచ్చని, మంచి పౌరులుగా రాణించి సమాజానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా మంత్రి ఆనం విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా వీడియోను మంత్రి ఆనం విద్యార్థులకు వివరించిన తీరు ప్రతి ఒకరిని ఆలోచింపజేసింది... విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది.

## మృతి చెందిన రైతు నాగలింగం కుటుంబానికి అండగా ఉంటాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతపురం జిల్లా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందిన రైతు చిల్లా నాగలింగం అప్పుల బాధలను తట్టుకోలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్ప డటం అత్యంత దురదృష్టకరమైన, బాధాక రమైన సంఘటన అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి హృదయ పూర్వకంగా ప్రార్థిస్తున్నానని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. నాగలింగం తనకు ఉన్న సుమారు 83 సెంట్ల వ్యవసాయ భూమితో పాటు మరో 3 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకుని అరటి సాగు చేసేవారు. వ్యవసాయంతో పాటు, మండలంలోని ఇతర అరటి రైతుల నుండి పంటను కొనుగోలు చేసి బెంగళూరుకు ఎగుమతి చేసే ట్రేడింగ్ వ్యాపారంలో కూడా నిమగ్నమయ్యారు. అయితే 2021%-%2024 మధ్యకాలంలో అరటి పంటకు సరైన ధరలు పలకకపోవడం, ఎగుమతి చేసిన పంటకు చెల్లింపులు రాకపోవడంతో ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దెబ్బతింది. అప్పులకు పెరిగిన వడ్డీలు, ట్రేడింగ్ వ్యాపారం పూర్తిగా నష్టాల్లో పడటం వల్ల ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డారు. కారణం ఏదైనా సరే, రైతన్నను ఆదుకోవడం మా కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం. రైతు నాగలింగం కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. అయితే, శవ రాజకీయాలకు అలవాటు పడిన వైసీపీ నాయకులు%ొ% ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన అప్పుల భాధలతో జరిగిన ఈ విషాద మరణాన్ని, అరటి పంటకు కిట్టుబాటు ధరలు రాకపోవడమే కారణమని వక్రీకరించి ప్రజల్లో అపార్థం కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి హేయమైన రాజకీయ ప్రయత్నాలు తీవ్రంగా ఖండించదగినవి, సిగ్గుచేటు చర్యలు అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

## నేటి నుంచి లోకేష్ అమెరికా, కెనడా టూర్



అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 6నుంచి 10వతేదీ వరకు 5రోజులపాటు అమెరికా, కెనడా దేశాల్లో పర్యటించనున్నారు. 6వతేదీన తొలిరోజు డల్లాస్ లో తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొంటారు. 8,9 తేదీల్లో శాన్ ఫ్రాన్సిస్కో వేదికగా పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశమవుతారు. 10వతేదీన కెనడాలోని టొరంటోలో పర్యటిస్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ అమెరికాలో పర్యటించడం ఇది రెండోసారి. పెట్టుబడుల సాధన కోసం గత 18నెలల్లో మంత్రి లోకేష్ అమెరికా, దావోస్, సింగపూర్, ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్రాండ్, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలను వివరిస్తూ ఇప్పటివరకు మంత్రి లోకేష్ చేసిన పర్యటనలతో ఇటీవల విశాఖలో జరిగిన పార్టనర్ షిప్ సమ్మిట్ లో ఏపీకి పెట్టుబడులు పోటెత్తాయి.

# దేశానికి పనికొచ్చే శక్తులుగా విద్యార్థులు ఎదగాలి

**● తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతర సమన్వయం అవసరం ● కేరళ తరహా విద్యావిధానం ఏపీలోనూ అవశ్యం ● మంత్రి నారా లోకేష్ చొరవతో చేపట్టిన మెగా పీటీఎంలు మంచి ఫలితాలు ఇస్తాయి ● జెన్‌జీ కాలంలో విభిన్న రంగాల్లో సృజన అందరికీ తప్పని సరి ● ప్రతి చోటా గ్రూప్ లైబ్రరీలు ఏర్పాటు కావాలి ● గంజాయి, మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని కలిసికట్టుగా నిర్మిద్దాం ● చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూల్‌లో పిటిఎంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : 'తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సుహృద్భావ సంబంధాలుండాలి. వారి మధ్య ఎంతటి మంచి వాతావరణం ఉంటే పిల్లల్లోనూ అట్లాంటి పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. జీవితంలో ఎదగాలంటే క్రమశిక్షణ అనేది ప్రతి ఒక్కరికీ అవసరం. మీ వ్యక్తిత్వం లేదా చదువు విషయాల్లో గురువులు ఒక దెబ్బ వేస్తే దాన్ని సీరియస్ గా తీసుకోవల్సిన అవసరం లేదు. అవి మనం ఆకాశమంత ఎదిగిన తర్వాత గురువు ఆశీర్వాదాలుగా గుర్తుండిపోతాయ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పారు. పాఠశాలల్లోని విషయాలను కూడా రాజకీయం చేసేందుకు చాలా మంది సిద్ధంగా ఉన్నారని, ఇటీవల పిఠాపురంలో జరిగిన చిన్న సంఘటనకు రాజకీయ రంగు పులిమి చిన్నారులను దానిలోకి లాగే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల పెద్దలు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వేలాది ఎకరాలను కొల్లగొట్టే ఘనులు ఉన్న సమాజంలో పిల్లలకు ఆడుకోవడానికి పాఠశాలల్లో ఆటస్థలాలు లేకపోవడం విచారకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల్లో భాగంగా చిలకలూరిపేట శారదా జడ్పీ హైస్కూలులో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "నేటి రోజుల్లో విభిన్న సృజన అనేది ప్రతి విద్యార్థికి అవసరం. గురువులు కూడా కేవలం విద్యార్థులను జీతగాళ్లుగా తయారు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, దేశానికి పనికొచ్చేలా తీర్చిదిద్దాలి. పిల్లల్లోని సృజనను గుర్తించి వారిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలి. కేరళ తరహాలో విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య నిరంతరం సమన్వయం చేసుకునేలా ముందుకు సాగాలి. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్తు మీద అందరికీ అవగాహన ఏర్పడుతుంది. విద్యార్థి బలాలు, బలహీనతలు తెలుస్తాయి. వాటిని ఎలా ఉపయోగించుకోవాలి.. ఎలా అధిగమించాలో ఇటు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలుస్తుంది. దీనివల్ల మంచి ఫలితాలు వస్తాయి. గురువును దైవంగా భావించే సంస్కృతి మనది. గురువులు కేవలం పాఠాలే కాదు జీవితాలు చెబుతారు. వారి మార్గదర్శకంలో మనం ఎంతో ఎదుగుతాం. నాకు చిన్నప్పుడు సోషల్ టీచర్ చెప్పిన దేశభక్తి పాఠాలు, గొప్ప నాయకుల చరిత్రలు నన్ను ఎంతో ఆలోచింపజేశాయి. ఈనాడు మీ ముందు ఇలా ఉన్నానంటే గురువులు చెప్పిన పాఠాలే ప్రధాన కారణం.

**ఉన్న స్థలాలు దోచుకుపోయేవారు ఎక్కువయ్యారు :** గతంలో పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించేవారు. ఐఏఎస్ కృష్ణతేజ గారి తాత మైలవరపు గుండయ్య వందల ఎకరాల భూమిని ప్రజాహితం కోసం దానం చేశారు. మైలవరపు గుండయ్య పేరు మీద ఒక చౌక్ ఉందీ అంటే ఎంత దానశీలి అనేది తెలుస్తుంది. ఇక్కడి స్కూల్ కి తోట చంద్రయ్య స్థలం దానం చేశారని అధికారులు తెలిపారు. విద్యార్థులకు, మనకు అలాంటి పెద్దల దీవెనలు ఉండాలి. అయితే నేటి రోజుల్లో అలాంటి పరిస్థితి లేదు. ఉన్న స్థలాలను దోచుకుపోయేవారు ఎక్కువయ్యారు. ఇటీవల నేను మైసూరవారిపల్లె వెళ్లినపుడు అక్కడున్న పాఠశాలకు ఆట స్థలం లేదు అని తెలిసి, స్వయంగా నేను కొనుగోలు చేసి ఇచ్చాను.

**లైబ్రరీ నిండుగా పుస్తకాలు%ొ% 25 కంప్యూటర్లు అందిస్తాను :** ఇప్పుడు కూడా శారద పాఠశాలకు సందర్శించినపుడు గ్రంథాలయంలో తగినన్ని పుస్తకాలు లేవని అర్థమైంది. పాఠశాలకు విభిన్నమైన పుస్తకాలతోపాటు వాటిని భద్రపరుచుకునేందుకు బీరువాలను అందజేస్తాను. ఇక్కడ లైబ్రరీ నిండుగా తెలుగు, ఇంగ్లీష్, హిందీ పుస్తకాలు ఇస్తాను. అలాగే 25 కంప్యూటర్లను పాఠశాలకు ఇస్తాను. ఆట స్థలం కోసం అధికారులు స్థలం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలి.

**చదువుతోనే అద్భుతాలు జరుగుతాయి :** చదువు అనేదే సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుంది. డబ్బు, వస్తువులు మన దగ్గర నుంచి వెళ్లిపోవచ్చు. చదువు మాత్రం ఎప్పుడు మన దగ్గర ఉండే శక్తి. సృజనాత్మక, శాస్త్రీయమైన చదువు ద్వారా అద్భుతాలను ఆవిష్కరించొచ్చు. కేవలం పాఠ్యపుస్తకాలే కాదు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, మహనీయుల చరిత్రలు, ఇతర పుస్తకాలను చదవడం ద్వారా ఉన్నతంగా ఎదగొచ్చు. జీవితాన్ని అద్భుతంగా మలుచుకోవచ్చు. దీన్ని గురువులు, తల్లిదండ్రులు కూడా గుర్తుంచుకొని పిల్లలను ప్రోత్సహించాలి. గ్రూప్ లైబ్రరీలు ఏర్పాటు చేయాలి. వాటి ద్వారా పిల్లల్లో చదివే అలవాటు పెంచాలి. పిల్లలు ఉదయించే సూర్యులు. ఉత్తేజాన్ని నింపే సమాజాన్ని ఏర్పాటు చేయాలి. గురువులు ఒక్కోసారి అలసిపోవచ్చు. గురువుతో తినే చిన్న దెబ్బలే జీవితంలో మనకు గుర్తుండిపోతాయి. మార్కుల కోసం కాదు... భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదవండి. జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే వినూత్నమైన ఆలోచనలు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదవాలి. తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో పుట్టిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం 'మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ఎదిగారు. నేడు భారతదేశ రక్షణ క్షిపణి వ్యవస్థకు ఒక మూలస్తంభంగా మారారు. ఆయన చదువుకున్నది ఇంగ్లీష్ మీడియంలో కాదు... తమిళ మీడియంలో. మార్కులు కోసం కాకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చదివితే ఇలాంటివి అద్భుతాలు సాధించవచ్చు. పిల్లలను బాధ్యత గల వ్యక్తులుగా తీర్చిదిద్దండి. ఉపాధ్యాయులకు కూడా నా విన్నపం... దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలి. రేపటి సమాజం కోసం వారిని తయారు చేయాలి. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుల చరిత్ర గురించి మా సోషల్ టీచర్ చెప్పిన పాఠాలు... నా గుండెల్లోకి బలంగా వెళ్ళాయి. ఆ పాఠాలే నాలో సామాజిక బాధ్యతను పెంచాయి. ఈ రోజు సమాజానికి ఇంత చేయగలుగుతున్నాం అంటే దానికి ఆనాడు పడిన బీజమే కారణమన్నారు. ప్రతి విద్యార్థిలో నిగూఢంగా అద్భుతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని తల్లిదండ్రులు నిశితంగా గమనించాలి. పిల్లలు వారి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రోత్సహించడం, వారికి మంచి విలువలు బోధించి సరైన మార్గం చూపించడం తల్లిదండ్రుల బాధ్యత. బూతులు తిట్టే వ్యక్తుల మాటలు వినవద్దు. వాటి కోసం టీవీలు చూడవద్దు. సినిమాల పిచ్చిలో వారిని పడకుండా చూడాలి. సినిమా అనేది వినోదంలో ఒక చిన్న భాగం మాత్రమే. వారికి మన శాస్త్రవేత్తల చరిత్ర, వారు సాధించిన విజయాలు, సమాజంలో గొప్ప గొప్ప వ్యక్తుల జీవితాలను పాఠాలుగా చెప్పి పెంచాలి. మీరు కూడా రేపు పెరిగి పెద్దయ్యాక వారిలా తయారవ్వాలని ప్రోత్సహించాలి. విద్యార్థుల ఆలోచన, ప్రవర్తన, వ్యక్తిత్వమే మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని గుర్తించుకొని పిల్లలను పెంచాలన్నారు.




**గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపండి:** సమాజంతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. గంజాయి ప్రమాదం కాదు అని కొందరు మాట్లాడే స్థితికి వచ్చారంటే ... సమాజం ఎంత ప్రమాదకర స్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గత ప్రభుత్వ హయాంలో గంజాయిని రకరకాల పద్ధతుల్లో విస్తృతంగా వ్యాపించజేశారు. గంజాయిని చాక్లెట్లు, బిస్కెట్ల రూపంలోనూ వ్యాప్తం చేశారు.

# తెలుగుదేశంలో వ్యక్తులు కాదు... పార్టీ శాశ్వతం!

● చట్టబద్ధమైన పనుల కోసం కేడర్ వెళితే అధికారులు స్పందించాలి ● అధికారంలోకి రావడం వెనుక కార్యకర్తల కష్టం దాగి ఉంది

● హుండీలో రూ.50కోట్లు కొట్టేస్తే సైకో దృష్టిలో చిన్న దొంగతనమా? ● పాలకొండ టీడీపీ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్




పాలకొండ: తెలుగుదేశంలో వ్యక్తులు శాశ్వతం కాదు, పార్టీ శాశ్వతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాలకొండ నియోజకవర్గం భామిని కార్యకర్తలను ఉద్దేశించి యువనేత లోకేష్ ప్రసంగించారు. తొలుత పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువనేత లోకేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు గారు, నేను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. అధికారంలోకి రావడానికి దశాబ్దాలుగా ఎత్తిన పసుపుజెండా దించకుండా కష్టపడిన ప్రతి కార్యకర్త శ్రమ దాగిఉంది. 2019-24 నడుమ సైకో పాలన చూశాం, బయటకు రావాలంటే గేట్లకు తాళ్లుకట్టారు, నాపై ఎస్సీ,ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసులు పెట్టారు. యువగళం పాదయాత్ర చేస్తుంటే జిఓ 1 తెచ్చారు. అయినా నేను తగ్గలేదు. లికరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తిలి ప్రతిపక్షంలో ఉండగా అంజిరెడ్డితాత నామినేషన్ పత్రాలు లాక్కునేందుకు ప్రయత్నిస్తే తొడగొట్టి మరీ నామినేషన్ వేశారు. పల్నాడులో మంజుల గారి పై ప్రత్యర్థులు దాడి చేసినా పోలింగ్ బూత్ వద్ద వైసిపి రిగ్గింగ్ అడ్డుకున్నారు. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి. పల్నాడులో తోట చంద్రయ్య అనే కార్యకర్తను మెడపై కత్తిపెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే జైటిడిపి, జై చంద్రబాబు అని ప్రాణాలు వదిలారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 94శాతం సీట్ల సాధించడం వెనుక మీ అందరి కష్టం, చెమట దాగి ఉన్నాయి. వేదికపై ఉన్న నాయకులందరం అదృష్టవంతులం. అయిదేళ్లు మీరు మా వెంట నిలిచారు. నాయకులు వెళ్లిపోయినా కార్యకర్తలే అండగా నిలిచారు. చంద్రబాబు గారిని 53రోజుల్లో జైల్లో పెడితే అండగా నిలబడి బయటకొచ్చి పోరాడింది కార్యకర్తలే, అందుకే పార్టీ మీకు రుణపడి ఉంటుంది. ఇంత అద్భుతమైన కార్యకర్తలు టిడిపికి మాత్రమే సొంతం. ఒక్క పిలుపు ఇస్తే సైన్యంలా తరలివచ్చే కేడర్ మనకే సొంతం. లిఇప్పుడు ఉత్తరాంధ్ర ఎపికి బ్యాక్ బోన్లి ఎన్నికల సమయంలో చంద్రబాబుగారు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు. మొదటి హామీ నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు. అధికారంలోకి వచ్చి 18నెలలే అయింది. ఇప్పుడు ఉత్తరాంధ్ర బ్యాక్ వర్డ్ ప్రాంతం కాదు, ఏపికి బ్యాక్ బోన్. 18నెలల్లోనే భోగాపురం ఎయిర్ పోర్టు, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్.. వంటి ఎన్నో భారీ ప్రాజెక్టులు తెచ్చాం. ఎన్ని ఇబ్బందులున్నా మాట నిలుపుకుంటున్నాం. దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, మహిళలకు ఉచిత బస్సు కల్పించిన ఘనత కూటమిదే. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చి మాట నిలుపుకున్నాం. అన్నదాత సుఖీభవ కింద నిధులు విడుదల చేశాం. లిప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలిలి గతంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇచ్చేవారు కాదు. ఇప్పుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల పెన్షన్ ఇస్తున్నాం. ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ ధనిక రాష్ట్రాలు కూడా ఇవ్వడం లేదు. వికలాంగులకు 6వేలు, బెడ్ కు పరిమితమైన వారికి 15వేలు ఇస్తున్నాం. అధికారంలో వచ్చిన తొలి ఏడాదే మెగా డిఎస్సి ప్రకటిస్తానని చెప్పి 150రోజుల్లో పూర్తిచేశాం. వైసిపి నాయకులు 150 కేసులు వేసినా అనుకున్నది చేసి చూపించాం. ప్రజాదర్బార్ ద్వారా కార్యకర్తలు, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాం. 2004 తర్వాత గిరిజన ప్రాంతాల్లో ఇంత పెద్దఎత్తున ఎప్పుడూ గెలవలేదు. మనపై బాధ్యత పెరిగింది. ఆశతో ప్రజలు మనవైపు చూస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాం. లిప్రజలు శాంతియుత పాలన కోరుతున్నారులి గతం ప్రభుత్వంలో మాదిరి అరాచకాలు కూటమిపాలనలో ఉండకూడదన్నది ప్రజల ఆకాంక్ష. ప్రజలు శాంతియుత పాలన కోరుకుంటున్నారు. సైకోపాలనలో మన కార్యకర్తలను వెంటాడారు, కేసులు పెట్టారు. ప్రజలను కూడా వదల్లేదు. దళిత డాక్టర్ సుధాకర్ ను పిచ్చోడని ముద్ర వేసి చంపారు, రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే తమ్ముడ్ని చితకబాది కాగితాలు నోట్లో కుక్కి పెట్రోల్ పోసి చంపారు. ట్రైబల్ సోదరుల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించాం. అయితే చేయాల్సింది చాలా ఉంది. పట్టుదల, సంకల్పంతో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు కృషిచేస్తున్నాం. లిచేసిన మంచిని ప్రజలకు చెప్పాలిలి చంద్రబాబు గారు 75ఏళ్ల వయసులోనూ 25ఏళ్ల యువకుడిలా పరుగెడుతున్నారు. ప్రజాసేవలో ఆయన కమిట్ మెంట్ వేరు. పార్టీపట్ల, కార్యకర్తకర్తలపై ఆయనకున్న ప్రేమను అందరూ గమనించాలి. తరతరాలుగా కొన్ని సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో ఆనాడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించుకున్నాం. వివిధ కారణాల వల్ల మూతపడే పరిస్థితి వస్తే కేంద్రం, రాష్ట్రం కలిసి 14వేల కోట్లు ఇచ్చి కాపాడుకున్నాం. విశాఖ రైల్వేజోన్ అయిదేళ్లలో సాధించలేనిది మొదటి సంవత్సరమే సాధించాం. ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు 18నెలల్లో చేశాం. చేసిన పనులు



చెప్పుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. లిఅలిగి ఇంట్లో పడుకోవద్దు అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. పార్టీలో సంస్థాగత కోసం జగన్ తో కంటే మూడు,నాలుగురెట్లు పోరాడాం. బాబు గారిని ఒప్పించడం అంత తేలిక కాదు. అనుకున్నది సాధించేవరకు నేను వదలిపెట్టను. ఇది మన పార్టీ, మనం మాట్లాడుకొని చర్చించి సాధించుకోవాలి. గ్రామ, మండల, నియోజకవర్గం, పార్లమెంటు, జోనల్ స్థాయిలో సమస్యలు పరిష్కరించుకోవాలి. మనపార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. కలిసికట్టుగా అందరం ముందుకెళ్లాలి. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు వల్లే రాష్ట్రానికి కావాల్సినవి సాధించుకుంటున్నాం. పవన్న చెప్పినట్టుగా రాబోయే 15ఏళ్లు మనం కలసి ఉండాలి. చిన్నచిన్న సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి. లిరూ.50కోట్లు చిన్నదొంగతనమా?లి ఈరోజు జగన్ విలేకరులతో మాట్లాడుతూ... పరకామణిలో ఒకరు 50కోట్లు డబ్బు దొంగిలిస్తే, అది చిన్నది అంటున్నారు. అది చిన్న దొంగతనమా? జగన్ కు చెబుతున్నా... దేవుడే మిమ్మల్ని చూసుకుంటాడు . ఆయన దేవుణ్ని పట్టించుకోరు, ప్రజలను పట్టించుకోరు. గుంటూరు జిల్లాలో పరామర్శకు వెళ్లి మళ్లీ ఇద్దరిని చంపారు. కారు మెడపై నుంచి వెళ్లినా ఆగలేదు. వైసిపిలో కార్యకర్తలంటే గౌరవం ఉండదు. తల్లి, చెల్లి మెడపట్టి బయటకు నెట్టిన సైకో పార్టీ మనది కాదు. అందరినీ గౌరవించే పార్టీ మనది. ఈ మధ్య రప్పారప్పా అంటున్నారు. అందుకే మనం కూడా కుర్చీ మడతపెట్టాం. అధికారంలో ఉన్నప్పుడే ఏం చేయలేకపోయారు, ఇప్పుడు భయపడతామా? లికార్యకర్తలను గౌరవించి తీరాల్సిందేలి టిడిపి కార్యకర్తలు ఆఫీసులకు వెళితే గౌరవం దక్కాలి. ప్రతి విషయం లోకేష్, ఎమ్మెల్యే ఫోన్ చేయాలంటే కుదరదు. చట్టప్రకారం చేయాల్సిన పనులు చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. ఈ విషయంలో ఇన్ చార్జ్ మంత్రి అచ్చెన్న కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలివ్వాలి. గ్రూపు రాజకీయాలు ఉండకూడదు, అటువంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టండి. అందరం కలసి పార్టీని నిలబెట్టుకోవాలి. ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాలి. మనందరి నాయకుడు చంద్రబాబు గారు ఒక్కరే. చంద్రబాబు నా సేనాధిపతి, అందరం సైనికులం. ఆయన ఆదేశిస్తే ఎంతటివారైనా పరిగెత్తాం. అబ్జర్వర్, జోనల్ కోఆర్డినేటర్ అందుబాటులో ఉంటారు. పనిచేసిన నాయకులను ఎలా ప్రోత్సహించాలో పార్టీకి వదిలేయండి. కలిసికట్టుగా పనిచేద్దాం, ముందుకెళదాం. మై టీడీపీ యాప్ ద్వారా కేడర్ కు బాధ్యతలు ఇస్తాం, మీరు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలి. పార్టీ కేడర్ ను గుర్తించేందుకు టెక్నాలజీతో అనుసంధానిస్తున్నాం. మనది నాయకులపై నడిచే పార్టీ కాదు, కార్యకర్తలపైన, వ్యవస్థపైన నడిచే పార్టీ. ఇందులో అందరూ అనుసంధానం కావాలి. పార్టీ కార్యకర్తలను నాయకులు గౌరవించాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాల్సిన బాధ్యత మాది. మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి. కలిసికట్టుగా పనిచేద్దాం, చిత్తశుద్ధి, పట్టుదలతో ముందుకు సాగుదామని యువనేత లోకేష్ పేర్కొన్నారు. లిపార్టీ బాగుంటేనే కార్యకర్తలు బాగుంటారు!లి జోనల్ ఇన్ ఛార్జి దామచర్ల సత్య మాట్లాడుతూ... కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ తెలుగుదేశం. పార్టీ బాగుంటేనే కార్యకర్తలు బాగుంటారు, కార్యకర్తలు బాగుంటేనే పార్టీ బాగుంటుంది, కోటిమంది సభ్యులు చేర్పించి సత్తాగల నాయకుడు లోకేష్ అని అన్నారు. పార్లమెంటు అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం 3,132 కి.మీ. పాదయాత్ర చేసిన యోధుడు నారా లోకేష్, కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకొని అండగా నిలుస్తున్నారు. కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారని అన్నారు. పాలకొండ ఇన్ ఛార్జి పడాల భూదేవి మాట్లాడుతూ... కార్యకర్తల మనసులో మాట వినడానికి లోకేష్ వచ్చారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 2029లో కూటమి ప్రభుత్వం మళ్లీ రావడానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ఉత్తరాంధ్ర టిడిపి సమన్వయకర్త దామచర్ల సత్య, అరకు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాలకొండ ఇన్ ఛార్జి పడాల భూదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ సీఎంను కలిసిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి

### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025కు హాజరుకావాలని ఆహ్వానం



అమరావతి : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో జరప తలపెట్టిన ఈ కార్యక్రమానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'ను దావోస్ సమ్మిట్ తరహాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ రంగాల నిపుణులు సదస్సుకు హాజరవుతున్నట్టు ముఖ్యమంత్రికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివరించారు.

## విధుల్లో నిర్లక్ష్యంపై నరసరావుపేట ప్రభుత్వ వైద్యుడి సస్పెన్షన్

### సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించిన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి. నారాయణ స్వామిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 26 తేదీన నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ మహిళకు ట్యూబెక్టమీ ఆపరేషన్ నిర్వహించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఘటనపై విచారణ జరిపిన అనంతరం ప్రభుత్వం ఆయన పై సస్పెన్షన్ వేటు వేసింది. ఆపరేషన్ చేసి మహిళ శరీరంలో తీవ్ర నిర్లక్ష్యంతో సర్జికల్ బ్లేడ్ ను వదిలేసినట్టు తరువాత జరిపిన వైద్య పరీక్షల ద్వారా వెలుగు చూసింది. ఆపరేషన్ చేసిన డాక్టర్ నారాయణ స్వామి తన విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించారని ప్రాథమిక విచారణ నివేదిక పేర్కొంది. ఘటన గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రి సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ టి.నారాయణ స్వామిని సస్పెండ్ చేస్తూ వైద్యారోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఏఐ ఆధారిత వృద్ధిలో ఏపీది కీలకపాత్ర

### రాజ్యసభలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



దిల్లీ: ఏఐ ఆధారిత వృద్ధిలో ఏపీది కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. 2026 ఫిబ్రవరిలో భారత్లో నిర్వహించబోతున్న ఏఐ వరల్డ్ సమ్మిట్లో భాగంగా ఏపీకి భాగస్వామ్యం కల్పించాలని రాజ్యసభలో తెదేపా ఎంపీ బీద మస్తాన్రావు కోరగా.. సదస్సులో భాగంగా దేశ వ్యాప్తంగా 200 కార్యక్రమాలు చేపడతామని కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. ఏపీ, మహారాష్ట్ర, యూపీ తదితర రాష్ట్రాల్లో డేటా సెంటర్లు వస్తున్నాయన్నారు. డేటా సెంటర్ల కేంద్రంగా విశాఖ ఎదగడం శుభపరిణామమన్నారు.

# గ్రామీణ ప్రజల ఆరోగ్యానికే కూటమి తొలి ప్రాధాన్యత

● అద్దంకి పరిధిలో 38 సబ్ హెల్త్ సెంటర్లు మంజూరు ● వైసీపీ హయాంలో ప్రజారోగ్యం కాగితాలకే పరిమితం

● ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి అడుగులు ● అనుసంధానానికే పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అద్దంకి: గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగులూరులో ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్య కుమార్ తో కలిసి శుక్రవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ముందుగా ఇరువురు మంత్రులు సంతమాగులూరు లో రూ.1.66 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న సంతమాగులూరు సచివాలయం - 2 ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ తరువాత పాఠశాల విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. సంతమాగులూరుతో పాటు అద్దంకి, కొరిశపాడు గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం పూర్తయ్యిందని, వాటిని కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని ప్రకటించారు. అదే విధంగా ఏల్చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే ఏల్చూరులోనూ పీ.హెచ్.సీ నిర్మాణం ప్రారంభిస్తామని చెప్పారు. లిడయాలసిస్, ఎయిడ్స్ రోగులకు అద్దంకిలోనే సేవలు....లి అడిగిన వెంటనే ప్రాథమిక వైద్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసిన సహచర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి గొట్టిపాటి, అద్దంకి పరిధిలో మంజూరు అయిన 38 సబ్ హెల్త్ సెంటర్ల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. సబ్ సెంటర్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణను వెంటనే పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా సబ్ సెంటర్ల నిర్మాణానికి ముందుకు వచ్చే స్థల దాతల పేర్లను భవనాలకు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. అద్దంకి పరిధిలోని డయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా 5 పడకల డయాలసిస్ సెంటర్ తో పాటు ఎయిడ్స్ చికిత్సా కేంద్రాన్ని కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తామని తెలిపారు. అద్దంకిలోని 30 పడకల ఆరోగ్య కేంద్రాన్ని ఆధునీకరిస్తామని మంత్రి చెప్పారు. ప్రజారోగ్యాన్ని వైసీపీ గాలికి వదిలేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్య శాఖ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితం అయ్యిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు సచివాలయాన్ని కూడా సగం కట్టి వదిలేశారని, అదే విధంగా అత్యధిక ఆయకట్టు ఉన్న నాగార్జున సాగర్ అధికారులకు కూడా కనీసం కార్యాలయ భవనం లేకుండా చేశారని గత వైసీపీ ప్రభుత్వం పై ఆరోపణలు చేశారు. లిసీఎం, డీ.సీఎం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాంలి ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రజలకు చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అద్దంకి ప్రజల కష్టాలు తీర్చేందుకు, ఇచ్చిన మాటకు కట్టుబడి అద్దంకికి ప్రత్యేక రెవిన్యూ డివిజన్ కేటాయించడమే కాకుండా, అద్దంకి నియోజకవర్గాన్ని సీఎం చంద్రబాబు మరలా ప్రకాశం జిల్లాలో కలిపేందుకు తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా, ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుగు వెళ్తుందని ఆయన వెల్లడించారు. ప్రజలకు ఏది అవసరమో దానిని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ కూడా అద్దంకి నియోజకవర్గానికి ఎంతో అండగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీతో కూడా సత్య కుమార్ కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపిన మంత్రి గొట్టిపాటి, ఆ పరిచయాలతోనే వైద్య, ఆరోగ్య శాఖకు నిధులు తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తున్నారని అభినందించారు. లిఎలా చదువుతున్నారో తెలుసుకోవడానికే...లి విద్యార్థులు ఎలా చదువుతున్నారో, ఏ విధంగా స్కూల్ కు వస్తున్నారో తెలుసుకొని... వారిని అనుసంధానించడానికే మెగా పేరెంట్ అండ్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో మంత్రి లోకేష్ ఎన్నో




సంస్కరణలు ప్రవేశ పెట్టారని తెలిపారు. డిఎస్సీ ద్వారా 16,300 మందిని ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చేయడమే కాకుండా ప్రతి ఏడాది ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. అద్దంకి పరిధిలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు కొందరు ఇంటర్ విద్యార్థులకూ దాతల సహాయంతో సైకిళ్లను ఉచితంగా అందించామన్నారు. సంతమాగులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాంటినెంటల్ కాఫీ అధినేత రాజేంద్ర ప్రసాద్ ఆర్థిక సహాయంతో 350 సైకిళ్లను, అసిస్ట్ సేవా సంస్థ ద్వారా 150 సైకిళ్లను శుక్రవారం అందించామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యను నిర్వీర్యం చేసేలా చర్యలు చేపట్టారని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. సంతమాగులూరు ఎస్సీ హాస్టల్ వైసీపీ ప్రభుత్వ హయాంలో సరైన సౌకర్యాలు లేక మూత పడిందని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరలా దానిని ఆధునీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## విశాఖ చేరుకున్న టీమిండియా

● సింహాద్రి అప్పన్న సేవలో గౌతమ్ గంభీర్

● పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అధికారులు



విశాఖపట్నం : విశాఖ సింహాద్రి వరాహ లక్ష్మీనరసింహ స్వామిని టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. గంభీర్ కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు గంభీర్కు తీర్థ ప్రసాదాలను అందజేశారు. రేపు(శనివారం) భారత్ - దక్షిణాఫ్రికా మధ్య మూడో వన్డే మ్యాచ్ సందర్భంగా విశాఖకు వచ్చిన గంభీర్ అప్పన్న స్వామి సేవలో పాల్గొన్నారు.మరోవైపు భారత్-దక్షిణాఫ్రికా క్రికెటర్లు గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్నారు. అక్కడ నుంచి ఏసీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు బస్సుల్లో బయలుదేరి బీచ్రోడ్డులోని రాడిసన్ బ్లూ హోటల్కు చేరుకున్నారు. క్రికెటర్లు వస్తున్నారని తెలియడంతో అభిమానులు పెద్దఎత్తున విమానాశ్రయానికి చేరుకున్నారు. టోర్నీలో రెండు జట్లు సాధిస్తున్న భారీ స్కోర్లు, బ్యాటర్ల సెంచరీలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.ఇప్పటికే ఇరు జట్లు చెరో మ్యాచ్లో గెలుపొందాయి. శనివారం పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే మ్యాచ్ వన్డే సిరీస్ ఫలితాన్ని తేల్చనుంది. దీంతో రెండు దేశాల క్రీడాకారులతో పాటు, అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. భారత జట్టుకు కలిసొచ్చిన విశాఖ పిచ్పై క్రీడాకారులు చెలరేగి ఆడతారని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తరువాత రోహిత్శర్మ, కోహ్లి విశాఖలో ఆడుతుండటంతో వారి ఆటను కళ్లారా చూడాలని ప్రేక్షకులు ఆశిస్తున్నారు.మఫ్టీలో పోలీసులు : శనివారం విశాఖలో జరగబోయే భారత్ - దక్షిణాఫ్రికా మూడో వన్డే క్రికెట్ మ్యాచ్కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని డిసిపి మణికంఠ తెలిపారు. టిక్కెట్లు లేకుండా ఎవరూ స్టేడియంకు రావొద్దని తెలిపారు. సోషల్ మీడియాలో టిక్కెట్లు అమ్ముతున్నట్లు ప్రచారం జరుగుతుందని అలాంటివి నమ్మొద్దని డీసీపీ వివరించారు. భద్రత పరంగా పోలీసులు మఫ్టీలో ఉండేలా స్టేడియం చుట్టు ఏర్పాటు చేసామని ఆయన చెప్పారు.హాట్ కేకుల్లా అమ్ముడైనా టికెట్లు : విశాఖలో శనివారం జరగనున్న భారత్, దక్షిణాఫ్రికా మూడో వన్డే మ్యాచ్ టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఈమేరకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ వర్గాలు తెలిపాయి. మూడు వన్డేల సిరీస్లో ఇప్పటికే భారత్ 1-1తో ఉండటంతో విశాఖలో జరిగే నిర్ణయాత్మక మ్యాచ్కు ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో టికెట్లకు డిమాండ్ పెరిగినట్లు తెలుస్తోంది.టీమ్ఇండియా, దక్షిణాఫ్రికాల మధ్య మూడు వన్డేల సిరీస్ జరుగుతోంది. ఇందులోభాగంగా రాంచీ, రాయ్పూర్లలో ఇప్పటికే రెండు మ్యాచ్లు ముగిశాయి. మూడో మ్యాచ్ విశాఖపట్నం వేదికగా శనివారం జరగనుంది. విరాట్ కోహ్లీ రాంచీ, రాయ్పూర్లలో వరుస సెంచరీలతో కదం తొక్కాడు. అతడు రాణించడంతో ఒక్కసారిగా టికెట్లకు డిమాండ్ పెరిగిందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వర్గాలు తెలిపాయి.విరాట్ కోహ్లీ సెంచరీతో పెరిగిన డిమాండ్ : డిసెంబర్ 6న జరగనున్న మ్యాచ్కు సంబంధించి, మొదటివిడతగా నవంబర్ 28న టికెట్లు ఆన్లైన్లో విక్రయానికి అందుబాటులోకి వచ్చాయి. తర్వాత ఆఫ్లైన్లోనూ టికెట్ల విక్రయాల కోసం కౌంటర్లు ఏర్పాటుచేశామని అధికారులు వెల్లడించారు. రూ.15 వేలు టికెట్లు మాత్రం అదేరోజు కాస్త ఆలస్యంగా అమ్ముడుపోయాయి. రెండోవిడత టికెట్ల అమ్మకాలు నవంబర్ 30, డిసెంబర్ 3న జరిపారు. అయితే విరాట్ కోహ్లీ రాంచీ వేదికగా జరిగిన మొదటి వన్డేలో సూపర్ సెంచరీ (135) సాధించిన తర్వాత టికెట్ల అమ్మకాలు ఒక్కసారిగా ఊపందుకున్నాయి.'టికెట్ల విక్రయం నవంబర్ 28న ప్రారంభమైంది. మొదట్లో అభిమానుల నుంచి మేం ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. కానీ కోహ్లీ రాంచీలో సెంచరీ చేసిన తర్వాత రెండు, మూడో విడతల్లో అమ్మకానికి పెట్టిన టికెట్లన్నీ నిమిషాల్లో అమ్ముడుపోయాయి' అని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మీడియా అండ్ ఆపరేషన్స్ టీమ్ అధికారి వై.వెంకటేశ్ తెలిపారు.విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతడు కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నాడు. వన్డే వరల్డ్ కప్ 2027లో భాగం కావాలనే ఆశయంతో ముందుకుసాగుతున్నాడు. విశాఖలో ఇప్పటివరకు కోహ్లీ ఏడు మ్యాచ్లు ఆడి, 97.83 యావరేజ్తో 587 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, రెండు అర్ధ శతకాలు ఉన్నాయి.విశాఖలోనూ శతకం బాదాలని : ప్రస్తుత వన్డే సిరీస్లో ఇప్పటికే వరుసగా రెండు సెంచరీలు చేసిన విరాట్ విశాఖ వన్డేలోనూ శతకం బాదాలని అభిమానులు కోరుకుంటున్నారు. కోహ్లీ వరుసగా మూడు సెంచరీలు చేసిన ఘనతను 2018లోనే వెస్టిండీస్తో జరిగిన మ్యాచుల్లో సొంతం చేసుకున్నాడు. దీంతో వన్డే ఫార్మాట్లో వరుసగా మూడు, అంతకంటే ఎక్కువ మ్యాచుల్లో వరుస సెంచరీలు చేసిన 12వ బ్యాటర్గా నిలిచాడు.

# కేఎల్ యూనివర్శిటీలో ఉద్భవ్-2025 ముగింపు సందడి

● సంప్రదాయ నాటిక, నృత్య, సంగీత పోటీలు ● అన్ని విభాగాలలో విజేతలకు బహుమతుల ప్రధానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజన విద్యార్థుల ప్రతిభను దేశవ్యాప్తంగా చాటి చెప్పాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరవ జాతీయ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సొసైటీ సంప్రదాయ మరియు సంస్కృతి కళా ఉత్సవం ఉద్భవ్-2025 లో శుక్రవారం కార్యకర్మలలో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా కృష్ణ జింక ప్రధాన వేదికపై ఉదయం సీనియర్ గ్రూపు విభాగంలో జానపద, సాంప్రదాయ, గిరిజన నృత్య పోటీలు ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా దేశం నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు వారి రాష్ట్రాల సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను తెలియజేస్తూ ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా కేరళ నుండి ఎన్నవనట్ అనే కళారూపాన్ని ప్రదర్శించారు. ఇది ప్రధానంగా అంత్యక్రియలు, వ్యవసాయ కార్యక్రమాలు మరియు వేట వంటి సందర్భాలలో ప్రదర్శించబడుతుందని విద్యార్థులు తెలిపారు. బీహార్ నుండి మహిళా విద్యార్థులు ఝుమ్మర్ అనే నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ నృత్యాన్ని ప్రతి సంవత్సరం దీపావళి సందర్భంగా ఆ ప్రాంత గిరిజన ప్రజలు ప్రదర్శిస్తారని ఈ నృత్యం సమాజంలో ఐక్యత మరియు సామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గుజరాత్ నుండి గిరిజన నృత్యం అయినటువంటి మాల్దా జానపద నృత్యాన్ని ప్రదర్శించగా , ఆంధ్రప్రదేశ్ నుండి తెలుగు మాండలికంలో గిరిజన వారసత్వం మరియు సంచార స్ఫూర్తిని గర్వంగా నొక్కి చెప్పే ఒక శక్తివంతమైన లంబాడీ బంజారా గిరిజన జానపద పాటకు నృత్య ప్రదర్శన ఇచ్చి అందరిని ఆకట్టుకున్నారు. అదే విధంగా మాల్డా అనేది పశ్చిమ బెంగాల్లోని మాల్డా జిల్లాలోని సాంప్రదాయ గిరిజన-జానపద నృత్యం, దీనిని ప్రధానంగా రాజ్బోంగ్షి మరియు ఇతర స్థానిక గిరిజన వర్గాలు ప్రదర్శిస్తాయి. ఈ నృత్యం లోతైన సాంస్కృతిక మరియు మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. పశ్చిమ బెంగాల్లోని మాల్డా జిల్లా సాంస్కృతిక వారసత్వంతో సమృద్ధిగా ఉంది మరియు అనేక ప్రత్యేకమైన గిరిజన నృత్యాలను కలిగి ఉంది. ఈ నృత్యాలను పండుగలు, పంటకోత కాలాలు, సమాజ సమావేశాలు మరియు స్థానిక వేడుకల సమయంలో ప్రదర్శిస్తారు.తెలంగాణ నుండి సాంప్రదాయ లంబాడీ జానపద పాట యొక్క శక్తివంతమైన బీట్స్ వేదికను నింపగా, నృత్యకారులు అందమైన ఫుట్వర్క్, రంగురంగుల దుస్తులు మరియు వారి వారసత్వ స్ఫూర్తిని జీవితానికి తీసుకువచ్చే ప్రకాశవంతమైన వ్యక్తీకరణలతో అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు. ఉత్తరాఖండ్ నుండి విద్యార్థులు ఘూన్సీ మాదల్యా (ఘూనా అడవి) అనే భారతదేశం మరియు నేపాల్లోని తేరల్ ప్రాంతానికి చెందిన సాంప్రదాయ తారు గిరిజన పాట, సమాజ జీవనశైలిలో లోతుగా పాతుకుపోయిన ఈ పాట, తారు ప్రజలకు మరియు అడవికి మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని అందంగా ప్రతిబింబించే పాటను ప్రదర్శించారు. జమ్ము కాశ్మీర్ నుండి సామాజిక సమానత్వంలో విద్య యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై గురెజ్ విద్యార్థులు ఇచ్చినఆంగ్ల ప్రసంగం, సమాజంలో సమానత్వాన్ని పెంచడానికి విద్య యొక్క పాత్రను వివరించారు. విద్య వ్యక్తులను శక్తివంతం చేస్తుందని, సామాజిక మరియు ఆర్థిక అంతరాలను తొలగిస్తుందని మరియు సమాజంలోని అన్ని వర్గాల మధ్య న్యాయాన్ని మరియు న్యాయాన్ని ప్రోత్సహిస్తుందని విద్యార్థి నొక్కి చెప్పాడు. త్రిపుర నుండి వారి పురాతన జాతి సమూహాలలో ఒకటైన రియాంగ్ గిరిజన సమాజం నుండి ఉద్భవించిన హోజాగిరి నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో వారి వ్యవసాయ జీవనశైలి, ఆధ్యాత్మిక విశ్వాసాలు మరియు కాలానుగుణ చక్రాలతో వారికి గల దగ్గరి సంబంధాన్ని తెలియచేసారు. మిజోరాం నుండి ప్రాంతీయ



గిరిజన నృత్యాన్ని విద్యార్థులు సాంప్రదాయ మిజో దుస్తులు మరియు అలంకరణతో ప్రదర్శించి వీక్షకులను మంత్రముగ్ధులను చేయడమే కాకుండా మిజోరాం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని చాటారు. ఒడిషా నుండి కోరాపుటియా, సంబల్పురి మరియు ఒడియా సాంస్కృతిక వ్యక్తీకరణల యొక్క గొప్ప సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. అదే విధంగా చత్తీస్గఢ్, ఉత్తర ప్రదేశ్, ఝార?ండ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు కూడా అత్యుత్తమ ప్రదర్శనలను ఇచ్చారు. ఇవే కాకుండా జూనియర్ గ్రూపు విభాగంలో నాటక పోటీలను కూడా నిర్వహించడం జరిగింది. ఉద్భవ్-2025 లో మొదటి రోజు బుధవారం నాడు 18 విభాగాలు, రెండవ రోజు గురువారం నాడు 22 విభాగాలలో పోటీలను నిర్వహించడం జారింది. చివరి రోజు శుక్రవారం నాడు 9 విభగాలలో పోటీలను నిర్వహించినట్లు మొత్తంగా 49 విభాగాల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రదర్శనతో విజేతలుగా నిలిచిన వారికీ బహుమతులు ప్రధానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలియచేసారు. ఈ కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి గౌతమీ, నెస్ట్ సహాయ కార్యదర్శి బిపిన్ రాటురి, రంపచోడవరం ఐ టి డీ ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్మరన్ రాజ్, ఇతర గిరిజన సంక్షేమ శాఖ, ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

'e' Procurement Tender Notice No.35/2025-26/CE/SE/(W-V)/EE-VIII/DB/GVMC, Dt: 05-12-2025

Number of works - 02, Value of works Rs.30.20 Crores

Tender Opening Dt. 06.12.2025 Closing Date : 24.12.2025.

Note : Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o the EE-VIII Cell No.8187899151

Sd/- Commissioner, GVMC

సూర్య
శనివారం 6 డిసెంబర్ 2025

## ఆప్తమిత్రుల సారధ్యంలో 'అద్భుతాలు షురూ

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశ పర్యటన కేవలం ఒక దౌత్య కార్యక్రమం మాత్రమే కాదు, భారత దేశ భవిష్యత్తును అనేక విధాలుగా ప్రభావితం చేయగల అత్యంత కీలకమైన, వ్యూహాత్మక పరిణామం. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారతదేశ పర్యటన, నేటి బహుళ-ధ్రువ ప్రపంచంలో భారత్ కు తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని మరింత పటిష్టంగా కొనసాగించడానికి అవసరమైన శక్తినిచ్చింది. ఉక్రెయిన్ సంక్షోభంనేపథ్యంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ, రష్యాతో తనచారిత్రక స్నేహబంధాన్ని భారత్ కొనసాగించడం ద్వారా, ఏ ఒక్క కూటమిపై ఆధారపడకుండా తన జాతీయ ప్రయోజనాలే సర్వస్వం అనే సందేశాన్ని ప్రపంచానికి బలంగా పంపింది. ప్రధాని మోదీ, పుతిన్ల మధ్య ఉన్న వ్యక్తిగత నమ్మకం, అంతర్జాతీయ ఆంక్షల ప్రభావాన్ని తగ్గించడానికి, మరియు వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి భారతదేశానికి ఒక కీలకమైన భద్రతా వలయంగా పని చేస్తుంది. భవిష్యత్తులో, ఈ స్థిరమైన సంబంధం భారతదేశం యొక్క బేరమాడే సామర్థ్యాన్ని పెంచి, ప్రపంచ వేదికపై మరింత క్రియాశీలక పాత్ర పోషించడానికి దోహదపడుతుంది. భారతదేశ భద్రతా రంగానికి, పుతిన్ పర్యటన ఒక బలమైన అండదండగా నిలిచింది. భారత సాయుధ దళాలలో ఇప్పటికీ అత్యధిక శాతం ఆయుధాలు మరియు రక్షణ పరికరాలు రష్యా మూలానికే చెందినవి. ఈ పర్యటన ద్వారా కుదిరిన కీలక ఒప్పందాలు, ఎస్-400 క్షిపణి వ్యవస్థ వంటి అధునాతన సాంకేతికతల సరఫరాలో నిరంతరాయంగా మద్దతు లభించేందుకు హామీ ఇచ్చాయి. భవిష్యత్తులో, ఇది కేవలం ఆయుధాల కొనుగోలుకు మాత్రమే పరిమితం కాకుండా, సహ-ఉత్పత్తి మరియు సాంకేతికత బదిలీ వంటి రంగాలలో మరింత లోతైన సహకారానికి మార్గం సుగమం చేస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి అనుగుణంగా, దేశీయంగా రక్షణ పరికరాల తయారీ సామర్థ్యం పెరుగుతుంది, తద్వారా భారత్ క్రమంగా రక్షణ రంగంలో స్వావలంబన సాధించేదిశగా వేగంగా అడుగులు వేయగలుగుతుంది. ఈపర్యటన ద్వారా ఆర్థిక మరియు శక్తి భద్రత రంగాలలో భారతదేశ భవిష్యత్తు మరింత పటిష్టమవుతుంది. రష్యా నుంచి తక్కువ ధరలకు ముడి చమురు మరియు సహజ వాయువు సరఫరా కొనసాగడానికి ఒప్పందాలు కుదరడం, దేశీయంగా ఇంధన ధరల స్థిరత్వానికి, తద్వారా ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి కీలకం. అలాగే, వాణిజ్య చెల్లింపుల కోసం రూపాయి-రూబుల్ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే నిర్ణయం, డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించి, ఆంక్షల వల్ల కలిగే ఆర్థిక నష్టాల నుంచి భారతదేశాన్ని రక్షిస్తుంది. ఇది ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యానికి ఒక ముఖ్యమైన మెట్టు. భవిష్యత్తులో, ఈ సుస్థిరమైన ఆర్థిక మార్గం భారతదేశ వాణిజ్యాన్ని, ముఖ్యంగా మధ్య ఆసియా మరియు యూరేషియా ప్రాంతాలతో, మరింత విస్తరించడానికి వీలు కల్పిస్తుంది. అంతరిక్షం, ఆర్కిటిక్ మరియు అణుశక్తి వంటి నూతన రంగాలలో రష్యాతో భాగస్వామ్యం భారతదేశ భవిష్యత్తు సాంకేతిక పురోగతికి కీలకం. గగన్‌యాన్ వంటి అంతరిక్ష కార్యక్రమాలలో రష్యా సహకారం భారతీయ శాస్త్ర సాంకేతిక రంగాలకు కొత్త ఊపునిస్తుంది. పుతిన్ పర్యటనతో బలపడిన ఈ బంధం, విద్య, సాంస్కృతిక మార్పిడి నైపుణ్యం కలిగిన మానవ వనరుల మార్పిడికి కొత్త ద్వారాలను తెరిచి, దీర్ఘకాలికంగా ఇరుదేశాల ప్రజలమధ్య అవగాహన మరియు విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ఈ విధంగా, పుతిన్ పర్యటన భారత దేశానికి రక్షణ, ఆర్థిక, మరియు దౌత్యపరమైన అంశాలలో పూర్తి వ్యూహాత్మక స్థిరత్వాన్ని అందించింది, ప్రపంచంలో ఒకముఖ్యమైన శక్తిగాఎదగడానికి అవసరమైన భరోసాను కల్పించింది. పుతిన్ పర్యటన భారతదేశం యొక్క ప్రాంతీయ రాజకీయాలలో మరియు ప్రపంచ వేదికపై దాని పాత్రను సమూలంగా మార్చబోతోంది. రష్యా వంటి శక్తివంతమైన మిత్రదేశం యొక్క స్థిరమైన మద్దతుతో, భారతదేశం తన ఇరుగుపొరుగు దేశాలలో తన ప్రభావాన్ని మరింత పెంచుకోగలుగుతుంది. ముఖ్యంగా, మధ్య ఆసియా దేశాలతో సంబంధాలను బలోపేతం చేయడంలో రష్యా సహకారం భారతదేశానికి కీలకం. ఇద్దరు నేతల మధ్య ఉన్న మైత్రి బంధం, అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ వంటి ప్రాజెక్టులను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది, ఇది భారతదేశానికి యూరప్‌కు చేరుకోవడానికి కొత్త వాణిజ్య మార్గాన్ని తెరిచి, వాణిజ్య సమయాన్ని, ఖర్చును గణనీయంగా తగ్గిస్తుంది. తద్వారా, రష్యా ద్వారా భారతదేశం తన భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యతను పెంచుకొని, ప్రాంతీయ శక్తిగా మరింత సుస్థిరం అవుతుంది. మోదీ-పుతిన్ మధ్య ఉన్న ప్రత్యేక సంబంధం కేవలం భారత్-రష్యా ద్వైపాక్షిక ప్రయోజనాలకే పరిమితం కాకుండా, ప్రస్తుత ప్రపంచ రాజకీయాలలో అమెరికా మరియు చైనా వంటి అగ్రశక్తుల ప్రభావానికి ఒక సమర్థవంత మైన ప్రత్యామ్నాయం మరియు సమతుల్య శక్తిగా నిలుస్తుంది. ట్రంప్ పరిపాలనలో అనుసరించిన 'అమెరికా ఫస్ట్' విధానం, ప్రపంచ వేదికపై అనేక దేశాలతో పశ్చిమ దేశాల సంబంధాలలో అస్థిరతను సృష్టించింది. ఈ సమయంలో, సంప్రదాయ మిత్రదేశం నుంచి కూడా సహకారం తగ్గడం, రక్షణ, వాణిజ్యంపై అమెరికా ఆంక్షలు విధించడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇటువంటి పరిస్థితులలో, ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత మైత్రి, భారతదేశానికి ఒక స్థిరమైన వ్యూహాత్మక భద్రతా వలయాన్ని అందించింది. రష్యా నుంచి ఎస్-400 క్షిపణి వ్యవస్థ వంటి కీలక రక్షణ పరికరాలను కొనుగోలు చేయడంలో అమెరికా ఆంక్షలను ఎదుర్కొన్నప్పటికీ, పుతిన్-మోదీల బంధం కారణంగా భారత్ తన రక్షణ ఒప్పందాలను నిర్భయంగా ముందుకు తీసుకువెళ్లగలిగింది. ఈ దృఢమైన సంబంధం, అమెరికా లేదా ఇతర పాశ్చాత్య శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లకు తలొగ్గకుండా, తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని నిలుపుకోవడానికి భారతదేశానికి వీలు కల్పించింది. ఈ విధంగా, మోదీ-పుతిన్ సంబంధం అంతర్జాతీయ రాజకీయాలలో భారత్ యొక్క బేరమాడే శక్తిని పెంచే సాధనంగా పనిచేస్తుంది. మరోవైపు, ఆసియా ప్రాంతంలో మరియు ప్రపంచవ్యాప్తంగా చైనా యొక్క పెరుగుతున్న ఆర్థిక, సైనిక ఆధిపత్యాన్ని ఎదుర్కోవడంలో కూడా ఈ మైత్రి కీలకమైన పాత్ర పోషిస్తోంది. సరిహద్దు సమస్యలు, వాణిజ్యపరమైన ఆధిపత్యం విషయంలో చైనాతో భారతదేశం తరచుగా సవాళ్లను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, రష్యా వంటి శక్తివంతమైన మిత్రదేశం నుంచి వచ్చే సైనిక మరియు సాంకేతిక మద్దతు అత్యంత అవసరం. రష్యా, భారతదేశానికి అత్యాధునిక ఆయుధాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరాయంగా సరఫరా చేయడంతో పాటు, బ్రహ్మోస్ వంటి ఉమ్మడి రక్షణ ప్రాజెక్టులలో సహకరించడం వల్ల, చైనా సైనిక శక్తిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి భారత్‌కు వీలు కలుగుతుంది. అంతేకాక, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో లేదా ప్రాంతీయ వేదికలపై చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడంలో రష్యా మద్దతు భారత్‌కు ఎప్పుడూ లభిస్తూ ఉంటుంది. ఈ రెండు అంశాల దృష్ట్యా, మోదీ-పుతిన్ సంబంధం 'సమతుల్య దౌత్యం' యొక్క ముఖ్య ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఏ ఒక్క కూటమిపైనా పూర్తిగా ఆధారపడకుండా, బహుళ-ధ్రువ ప్రపంచంలో తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి భారతదేశానికి ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తుంది. అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూనే, రష్యా నుండి నిరంతర రక్షణ మరియు సాంకేతిక మద్దతును పొందడం ద్వారా, భారతదేశం చైనా ఆధిపత్యాన్ని సమతుల్యం చేయగల ఒక స్వతంత్ర శక్తిగా ఎదగడానికి వీలు కలుగుతుంది. అంతర్జాతీయ వాణిజ్య మరియు రక్షణ రంగాలలో దేశం యొక్క భవిష్యత్తును సురక్షితం చేయడానికి ఈ రష్యా-భారత్ చారిత్రక బంధం ఒక అనివార్యమైన, వ్యూహాత్మక శక్తిగా పనిచేస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఉన్న ఈ చారిత్రక, వ్యక్తిగత బంధం అనేది కేవలం ద్వైపాక్షిక మైత్రికి సంకేతం మాత్రమే కాదు, ఇది ప్రపంచ రాజకీయాలలో భారతదేశం యొక్క సమతుల్యత దౌత్యానికి ఒక ముఖ్యమైన సాధనం. ఒకవైపు, ఇది అమెరికా వంటి అగ్రశక్తుల నుంచి వచ్చే రాజకీయ లేదా ఆర్థిక ఒత్తిళ్లకు (ట్రంప్ పరిపాలనలో అనుసరించిన ఏకపక్ష విధానాలకు) లొంగకుండా భారతదేశం తన స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి వీలు కల్పించింది. మరోవైపు, పెరుగుతున్న చైనా సైనిక, ఆర్థిక ఆధిపత్యాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అవసరమైన అత్యాధునిక రక్షణ సాంకేతికత మరియు వ్యూహాత్మక మద్దతును రష్యా నుంచి నిరంతరాయంగా అందిస్తుంది. ఈ విధంగా, మోదీ-పుతిన్ స్నేహం, భారతదేశాన్ని ఏ ఒక్క కూటమిపైనా ఆధారపడకుండా, బహుళ-ధ్రువ ప్రపంచంలో తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకుంటూ, కీలకమైన మరియు స్వతంత్ర శక్తిగా ఎదగడానికి అవసరమైన దృఢత్వాన్ని మరియు స్థిరత్వాన్ని అందిస్తుంది.

# 'సంచార సాథి' రక్షణా వాగ్దానమా? లేక గూఢచార ఆయుధమా?

- మన డిజిటల్ హక్కులపై లోతైన ప్రశ్నలకు జవాబులు కావాలి
- 'సేఫ్టీ ప్రామిస్' వెనుక భయభ్రాంతులు గురి చేస్తున్న వాస్తవాలు
- 'డిజిటల్ భారత్' విజన్‌లో భాగంగా, సైబర్ సెక్యూరిటీని బలోపేతం
- పైరసీ దారులకు కంటకంగా 'స్నూపింగ్ యాప్', పెగాసస్ 2.0
- ఇప్పటికే ఫోన్లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా ఇన్‌స్టాల్ చేయాలని ఆదేశాలు




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
984932849

భారతదేశంలో డిజిటల్ యుగంలో ప్రజల జీవితాలు మొబైల్ ఫోన్లతో ముడిపడి ఉన్నాయి. ప్రతి సందేశం, ప్రతి కాల్, ప్రతి లోకేషన్... ఇవన్నీ మన స్వేచ్ఛా జీవితాలలో భాగం. కానీ, మోదీ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఒక ఆదేశం ఈ స్వేచ్ఛను ఆపదకు గురిచేస్తోంది. "సంచార సాథి" అనే యాప్‌ను అన్ని స్మార్ట్‌ఫోన్లలో బలవంతంగా ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ సెల్ ఫోన్ మ్యానిఫ్యాక్చరింగ్, ఎస్సెంబ్లింగ్, కంపెనీలను, యూనిట్స్ ను ఆదేశించింది. ఇది ఫోన్ దొంగతనాలు, స్కామ్‌లు నిరోధించడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వం చెబుతోంది. అయినప్పటికీ, ఈ వాదనకు వ్యతిరేక (సాంకేతిక నిపుణులు) వాదులు చెప్పేది ఏమిటంటే, ప్రైవసీ యాక్టివిస్టులు దీన్ని 'స్నూపింగ్ యాప్'గా, 'పెగాసస్ 2.0'గా బ్రాండ్ అని పిలుస్తున్నారు. ఇది రక్షణా వాగ్దానమా లేక ప్రజలను పర్యవేక్షించే గూఢచార (స్పై) ఆయుధమా? ఈ వివాదం మన డిజిటల్ హక్కులపై లోతైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.

"సంచార సాథి"యాప్ 2023 మేలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) చేత ప్రవేశపెట్టబడింది. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్లాట్‌ఫామ్‌గా, మొబైల్ యూజర్లకు ఫోన్ గుర్తింపు (ఐ.ఎమ్.ఈ.ఐ.వెరిఫికేషన్), కోల్పోయిన డివైస్‌లు ట్రాకింగ్, అనధికార సిమ్‌లు బ్లాక్ చేయడం వంటి సౌకర్యాలు అందిస్తుంది. ప్రభుత్వం ప్రకారం, 2023 నుంచి 6 లక్షలకు పైగా కోల్పోయిన ఫోన్లు పునరుద్ధరించబడ్డాయి, ఒక్క క్షణానికి ఒక ఫోన్ ట్రేస్ అవుతోంది. 57 లక్షల సిమ్‌లు బ్లాక్ చేయబడ్డాయి, 17 వేల దొంగ ఫోన్లు అడ్డుకున్నాయి. ఇది 'డిజిటల్ భారత్' విజన్‌లో భాగంగా, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేస్తుందని యూనియన్ టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చెబుతున్నారు. "ఇది ఐచ్ఛికం, డిలీట్ చేయవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం యాప్ 'పర్సనల్ డేటా' స్వయం చాలకంగా క్యాప్చర్ చేయదని, యూజర్ అనుమతి లేకుండా ఏమీ చేయదని వాదిస్తోంది. టెలికాం సైబర్ సెక్యూరిటీ రూల్స్ 2024 కింద జారీ చేసిన ఈ ఆదేశం, 90 రోజుల్లో అమలు చేయాలని ఆపిల్, సాంసంగ్, గూగుల్, షియోమీ వంటి కంపెనీలకు ఆదేశించింది. ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ ద్వారా ఇన్‌స్టాల్ చేయాలని కూడా చెప్పారు.

కానీ, ఈ 'సేఫ్టీ ప్రామిస్' వెనుక దాగి ఉన్న వాస్తవాలు భయభ్రాంతులు కలిగిస్తున్నాయి. యాప్‌కు కాల్స్, మెసేజెస్, స్టోరేజ్, లోకేషన్, కెమెరా యాక్సెస్ అవసరమవుతుంది. ఇది (ఐ.ఎమ్.ఈ.ఐ.స్పూఫింగ్‌ను నిరోధిస్తుందని చెప్పినా, ఇది ప్రజల ఫోన్ యాక్టివిటీని పూర్తిగా మానిటర్ చేసే బ్యాక్‌డోర్‌గా మారే అవకాశం ఉందని, అపోజిషన్ నేతలు (కొందరు ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ సాంకేతిక నిపుణులు) దీన్ని 'బిగ్ బ్రదర్' వాచింగ్‌గా వర్ణిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే "ఇది బీజేపీ అధికారులతో ప్రజల మాట పై నిఘా పెట్టడానికి మరో ప్రయత్నం", "మరో డిక్టేటర్‌షిప్"గా అభివర్ణించారు. ప్రియాంక గాంధీ "స్నూపింగ్ యాప్" అని, "ప్రాక్ రిపోర్టింగ్, మధ్యలో ప్రతి పౌరం ఫోన్‌ను చూసే వ్యక్తిగత సమాచార సేకరణ" అని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపీ రేణుక చౌదరి పెగాసస్‌తో పోల్చి, "ఎంపీలు, ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాప్ అవుతున్నాయి" అని ఆరోపించారు. ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ "ప్రజల ప్రైవసీని ధ్వంసం చేసే మోదీ ప్రభుత్వం మరో ప్రయత్నం" అని ట్వీట్ చేశారు. ఇంటర్నెట్ ఫ్రీడమ్ ఫౌండేషన్ "ఇది రీసెండ్ అయ్యే వరకు పోరాటం చేస్తాం" అని ప్రకటించింది.

ఈ విమర్శలు ఆధార రహితం కాదు. 2017లో సుప్రీం కోర్టు ప్రైవసీని ఆర్టికల్ 21 కింద ఫండమెంటల్ రైట్‌గా గుర్తించింది. కానీ, మోదీ ప్రభుత్వం అప్పటి నుంచి ప్రైవసీకి వ్యతిరేకంగా నిలబడింది. "పెగాసస్ స్కాండల్" లో ప్రభుత్వం "జవాబుదారీతనం చూపలేదు". ఇప్పుడు సంచార సాథి, 73 కోట్ల స్మార్ట్‌ఫోన్లలో బలవంతంగా రావడం, ఇది మాస్ సర్వెయిలెన్స్ టూల్‌గా మారే అవకాశం ఉంది. యాప్ 'రిడిల్ డిజిటల్'గా ఉందాలి, 'డిసేబుల్' చేయకూడదని ఆదేశం, ఇది యూజర్ ఎంపికను బలహీనపరుస్తుంది. ఆపిల్, సాంసంగ్ వంటి కంపెనీలు ఇంకా కంప్లై చేయడానికి మానసికంగా తమ సంసిద్ధత ను చూపలేదు. ఆపిల్ "ప్రైవసీ రిస్కులు" అని చెప్పి, మధ్య మార్గంలో ప్రజలు నిత్య జీవితంపై 27817 నిఘాను ఉంచాలని చూస్తోంది. ఇది ఆర్థిక బలవంతం పై కంపెనీలు భారత మార్కెట్‌ను కోల్పోవడానికి తోడ్పడతాయి.

ప్రభుత్వం వాదనలు ఆకర్షణీయంగా ఉన్నా, వాటిలో లోపాలు ఉన్నాయి. (ఐ.ఎమ్.ఈ.ఐ.) మిస్‌యూస్ నిరోధం అవసరమే, కానీ... దానికి మొత్తం పాపులేషన్‌ను స్కాన్ చేయాలా? యూరప్‌లో (జీడీపీఆర్) వంటి చట్టాలు ప్రైవసీని ప్రాధాన్యత ఇస్తాయి, ఇక్కడ మాత్రం 'సేఫ్టీ' పేరుతో సర్వెలెన్స్ జస్టిఫై చేస్తున్నారు. ఈ యాప్ డేటా ఎక్కడ స్టోర్ అవుతుంది? ఎవరు యాక్సెస్ చేస్తారు? పార్లమెంట్‌లో చర్చ లేకుండా రహస్యంగా జారీ చేయడం డెమాక్రసీకి విరుద్ధం అని విపక్షాలు విమర్శలు, హెచ్చరికలు చేస్తున్నారు. వ్యతిరేకులు చెప్పేది సర్వెయిలెన్స్ డిసెంట్‌ను ట్రాక్ చేయడానికి ఉపయోగపడుతుంది. మీడియా రిపోర్టుల ప్రకారం, ఇది 'పర్వెసివ్ సర్వెయిలెన్స్ బ్యాక్‌డోర్'గా మారవచ్చు. ఫైనాన్షియల్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, మోదీ ప్రభుత్వం ఇప్పటికే 'లాఫుల్ ఇంటర్‌సెప్షన్' సిస్టమ్‌ల ద్వారా స్నూపింగ్ చేస్తోంది.

ఈ వివాదం మన డిజిటల్ భవిష్యత్తును ప్రశ్నిస్తోంది. సర్వైలెన్స్ రాజ్యంలో ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడలేరు, రాజకీయాలు చేయలేరు. ప్రభుత్వం 'సేవా తీర్థ్' పేరుతో పీఎంఓను మార్చుకుంటుండగా, ప్రజల హక్కులు కోల్పోతున్నాయి. ఈ విషయంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవాలి, పార్లమెంట్ చర్చ జరిగి, ట్రాన్స్‌పరెంట్ పాలసీ రూపొందించాలి. యాప్ ఐచ్ఛికంగా ఉంచి, స్ట్రాంగ్ డేటా ప్రొటెక్షన్ లాస్ తీసుకురావాలి. లేకపోతే, డిజిటల్ భారత్ 'డిస్టోపియన్ భారత్'గా మారిపోతుంది. ప్రజలు మొబైల్‌లను ఆఫ్ చేసి, ప్రైవసీకి సర్వసిద్ధంగా పోరాడాలి. ఇది కేవలం యాప్ వివాదం మాత్రమే కాదు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల పై చట్ట రీత్యా యుద్ధం చేయటమే.

# భారతదేశంలో నయా ఫాసిస్టు పాలకులు




- హిందుత్వ మత తత్వ, కార్పొరేటు కాషాయ విధానాలు
- స్వతంత్ర పోరాటంలో ఎటువంటి పాత్రలేని ఆర్ఎస్ఎస్
- బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఏమీ అనలేదు
- క్రమక్రమంగా నిర్వీర్యమవుతున్న రాజ్యాంగ వ్యవస్థలు
- "ఉపా"లాంటి చట్టాలతో హక్కుల కార్యకర్తల నిర్బంధం

లిమన్నవ హరిప్రసాద్‌లి
82477 28296.

ఈనాడు గతంలో ఎన్నడూ లేనంతగా ఫాసిజం పైన చర్చ సాగుతున్నది. అదేవిధంగా భారత రాజ్యాంగం భారత పౌరులకు ఇచ్చిన హక్కులపై చర్చ సాగుతున్నది. దానికి కారణం గత 11 సంవత్సరాల కు పైగా భారతదేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వం అనుసరిస్తున్న హిందుత్వ మత తత్వ, కార్పొరేటు కాషాయ విధానాలు కారణం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా 1949 నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ సభ ఆమోదించిన రాజ్యాంగాన్ని వ్యతిరేకించిన ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగమైన భారతీయ జనతా పార్టీ గత 11 సంవత్సరాలుగా నిరాటంకంగా మూడోసారి అధికారంలోకి రావడం జరిగింది. రాజ్యాంగం ఆమోదించిన మరుసటి రోజే అంబేద్కర్ చే రూపొందించబడిన భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నామని, త్రివర్ణ జాతీయపతాకాన్ని వ్యతిరేకిస్తున్నామని, కాషాయ జెండా జాతీయ జెండాగా ఉండాలని ఆర్ఎస్ఎస్ అధికార పత్రిక ఆర్గనైజర్ లో అంతేకాకుండా భారత రాజ్యాంగంగా "మనుస్మృతి" ఉండాలని ఉంది అని రాసింది. స్వతంత్ర పోరాటంలో ఎటువంటి పాత్రలేని ఆర్ఎస్ఎస్ బ్రిటిష్ సామ్రాజ్యవాదులను ఏమీ అనలేదు. దాని నాయకుడు వీర్ సర్వార్ బ్రిటిష్వారిని అనేక లొంగుబాటు ఉత్తరాలు రాశాడు. లౌకిక విలువల కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసింది. త్రివర్ణజెండాను వాజ్ పాయ్ ప్రధానమంత్రిగా అయినంతవరకు ఎగురవేయలేదు. ప్రజల మత విశ్వాసాలను నిరంతరం రెచ్చగొట్టి అయోధ్యలో రామ జన్మభూమి రథయాత్రతో అమాంతం సీట్లు పెంచుకున్న బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే హిందుత్వం వైపు ప్రయాణం కట్టింది.

భారత రాజ్యాంగ పరిషత్ 1949 నవంబరు 26న ఆమోదించిన సందర్భంగా "భారత రాజ్యాంగం" భారత ప్రజలు తమకు తాము సమర్పించుకున్నామని ప్రవేశికలో రాసుకోవడం జరిగింది. భారత రాజ్యాంగం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాతంత్ర, గణతంత్ర రాజ్యమని పొందుపరచుకోవటం జరిగింది. లౌకిక, సామ్యవాద అనే పదాలు 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశికలో చేర్చడం జరిగింది. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక రాజకీయ న్యాయం, ఆలోచన, వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం పట్ల స్వేచ్ఛ, పౌరులందరికీ హోదా, అవకాశాలు అన్నిటిని కూడా అందరికీ సమానంగా ఇవ్వబడతాయి. ప్రతి వ్యక్తికి హుందాతనానికి, జాతి ఐక్యతకు సౌభ్రాతృత్వానికి, రాజ్యాంగం హామీ ఇస్తున్నది. భారత రాజ్యాంగం పౌరులందరికీ ప్రాథమిక హక్కులు ఇచ్చింది. భారత దేశ పాలన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా ఉండాలని రాజ్యాంగంలో స్పష్టపరుచుకున్నారు. కొన్ని ప్రాథమిక హక్కులు, జీవించే హక్కు, స్వేచ్ఛ, భావ స్వాతంత్రం, నమ్మకాలపట్ల విశ్వాసం, వారికి సంబంధించి వివరిస్తున్నాయి ఉల్లంఘించడానికి వీల్లేని అత్యున్నత న్యాయస్థానం వైపు గోపాలన్ కేసులో (1950, ...27) స్పష్టపరిచింది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 14 నుండి 18 వరకు పౌరుల సమానత్వ హక్కును వివరించాయి. అదేవిధంగా 19 నుండి 22 వరకు పౌరుల స్వేచ్ఛ గురించి సవివరంగా వివరించాయి. ఆర్టికల్ 14 రాజ్యాంగం ముందు అందరూ సమానమే అని, అందరికీ చట్టప్రకారం అందరికూ సమాన హక్కులు ఇవ్వబడతాయని, వ్యక్తి స్వేచ్ఛకు వ్యక్తి స్వాతంత్రానికి, వ్యక్తి రక్షణకు ఆర్టికల్ 21 రక్షణ నిచ్చింది. ఆర్టికల్ 22 ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మినహా ఏ వ్యక్తిని అక్రమ నిర్బంధము, అరెస్టు చేయరాదని స్పష్టం చేసింది. వారి ఇష్టమైనటువంటి మత స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ఆర్టికల్స్ 25 నుండి 28 వరకు స్పష్టంగా రాజ్యాంగంలో పొందుపరిచారు. మాట్లాడే భావ వ్యక్తీకరణ హక్కు, సంఘం పెట్టు కునే హక్కు, సభలను నిర్వహించుకునే హక్కు, ఉద్యమించే హక్కు, నివసించే హక్కు, ఇష్టమైన చట్టబద్ధమైన వృత్తి చేసుకునే హక్కు రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 స్పష్టపరిచింది. 19 78లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా లౌకిక, సామ్యవాద పదాలను రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు. అదేవిధంగా ప్రాథమిక హక్కుల నుండి ఆస్తి హక్కును ఆర్టికల్ 19 క్లాజ్ 1, ఉప క్లాజు (ఎఫ్) నుండి తొలగించారు. ఆర్టికల్ 31 లో చెప్పినటువంటి ఆస్తి హక్కును పూర్తిగా తొలగించి కేవలం చట్టబద్ధమైన హక్కుగానే ఉంచారు. మన రాజ్యాంగంలో ఇన్ని మంచి విషయాలు ఉండగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు రాజ్యాంగం అమలు చేసేవారు చెడ్డవారైతే రాజ్యాంగం చెడ్డగానే ఉంటుందని మనకు గత 11 సంవత్సరాల నుండి నరేంద్ర మోదీ పాలన వలన తెలుస్తున్నది. అధికారంలోకి 2014లో రావటానికి నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ చేయని వాగ్దానమంటూ లేదు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానన్నాడు. విదేశాల్లో ఉన్న నల్ల డబ్బును తీసుకొచ్చి ఒక్కొక్కరి బ్యాంకు ఎకౌంట్లో పది లక్షలు జమచేస్తానన్నాడు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర ఇస్తానన్నాడు. తెలంగాణ నుండి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పది సంవత్సరాల పాటు ప్రత్యేక హోదా ఇస్తానన్నాడు. ఒకటి ఏమిటి ఏ రాష్ట్రానికి వెళితే ఆ రాష్ట్రానికి సంబంధించిన సకల సమస్యలను పరిష్కరిస్తానని చేయని వాగ్దానం అంటూ లేదు.

కేంద్రంలోకి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు దఫాలుగా అంచెలంచెలుగా రాజ్యాంగ స్వతంత్ర వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వచ్చాడు. రాజకీయ ప్రత్యర్థులపై ఈడీ, ఇన్కమ్ టాక్స్, మొదలకు డిపార్ట్మెంట్లను ప్రయోగించి ప్రత్యర్థులను లొంగదీసుకుంటున్నారు. జీఎస్టీ వస్తువుల సేవల పన్ను పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చారు. కోటి ఉద్యోగాల మాటే లేదు. నల్ల డబ్బును వెలికి తీస్తానని నోట్ల డిమానిటైజేషన్ పేరుతో ధనికుల నల్ల డబ్బును తెల్ల డబ్బు గా మార్చుకోవటానికి అవకాశం ఇచ్చాడు. రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత మరింతగా రెచ్చిపోయి పౌరసత్వ సవరణ చట్టం (సి ఏ ఏ), జాతీయ ప్రజా పట్టిక (ఎన్ పి ఆర్), జాతీయ పౌర పట్టిక (ఎన్ సి ఆర్), జమ్మూ మరియు కాశ్మీరు స్వయం ప్రతిపత్తిని కల్పించే 370,35ఏ ఆర్టికల్స్ ను సవరించటం, కార్పొరేట్లకు వ్యవసాయ రంగాన్ని అప్పజెప్పే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకురావడం, వందల సంవత్సరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి అమలుకు పూనుకోవటం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్), ఒట్ల చోరీ, ప్రశ్నించే వారిపై ఉపా (యు ఏ పి ఏ) లాంటి నల్ల చట్టాలను ప్రయోగించడం, జాతీయ బ్యాంకులను ప్రైవేటు చేయడం, ఎల్ఐసి ని అత్రిత కార్పొరేట్ ఆదానికి అప్పజెప్పడం, రైల్వేలు, పెట్రోలు, ఇంధన వనరులు, విమానాలు, విమానాశ్రయాలు, విశాఖ ఉక్కు లాంటి పరిశ్రమలు, ఒకటి ఏమిటి అన్ని రంగాలను అంబానీ, ఆదాని లాంటి ఆశ్రిత కార్పొరేట్ పెట్టుబడిదారులకు భారత ఆర్థిక వ్యవస్థను అప్పు చెబుతున్నారు. భారత రాజ్యాంగంలో "ప్రవేశిక"లో చెప్పిన లౌకిక రాజ్యాంగ వ్యవస్థ అనే విషయాన్ని త్రోసి రాజి సాక్షాత్తు ప్రధానమంత్రి అయోధ్యలో రామాలయం నిర్మాణం ప్రారంభోత్సవాలను అంతా తానే నిర్వహించాడు. నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిని కూడా ప్రక్కన పెట్టాడు. మణిపూర్ లో మొయితీ- కుకీల మధ్య వైరుధ్యాన్ని రెచ్చగొట్టి, క్రైస్తవ చర్చిలను ధ్వంసం చేశారు. నగ్న సమాజం తలదించుకునే విధంగా మహిళలను వివస్త్రలను చేసి దారుణ మారణకాండ జరిపారు. త్రిపురలో మార్క్సిస్టు పార్టీ ఆఫీసులపై కూడా దాడులు చేశారు. మావోయిస్టులలో ఏరివేత పేరుతో ఛత్తీస్‌గఢ్ మావోయిస్టు నాయకులను, కార్యకర్తలను ఎన్కౌంటర్ పేరుతో 400 మంది మావోయిస్టులను చంపారు. ఈ లెక్క అంత సరైనది కాకపోవచ్చు. ఉజ్జాయింపు మాత్రమే. ప్రభుత్వ లెక్కల ప్రకారం గత 25 సంవత్సరాలలో 6140 మంది నక్సలైట్లను చంపినట్లు అధికార లెక్కలు చెబుతున్నాయి. హోం మంత్రి అమిత్ షా 2026 మార్చి చివరి నాటికి మావోయిస్టు రహిత భారతదేశాన్ని ఏర్పరుస్తానని పదే పదే ప్రకటిస్తున్నారు. ఛత్తీస్ గఢ్, ఆంధ్ర, ఒరిస్సా, బెంగాల్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లోని సహజ వనరులు బాక్సైట్, అల్యూమినియం, ఐరన్ మొదలగు సహజ వనరులను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించటమే ప్రభుత్వ పనిగా ఉన్నది. భారత రాజ్యాంగాన్ని ప్రతి నిమిషము ఉల్లంఘిస్తున్నారు. మావోయిస్టులను అణచివేసే పేరుతో రాజ్యం గిరిజనులను, వారికి మద్దతుగా ఉన్నవారిని కాల్చి చంపుతున్నది. హక్కుల కార్యకర్తలను "ఉపా"లాంటి చట్టాలు పెట్టి నిర్బంధిస్తున్నది. స్టాన్ స్వామిలాంటి వారు జైల్లోనే మగ్గి చనిపోయారు. అమెరికా సామ్రాజ్యవాదం అడుగులకు మడుగులొత్తుతూ పాలస్తీనా-ఇజ్రాయిల్ సమస్యలో పాలస్తీనా నా ప్రజల న్యాయమైన సమస్యలను బలపరచలేదు. డబ్ల్యూటీవో, ఐఎంఎఫ్, వరల్డ్ బ్యాంక్ ఆదేశాలకు అనుగుణంగా పెట్టుబడిదారుల లాభాల కొరకు పనిచేస్తున్నది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఇటలీ ముస్సోలిని, జర్మనీ హిట్లర్ ల ఫాసిజాన్ని సంస్థాగతం ఫాసిజమని, నేడు ప్రపంచం లో వివిధ దేశాల్లో ఉన్నటువంటిది ఫాసిజం నయా ఫాసిజమని వ్యాఖ్యానిస్తున్నారు. హిట్లర్, ముస్సోలినీలు పార్లమెంట్లు రద్దు చేశారు. కానీ నరేంద్ర మోదీ పార్లమెంట్ నామమాత్రం చేసాడు. ఎటువంటి చర్చలు సంప్రదింపులు లేకుండా నల్ల చట్టాలను తీసుకొస్తున్నారు. భారతదేశంలోని పాలన కూడా నేడు నయా ఫాసిజం రూపం తీసుకున్నది. ప్రపంచంలో ఎక్కడైనా సరే ఫాసిజం యొక్క ప్రధాన లక్షణం మెజార్టీ మతాన్ని ఆధారం చేసుకుని, ఆమతాన్ని ఆశ్రయించి, జాతీయోన్మాదాన్ని ప్రజల మధ్య రెచ్చగొట్టి, మైనార్టీ మతాలపై విద్వేషాన్ని రగిల్చి, మెజార్టీ క్రామిక ప్రజలను దోపిడీ చేస్తూ, వారి హక్కులను కాలరాయడం పూర్తిగాన్ని సుస్థితమని అనే దైవ చింతన భావన వీర్య ప్రచారంలో పెట్టి, క్రామికుల సృష్టించే అదనపు విలువే "పెట్టుబడి" అనే అంశాన్ని మభ్యపెట్టి పెట్టుబడిదారులకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు, కార్పొరేట్ పెట్టుబడిదారులకు సంపదను వారి వద్ద కేంద్రీకరించడమే నయా ఫాసిస్టు లక్షణం అని రాజకీయార్థిక శాస్త్రవేత్తలు నిర్వచిస్తున్నారు.

గత 11 సంవత్సరాలుగా ఈ దేశాన్ని భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి పరిపాలిస్తున్నది. ఆ ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామి భారతీయ జనతా పార్టీ అనేది రాష్ట్రీయ స్వయంసేవక సంఘం యొక్క రాజకీయ విభాగం. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లేదా ఆర్ఎస్ఎస్ తనకు తాను సాంస్కృతిక సంస్థగా చెప్పుకుంటుంది. 1925 సెప్టెంబరు 27నరాష్ట్రీయ స్వయంసేవక సంఘం నాగ్పూర్ లో కేశవ్ బలిరాం హెడ్గేవార్ స్థాపించారు. దాని ప్రధాన కేంద్రం నాగపూర్. హెడ్గేవార్ రాజకీయ గురువు డాక్టర్ బి ఎస్ మూంజె. దేశస్థ ఋగ్వేద బ్రాహ్మణ కుటుంబంలో బి ఎస్ మూంజె (బాలకృష్ణ శివరాం మూంజె) బిలాస్ పూర్ లో జన్మించారు. హిందూ మహాసభ నాయకుడు. బాలగంగాధర్ తిలక్ మరణానంతరం కాంగ్రెస్ పార్టీని వీడారు. హిందూ మహా సభను స్థాపించారు. 1927 నుండి 1937 వరకు అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడుగా ఉన్నారు. 1937లో వినాయక దామోదర్ సావర్కార్ కు హిందూ మహాసభ బాధ్యతలు అప్పజెప్పారు. నాగ్పూర్ లో భైరి మహారాష్ట్ర అనే మరాఠీ వార్తాపత్రికను కూడా నడిపారు. ముస్లింలు మెజార్టీ ఉన్న ప్రాంతాల్లో ప్రోవిన్సులుగా ఏర్పాటు చేయడానికి వ్యతిరేకించాడు. డాక్టర్ బి.ఎస్.మూంజె 1930,1931 సంవత్సరాల్లో లండన్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాల్లో గాంధీ మహాత్ముడు ప్రబోధించినలేదా వాదించిన లౌకికతత్వం మరియు అహింసా సిద్ధాంతాలను గట్టిగా వ్యతిరేకించాడు. 1931 లో ఇటలీ ఫాసిస్ట్ నియంత ముస్సోలినీ ఏర్పాటుచేసిన అకాడెమియా ఫర్నెసి, ఇతర సైనిక స్కూళ్లను సందర్శించి వాటిని అధ్యయనం చేసి వచ్చాడు. ఇటలీ నుండి ఇండియాకు వచ్చి ప్రభుత్వాన్ని బలపరచే పారా మిలిటరీ స్కూల్లను భోన్సాలోనా, నాసిక్ లోను 1937 లో స్థాపించారు. ఆర్ఎస్ఎస్ లక్ష్యం భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చాలని. అందుకు తన రాజకీయ సాధనమైన భారతీయ జనతా పార్టీ ద్వారా ఎన్నికల వ్యవస్థను ఉపయోగించుకొని ఫాసిస్టు తరహా పరిపాలన సాగిస్తున్నది. దీనినే మనం నయా ఫాసిజం అంటున్నాం. ఈ దేశంలో ఉన్న హిందూయేతర మతాలు ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు వారి ప్రధాన రాజకీయ శత్రువులు. జైన, బౌద్ధ, సిక్కు మతాలను వారు హిందూమతంలో అంతర్భాగంగా భావిస్తారు. భారతదేశం భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలు కలిగిన దేశం. ఈ దేశంలో మనం ఫాసిజం నుండి భారత రాజ్యాంగాన్ని, శ్రామిక వర్గాన్ని, రక్షించుకోవాల్సిన కర్తవ్యం, అవసరం మన భుజస్కంధాల మీద ఉన్నది.

## విద్యార్థుల భవితకు పునాది

ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకం రాబోయే పదవతరగతి పరీక్షలు.. ఉన్నత విద్యకు, వృత్తి జీవితానికి వేసే తొలి మరియు దృఢమైన పునాది ఇక్కడే ప్రారంభం అవుతుంది. ఈ పరీక్షల్లో విద్యార్థులు సాధించే ఫలితాలే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయి. కాబట్టి, విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వం మరియు ఉపాధ్యాయులపై ప్రధానంగా ఉంది. ఆధునిక బోధన: డిజిటల్ తరగతి గదుల ఆవశ్యకతనేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యను అందించడానికి బోధనా విధానాలు ఆధునీకరించబడాలి.

డిజిటల్ క్లాస్‌రూమ్‌లు: బోధనను మరింత ఆకర్షణీయంగా మరియు సమర్థవంతంగా మార్చడానికి ప్రొజెక్టర్లు మరియు ఇంటరాక్టివ్ బోర్డులతో కూడిన డిజిటల్ తరగతి గదులను ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయాలి. అర్థవంతమైన అభ్యాసం: ఇది పాఠ్యాంశాలను విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి మరియు విషయాలను దృశ్యమానంగా (%ఎలుఱుకుఅం%) చేయడానికి సహాయపడుతుంది. మానసిక స్థైర్యం కోసం అదనపు తరగతులు కష్టమైన సబ్జెక్టులు విద్యార్థులకు తరచుగా మానసిక ఒత్తిడిని కలిగిస్తాయి. దీనిని అధిగమించడానికి మరియు పూర్తి అవగాహన కల్పించడానికి అదనపు తరగతులు (%ఉఞతకుఞ ఖఞ్ఛంలంం%) చాలా అవసరం.

**పునః సమీక్ష:**

నిపుణులైన ఉపాధ్యాయులు అదనపు సమయాన్ని కేటాయించి, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలి. ఇది విద్యార్థులలో విశ్వాసాన్ని, మానసిక స్థైర్యాన్ని నింపి, పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించేందుకు దోహదపడుతుంది.

**ప్రభుత్వం తీసుకోవాల్సిన తక్షణ చర్యలు!**

0వ తరగతి విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, డిజిటల్ బోధన, మరియు ప్రత్యేక అభ్యాస సహాయం కల్పించడం అనేది విద్యారంగంలో ప్రభుత్వం చేయగలిగే అత్యుత్తమ పెట్టుబడి.

ఈ సమగ్ర చర్యల ద్వారా, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పడే అవకాశం లభిస్తుంది. నాణ్యమైన విద్య ద్వారానే సమాజం మరియు దేశం పురోగమిస్తుంది. ఈ దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రాము కోలా-
9849001201.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com
SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## రూపాయి తగ్గింపు తో సెన్సెక్స్, నిఫ్టీ పెరుగుదల



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 25 బేసిస్ పాయింట్లు రేటు తగ్గింపు ప్రకటించిన తరువాత భారత స్టాక్ మార్కెట్ సానుకూలంగా స్పందించింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 447 పాయింట్లు పెరిగి 85,712 వద్ద ముగిసింది, నిఫ్టీ 26,186 వద్ద నిలిచింది. మధ్యస్థాయి సూచికలు 0.49 శాతం పెరిగాయి, చిన్న సంస్థల సూచికలు 0.57 శాతం తగ్గాయి. రేటు సున్నితమైన రంగాలు రియల్ ఎస్టేట్ మరియు ఎన్‌బీఎఫ్‌సీలు ప్రత్యేకంగా లాభాలు పొందాయి.

ముఖ్య కంపెనీలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతి సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్ లాంటి కంపెనీలు ట్రేడింగ్ లో ముందంజ పెట్టాయి, అందరితోపాటు హిందుస్తాన్ యూనిలీవర్, సన్ ఫార్మా, ట్రెంట్, భరత్ ఎలక్ట్రానిక్స్ లాంటి కంపెనీలు నష్టపడ్డాయి. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, తక్కువ రేటు, తక్కువ ద్రవ్యోల్బణ అంచనాలు మరియు సౌకర్యవంతమైన లిక్విడిటీ చర్యలు స్టాక్ మార్కెట్ లో సానుకూల వాతావరణాన్ని సృష్టించాయి.

సాంకేతిక విశ్లేషణ ప్రకారం, నిఫ్టీ 26,000–26,100 మధ్య స్థాయిలో నిలిచింది. 26,250–26,300 ప్రతిఘటన ప్రాంతంలో లాభాల బుకింగ్ కనిపిస్తోంది. దీర్ఘకాలంలో, కంపెనీల బలమైన లాభాలు మరియు గ్లోబల్ ట్రేడ్ పరిస్థితులు మార్కెట్ రవాణాకు ప్రభావం చూపుతాయి. భారత-రష్యా ఆర్థిక సహకార ఒప్పందాలు, భవిష్యత్తులో వాణిజ్య అవకాశాలను మరింత బలోపేతం చేస్తాయి.

రేటు తగ్గింపు ప్రభావంతో రేటు-సున్నిత రంగాలు ప్రత్యేకంగా లాభాల వద్ద ఉన్నాయి. బ్యాంకులు తక్కువ ఖర్చుతో రుణాలను అందించగలవని అంచనా వేసారు, అయితే నికర వడ్డీ మార్జిన్ల పరిమితులు వాటి లాభాలను కొంతమేర ఆపాయి. ఆవిష్కరణాత్మక కంపెనీల లాభాలపై దృష్టి సారించడం, పెట్టుబడిదారులకు ఆసక్తికర అవకాశాలను ఇస్తుంది.

, ఈ రకమైన ఆర్థిక విధానాలు, మార్కెట్ లో భరోసా కలిగించే వాతావరణాన్ని ఏర్పరుస్తాయి.

గ్లోబల్ పరిస్థితులు మరియు అంతర్జాతీయ రేటు నిర్ణయాలు, ముఖ్యంగా యుఎస్ ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, స్థానిక మార్కెట్ ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి.

సమీప కాలంలో, ఎక్స్పోర్ట్, కరెంట్ అకౌంట్ లో వ్యత్యాసం, మరియు అంతర్జాతీయ వాణిజ్య ఒత్తిడి వంటి అంశాలు కూడా సూచికలపై ప్రభావం చూపవచ్చు. పెట్టుబడిదారులు దీర్ఘకాల దృష్టితో పరిశీలించవలసిన అవసరం ఉంది.

## మాస్టర్‌స్ట్రోక్ ప్రచారంతో ఆశయాల సాధనకు నూతన మార్గం



ముంబైలో ప్రారంభమైన బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త మాస్టర్‌స్ట్రోక్ ప్రచారంలో గ్లోబల్ బ్రాండ్ అంబాసడర్ సచిన్ టెండుల్కర్ పాల్గొని, వ్యక్తిగత జీవితంలోని ప్రధాన లక్ష్యాలను చేరుకునేందుకు సరైన ఆర్థిక భాగస్వామిని ఎంచుకోవడం ఎంత ముఖ్యమో హృదయాన్ని హత్తుకునే కథనాల ద్వారా చూపించారు. గృహ రుణం, కార్ రుణం, బీఓబీ డిజి ఉద్యం ద్వారా ఎంఎస్‌ఎంఈ రుణం, బీఓబీ మాస్టర్‌స్ట్రోక్ లైట్ సేవింగ్స్ ఖాతా వంటి నాలుగు ప్రధాన ఉత్పత్తులపై దృష్టి సారించిన ఈ ప్రచారం, బ్యాంక్ యొక్క రిటైలైజేషన్ వ్యూహంలో అనుసంధానమై దేశవ్యాప్తంగా మరింత మంది వినియోగదారులను చేరుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ముంబయిలో విడుదలైన ఎవాల్ అండ్ యువర్ మాస్టర్‌స్ట్రోక్ టీజర్‌కు ప్రభావవంతమైన స్పందన లభించగా, పలు ప్రముఖ ప్రభావశీలులు ఇందులో భాగమయ్యారు. టెలివిజన్, ముద్రణ, సామాజిక మాధ్యమాలు, రేడియో, అవుట్‌డోర్, సినిమా వంటి అన్ని వేదికల్లో బహుభాషల్లో అమలవుతున్న ఈ ప్రచారం, ప్రతి వ్యక్తి కలలను నెరవేర్చడంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నిజమైన మాస్టర్‌స్ట్రోక్ భాగస్వామిగా నిలుస్తుందనే సందేశాన్ని బలంగా చేరవ చేస్తుంది.

## శక్తివంతమైన పి4ఎక్స్-వాచ్5తో రియల్‌మీ కొత్త సంచలనం




భారత యువత కోసం రియల్‌మీ పరిచయం చేసిన పి4ఎక్స్ స్మార్ట్‌ఫోన్ మరియు వాచ్ 5 స్మార్ట్‌వాచ్ అత్యుత్తమ పనితీరు, దీర్ఘకాలిక బ్యాటరీ, శ్రేష్ఠమైన డిస్‌ప్లే, ఆధునిక ఏఐ సామర్థ్యాలు, అలాగే మెరుగైన ఆరోగ్య-ఫిట్‌నెస్ పర్యవేక్షణ వంటి ప్రత్యేకతలతో ఆకట్టుకుంటున్నాయి. డైమెన్సిటీ 7400 అల్ట్రా 5జీ చిప్‌సెట్, 7000ఎంఏహెచ్ టైటాన్ బ్యాటరీ, 144హెర్ట్జ్ సెన్సిటివ్ డిస్‌ప్లే, ప్రీమియం డిజైన్, 4కే వీడియో సామర్థ్యంతో పి4ఎక్స్ తన విభాగంలోనే అత్యుత్తమ శక్తిని అందిస్తూ గేమింగ్ నుండి మల్టీటాస్కింగ్ వరకు యువత అవసరాలను తీర్చుతుంది. ఇదే సమయంలో, స్టైల్‌తో తయారైన వాచ్ 5 1.97 అంగుళాల అమోలెడ్ తెర, స్వతంత్ర జీపీఎస్, 108 క్రీడా విధానాలు, సుదీర్ఘ బ్యాటరీ జీవితం, హెచ్‌డి కాలింగ్, ఆరోగ్య ట్రాకింగ్ వంటి అంశాలతో రోజువారీ జీవనశైలిని మరింత మెరుగుపరుస్తుంది. డిసెంబర్ 10న ప్రారంభమయ్యే మొదటి విక్రయాల్లో ఆకర్షణీయ ఆఫర్లతో ఈ రెండు పరికరాలు అందుబాటులోకి రానుండగా, రియల్‌మీ భారత వినియోగదారుల కోసం శక్తి, శైలి, విశ్వసనీయత కలిసి ఉన్న నూతన సాంకేతిక అనుభవాన్ని అందిస్తోంది.

## కృత్రిమ మేధతో సురక్షిత స్మార్ట్ సమాన భారత నిర్మాణం




సామ్‌సంగ్-ఐఐటీ ఢిల్లీ సంయుక్తంగా నిర్వహించిన సాల్వ్ ఫర్ టుమారో 2025లో దేశం నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు కృత్రిమ మేధ ఆధారిత సామాజిక పరిష్కారాలను రూపొందించి ప్రజా భద్రత, అత్యవసర ప్రతిస్పందన, దృష్టి లోపం ఉన్నవారికి సులభతరం వంటి రంగాల్లో కొత్త ఆవిష్కరణలను ప్రదర్శించారు. సరిహద్దు గస్తీ కోసం డ్రోన్ పర్యవేక్షణ, మహిళల భద్రత కోసం తక్షణ హెచ్చరిక వ్యవస్థ, శక్తి మీటర్ సూచన వ్యవస్థలు, దృష్టి లేనివారికి మార్గదర్శక కళ్లజోడు వంటి విభిన్న ఆలోచనలకు అనేక బృందాలు గుర్తింపు పొందగా, బెంగళూరుకు చెందిన పర్సీవియా బృందం తయారు చేసిన కృత్రిమ మేధ కళ్లజోడు ప్రధాన విజేతగా నిలిచింది. దేశవ్యాప్త ఇతర కేటగిరీలలో క్రీడా శిక్షణ వేదికలు, మాట స్పష్టత పరికరాలు, పర్యావరణ అవగాహన అనువర్తనాలు కూడా పురస్కారాలు దక్కించుకున్నాయి. ఐఐటీ ఢిల్లీలో సంయోజన సహాయం, ఆవిష్కర్త పురస్కారాలు, మార్గదర్శక శిక్షణ వంటి సహాయంతో ఈ వేదిక లక్షలాది మంది యువతను సామాజిక మార్పుకర్తలుగా తీర్చిదిద్దుతోంది.

## నేచురల్స్ ఐస్‌క్రీం విజాగ్‌లో తొలి రుచుల వేడుక




విశాఖపట్నంలో నేచురల్స్ ఐస్‌క్రీం మొదటి కేంద్రం ప్రారంభంతో ఆంధ్రప్రదేశ్‌లో బ్రాండ్ ప్రవేశించగా, నగరవాసుల నుండి లభించిన ఉత్సాహభరిత స్పందన ఈ రుచుల కోసం వారు ఎంతగా ఎదురుచూశారో తెలియజేసింది. సహజ పదార్థాలతో తయారయ్యే ఫల ఐస్‌క్రీంలతో దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందిన నేచురల్స్ సీతాఫల్, తేనే కొబ్బరి, చీకూ, మల్లె వంటి ఎంతో ప్రేమించబడిన రుచులు ప్రారంభ వారం నుంచే విజాగ్ ప్రజల ప్రియమైనవిగా మారాయి. ఇంతకాలం ముంబై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల నుండి తెప్పించుకునే పరంపర ముగిసి, ఇప్పుడు రుచిని నగరమే పొందుతున్న ఆనందంలో ఈ కేంద్రం వేగంగా ప్రముఖ స్థలంగా మారింది. నేచురల్స్ సహజ రుచులను మరిన్ని నగరాలకు తీసుకువెళ్లాలనే లక్ష్యంలో విజాగ్ ప్రారంభం కీలకంగా నిలిచిందని సంస్థ ప్రతినిధులు స్పందించారు.

## పరివర్తన్‌తో ఆదిలాబాద్ పాఠశాలల అభ్యాస వాతావరణాల అభివృద్ధి

HDFC BANK
PARIVARTAN
A step towards sustainable progress

సామాజిక బాధ్యత పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆదిలాబాద్ జిల్లా విద్యారంగో, మహాలక్ష్మివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో తరగతి గదులు, ఐటీ సౌకర్యాలు, ప్రయోగశాలలు, ఆట స్థలాలు, పారిశుద్ధ్య యూనిట్లు, తాగునీటి ఏర్పాట్లు వంటి మౌలిక సదుపాయాల సమగ్ర పునర్నిర్మాణాలను నిధుల సమకూర్చి శంకుస్థాపన చేస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ప్రజాప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమం ద్వారా లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సహాయంతో పనుల పర్యవేక్షణ జరుగుతుండటి జిల్లా చదువుతున్న ఎనిమిదొందలపైగా విద్యార్థులు మరియు భవిష్యత్తులో చేరే మరింత మంది పిల్లలకు సురక్షితమైన, సమన్వయతమైన అభ్యాస వాతావరణం లభించనుండగా, విద్యను ప్రోత్సహించే పరివర్తన్ దృక్పథంలో ఈ చర్య బ్యాంక్ చేపట్టిన స్మారకవిలు, స్మార్ట్ పాఠశాలలు, సముదాయ గ్రంథాలయాల స్థాపన వంటి కృషితో పాటు గ్రామీణాభివృద్ధి, నైపుణ్య శిక్షణ, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ఆర్థిక అక్షరాస్యత రంగాల్లో కూడా కోట్లాది జీవితాలపై ప్రభావం చూపిస్తోంది.

## మహీంద్రా నవంబర్ ట్రాక్టర్ విక్రయాల్లో శక్తివంతమైన వృద్ధి



మహీంద్రా ఫార్మ్ ఎక్విప్మెంట్ విభాగం నవంబర్ 2025లో దేశీయంగా నలభై రెండువేలపైగా ట్రాక్టర్లను విక్రయించి గతేడాదితో పోలిస్తే ముప్పై మూడుశాతం వృద్ధి సాధించగా, ఎగుమతులు సహా మొత్తం విక్రయాలు కూడా గణనీయంగా పెరిగి రైతుల సానుకూల భావన, ఖరీఫ్ ఆర్థిక దిగుబడి, రబీ విత్తనాల విస్తరణ, ప్రభుత్వం తీసుకున్న ప్రోత్సాహక చర్యలు వంటి అంశాలు డిమాండ్ పెరుగుదలకు దోహదపడ్డాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎగుమతుల్లో కూడా వృద్ధి నమోదవడంతో మహీంద్రా వ్యవసాయ యంత్రాంగ రంగంలో తన నాయకత్వ స్థానాన్ని మరింత బలపరుచుకుంది.

## అమెజాన్ హాలిడే ఆటల జాబితా పెద్ద డీల్స్



బెంగళూరు, డిసెంబర్ 2025: అమెజాన్ ఇండియా 2025 హాలిడే ఆటల జాబితాను ప్రకటిస్తూ, వినియోగదారులకు ఏదాది చివరి ప్రత్యేక ఆఫర్లు అందిస్తోంది. 10 లక్షల కంటే ఎక్కువ ఆటలలో 10,000 ప్రత్యేక ఆఫర్లు లభ్యమవుతున్నాయి. ఇందులో క్రియేటివ్ బిల్డింగ్ సెట్ల నుండి బోర్డ్ గేమ్స్, పార్టీ ప్రాప్స్, డెకార్ మరియు ఇతర పర్యాయాలు ఉన్నాయి. ప్రైమ్ సభ్యులకు అదనపు లాభంగా అదే రోజు లేదా తదుపరి రోజు డెలివరీ, కొత్త లాంచ్‌లు మరియు పరిమిత ఎడిషన్ సేకరణలకు ప్రత్యేక ప్రాప్తి కూడా లభిస్తుంది.

ఆటలు మరియు విద్యా సంబంధిత ఉత్పత్తులపై 50–60% వరకు తగ్గింపు అందుబాటులో ఉంది. చిన్నారుల కోసం ఆర్‌సి కార్లు, బైసికిళ్లు, ట్రైసికిళ్లు, ఎడ్యుకేషనల్ లాప్‌టాప్‌లు, స్టెమ్ కిట్లు, ఆర్ట్స్ ఎన్ క్రాఫ్ట్ వంటి వస్తువులు ప్రత్యేక ఆఫర్లలో ఉన్నాయి. ఈ ఆటలు చిన్నారుల క్రియాశీలత, సమస్యల పరిష్కారం మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి.

బేబీ మరియు టోడ్లర్ ఫేవరెట్స్, గేమ్స్, బొమ్మలు, ఎంటర్‌టైన్మెంట్ ఉత్పత్తులపై 65–75% వరకు తగ్గింపులు లభిస్తున్నాయి. టాయ్‌బుడ్డీ పియానో, డిజిటల్ కెమెరా, బర్డీ డ్రీమ్స్, మోనోపోలీ బోర్డ్ గేమ్ వంటి ప్రసిద్ధ ఉత్పత్తులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డుల ద్వారా 10% తక్షణ రాయితీ, అదనపు క్యాష్‌బ్యాక్, ప్రైమ్ గోల్డ్ లాభాలు కూడా అందుబాటులో ఉన్నాయి, కాబట్టి సెలవుల సీజన్‌లో వినియోగదారులు సౌకర్యవంతంగా కొనుగోలు చేయవచ్చు.

## ఇసుజు వింటర్ కేర్ క్యాంప్: దేశవ్యాప్తంగా సేవలు




ఇసుజు మోటార్స్ ఇండియా 2025 డిసెంబర్ 8 నుంచి 13 వరకు దేశవ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్' నిర్వహిస్తోంది. ఈ క్యాంప్‌లో డి-మాక్స్ పికప్‌లు మరియు ఎస్‌యూవీ మోడల్స్ కోసం కస్టమర్లు ప్రత్యేక సర్వీస్ మరియు మరమ్మత్తుల లాభాలను పొందవచ్చు. ఈ క్యాంప్ ద్వారా 37-పాయింట్ సమగ్ర తనిఖీ, లేబర్, పార్ట్స్, ల్యూబ్స్ %ం% పైగా ప్రత్యేక డిస్కౌంట్లు, రీటెయిల్ ఆర్‌ఎస్‌ఏ, ప్రోకేర్, ఇడబ్ల్యూ ఆఫర్లు మరియు బిఎస్‌ఐబి వాహనాలకు ఉచిత 'రీజెన్' సేవలు అందుబాటులో ఉంటాయి.

కస్టమర్లు ఈ క్యాంప్‌లో తమ వాహనాల కోసం నిపుణులచే ముందస్తు తనిఖీలు, మరమ్మత్తులు మరియు సీజనల్ సేవలను పొందవచ్చు. క్యాంప్‌లోని అన్ని ఆఫర్లు మరియు డిస్కౌంట్లు ఇసుజు ఆథరైజ్డ్ డీలర్ సర్వీస్ సెంటర్‌లలో మాత్రమే లభిస్తాయి. ఈ కార్యక్రమం కస్టమర్లకు సురక్షిత, సమస్యలేని డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది.

వింటర్ క్యాంప్ అన్ని ప్రధాన నగరాల్లో, ఉదాహరణకు అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, పుణే, కొల్కతా, విశాఖపట్నం, లక్నో, జైపూర్, కోయంబత్తూరు, త్రిస్సూర్, తదితర ఇసుజు ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్లలో నిర్వహించబడుతుంది. కస్టమర్లు ఈ సెంటర్లను సందర్శించి ప్రత్యేక ఆఫర్లను ఉపయోగించుకోవచ్చు.

క్యాంప్‌లో భాగంగా కస్టమర్ల వాహనాలను పూర్తి స్థాయిలో తనిఖీ చేసి, చిన్న సమస్యలే అయినా ముందస్తు గుర్తింపు చేసి పరిష్కరించడం జరుగుతుంది. దీని ద్వారా వింటర్ సీజన్‌లో వాహన పనితీరు మెరుగ్గా ఉండటానికి, ఏ రకాల సమస్యలు ఎదురుకాకుండా సురక్షితంగా డ్రైవింగ్ చేయడానికి సహాయం చేస్తుంది. ఇసుజు సర్వీస్ నిపుణులు ప్రతి కస్టమర్ వాహనానికి వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తారు.

అయితే, ఈ క్యాంప్‌లోని ప్రత్యేక ఆఫర్లు, డిస్కౌంట్లు కొన్ని షరతులకూను అన్వయించబడతాయి. ఉదాహరణకు, వాహనాలకు మాత్రమే ఉచిత 'రీజెన్' అందుతుంది, ప్రోకేర్ మరియు ఇడబ్ల్యూ ఆఫర్లు 2025 అక్టోబర్ 1 తర్వాత కొనుగోలు చేసిన కొంతమంది మోడల్స్‌కు మాత్రమే వర్తిస్తాయి. కస్టమర్లు ఈ షరతులను ముందుగానే తెలుసుకోవడం ద్వారా అత్యంత ప్రయోజనవంతమైన సర్వీస్ అనుభవాన్ని పొందగలుగుతారు.

## షావోమీ రెడ్మీ 15సి 5జీ విడుదల: ముఖ్య ఫీచర్లు




షావోమీ ఇండియా తాజాగా రెడ్మీ 15 సి 5జీ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఈ ఫోన్ పని మరియు వినోదానికి అనువుగా రూపొందించబడింది. 17.53 సెం.మీ. పెద్ద, ఇమ్మర్సివ్ డిస్‌ప్లేతో వినియోగదారులకు మృదువైన వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. ఫోన్‌లో రిఫైన్ చేసిన రాయల్ డిజైన్, సమతుల్యత కలిగిన గ్రిప్, 3 డి క్వాడ్-కర్వ్డ్ బ్యాక్ ఫీచర్ ఉన్నాయి. రంగులు మూడు విధాలుగా లభిస్తాయి: మూన్‌లైట్ బ్లూ, డస్క్ పర్పుల్ మరియు మిడ్‌నైట్ బ్లాక్, ఇందులో డ్యూయల్-కలర్ మాగ్నెటిక్ ఇంక్ ప్రాసెస్ ప్రత్యేకత.

ఫోన్‌లో 50ఎంపీ ఏఐ డ్యూయల్ కెమెరా ఉంది, దీని ద్వారా ఇండోర్, తక్కువ-కాంతి పరిస్థితుల్లోనూ స్పష్టమైన ఫోటోలు తీసుకోవచ్చు. 6000ఎంఏహెచ్ పెద్ద బ్యాటరీ దీర్ఘకాలిక వినియోగానికి సరిపోతుంది, 23 గంటల వీడియో ప్లేబ్యాక్ మరియు 106.9 గంటల సంగీతం కోసం మద్దతు ఇస్తుంది. 33వాట్స్ ఛార్జింగ్ 28 నిమిషాల్లో 50% చార్జ్‌ను అందిస్తుంది. అదనంగా, 10వా రివర్స్ ఛార్జింగ్ ప్రయాణ సమయంలో సౌలభ్యాన్ని ఇస్తుంది. ప్రముఖ ప్రాసెసర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఆక్టా కోర్ తో ఫోన్ 16జిబి ర్యామ్ మరియు 1 టిబి స్టోరేజ్ మద్దతుతో మృదువైన మల్టీటాస్కింగ్‌ను అందిస్తుంది. షావోమీ హైపర్ ఓఎస్2 ద్వారా ఇంటర్‌కనెక్టివిటీ, కాల్ సింక్, షేర్డ్ క్లిప్‌బోర్డ్ వంటి స్మార్ట్ ఫీచర్లు పొందుపరిచారు. IP64 దుమ్ము మరియు నీటి నిరోధకత, 200% వాల్యూమ్ బూస్ట్ తో స్పష్టమైన ఆడియో అనుభవాన్ని ఇస్తుంది. రెడ్మీ 15 సి 5జీ మూడు వేరియంట్లలో లభిస్తుంది: 4జిబి+128జిబి ₹12,499, 6జిబి+128జిబి ₹13,999, 8జిబి+128జిబి ₹15,499.

## మారుతి సుజుకీతో భారతదేశం ఎలక్ట్రిక్ విధానం




13 ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు మరియు అగ్రిగేటర్లు తో సహకార ఒప్పందాలపై సంతకాలు చేయడం గురించి మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ (మారుతి సుజుకీ) ప్రకటించారు. ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, శ్రీ హిసాషి టకెఉచి, మేనేజింగ్ డైరెక్టర్ %ం% సిఇఒ, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్ ఇలా అన్నారు, "శాశ్వతమైన నమ్మకాన్ని రూపొందించడానికి మా కస్టమర్లకు ఆనందకరమైన యాజమాన్య అనుభవం అందించడానికి మారుతి సుజుకీలో మేము కృషి చేస్తున్నాము. ఈవీ ఛార్జింగ్ ఈవీ స్వీకరణ మరియు కస్టమర్ కు ఆత్మవిశ్వాసం పెంచడానికి పూర్తి సంసిద్ధతతో మేము ఎలక్ట్రిక్ ప్రయాణానికి ప్రవేశించిన సందర్భంగా నేడు మేము ఒక చారిత్రక చర్య తీసుకుంటున్నాము. మా సేల్స్ మరియు సర్వీస్ నెట్ వర్క్ లో 2,000 మారుతి సుజుకీ ప్రత్యేకమైన ఛార్జింగ్ పాయింట్లు దృఢమైన నెట్ వర్క్ ను మేము స్థాపించాము. ఇవి 1,100 పట్టణాల కంటే ఎక్కువగా ఉన్నాయి విస్తరించాయి. దేశంలో విస్తృతమైన మౌలిక ఛార్జీలు అందజేయడానికి 13 ఛార్జ్ పాయింట్ ఆపరేటర్లు తో కూడా మేము అనుసంధానం చెందాము. సుజుకీ యొక్క అంతర్జాతీయ కలతో, మేము బహుళ ఈవీలు పరిచయం చేయడానికి ప్రణాళిక చేసాము, మరియు దీని మద్దతు అభివృద్ధికి, 2030 నాటికి భారతదేశవ్యాప్తంగా 1 లక్షకు పైగా ఛార్జింగ్ పాయింట్ల నెటవర్క్‌ను ప్రారంభించడమే మా లక్ష్యంగా పెట్టుకున్నాము." దృఢమైన ఈవీ ఇకోసిస్టం చూపిస్తూ, శ్రీ. పార్థో బెనర్జీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మార్కెటింగ్ %ం% సేల్స్, మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, ఇలా అన్నారు, "భారతదేశంలో ఎలక్ట్రిక్ గా ఇవ్వడానికి ఒక కొత్త యుగం నేడు. మీ చెంత ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయం గురించి ఉన్న కీలకమైన విచారాలను పరిష్కరించే మా సమగ్రమైన కొత్త ప్లాట్‌ఫాం ఫాంతో మారుతి సుజుకీ ఈవీ ఆనంద సిద్ధంగా ఉందని ప్రకటించడానికి నేను ఎంతో చెబుతున్నాను. భారతదేశం అతి పెద్ద డీలర్ నెట్ వర్క్ మరియు మా ఛార్జింగ్ భాగస్వామి నెట్ వర్క్ ప్రయోజనాలను ఉపయోగించుకుని, భారతదేశంలో ఉన్న అగ్ర 100 నగరాల్లో ప్రతి 5–10 కిమీ దూరంలో ఈవీ ఛార్జింగ్ పాయింట్లు ఉన్నాయి నిర్ధారిస్తున్నాము. మా కాబోయే ఈవీ కస్టమర్ల కోసం దేశవ్యాప్తంగా డ్రైవింగ్ స్వాతంత్ర్యానికి వీలు కల్పించడానికి కీలకమైన జాతీయ జాబితాలో క్రమం తప్పకుండా నెలకొని ఉంటుంది ఉన్నాయి. మనశ్శాంతిని మరింత పెంచడానికి, మా కస్టమర్ల ప్రతి అవసరాన్ని నెరవేర్చడానికి 1.5 లక్షల శక్తివంతమైన ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఈవీ సిబ్బందిని మేము నియామకం చేసాము. దేశంలో ప్రతి ప్రాంతంలో ఈవీ యాజమాన్యాన్ని కూడా మద్దతు ఇవ్వడానికి ఆఫ్టర్-సేల్స్ అవసరాలను నెరవేర్చడానికి 1100 నగరాల్లో 1500కి ఈవీ-రెడీ సర్వీస్ వర్క్ షాపులు మేము ప్రారంభించాము."

"కేవలం మాటల్లోనే కాకుండా, మారుతి సుజుకీ ఈవీ సమగ్రమైన ఈవీనెట్ వర్క్ యొక్క వాస్తవిక ప్రపంచం ప్రదర్శించే 'ఇ డ్రైవ్ 'ని ప్రారంభించడం ద్వారా మేము ఈ ప్లాట్ ఫాం యొక్క వైవిధ్యాన్ని కూడా చూపిస్తున్నాము. 'ఇ డ్రైవ్‌తో' మేము యూజర్ల ఆత్మవిశ్వాసం పెంచి వేగంగా ఈవీ ని ఉపయోగించడం ద్వారా లక్ష్యాన్ని కలిగి ఉంది. నెట్ జీరో కోసం దేశపు సుస్థిరతా లక్ష్యాల కోసం పని చేస్తున్నాము," అని శ్రీ బెనర్జీ అన్నారు. మారుతి సుజుకీ వారి 'ఈవీ ఛార్జింగ్ మొబైల్ యాప్ భాగస్వామిచే నిర్వహించబడే ఛార్జింగ్ పాయింట్లు నుండి సమగ్రంగా ఈవీ ఛార్జింగ్ పాయింట్లను వినియోగించుకునేందుకు ఒకే ప్లాట్ ఫాంపై మారుతి సుజుకీ వారి సొంత ఈవీ ఛార్జింగ్ నెట్ వర్క్ ను వినియోగించుకునేందుకు వీలు కల్పిస్తుంది. ఇది ఈవీ ఛార్జింగ్ కోసం ఏకరీతిగా కస్టమర్ ప్రయాణాన్ని మరియు యూపీఐ ద్వారా లేదా రీఛార్జ్ పే మద్దతు చేసే ప్రత్యేకమైన మారుతి సుజుకీ మనీ ద్వారా చెల్లింపులను అందిస్తుంది.

## మిస్టల్ హైడ్రేషన్ లిప్‌స్టిక్‌తో శీతాకాల సౌందర్యానికి నూతన అర్థం




వెస్టేజ్ తన ప్రీమియం మిస్టల్ ఆఫ్ వీటాన్ బ్రాండ్ కింద ఆరు ఆకర్షణీయ రంగుల్లో హైడ్రేటింగ్ లిప్‌స్టిక్ శ్రేణిని ఆవిష్కరించి శీతాకాలంలో పెదవులకు పోషకత్వం, లోతైన తేమ, గాఢమైన రంగు అందించే కొత్త ప్రమాణాన్ని స్థాపించింది. షియా బట్టర్, విటమిన్-ఈ, ఏడురకు సహజ తైలాల సమ్మిళిత ఫార్ములాతో రూపొందిన ఈ లిప్‌స్టిక్ శ్రేణి చలికాలాన్ని ఆత్మవిశ్వాసంగా స్వాగతించే మహిళలకు సౌలభ్యం, సౌందర్యం, వ్యక్తిత్వాన్ని ఒకే సమయం లో అందిస్తుందటి వేగన్, పారాబెన్-రహిత, క్రూరత-రహిత విధానంలో రూపొందిన ఈ ఉత్పత్తులు సాలేస్ నుండి స్కార్లెట్, ఇన్‌ఫెర్నో, ప్లమ్ మిస్ట్, సన్‌సెట్, డ్యూన్ వరకు ప్రతి మహిళ భావవ్యక్తీకరణకు అనుగుణంగా ఉండే రంగులతో శీతాకాల సంరక్షణను మరింత ప్రత్యేకంగా మార్చుతూ, దేశవ్యాప్తంగా లభ్యమవుతూ స్వీయ సంరక్షణను జరుపుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

## భారతదేశంలో 265 మిలియన్ల సైబర్ దాడులు



ఇండియాలో 2024 అక్టోబర్ నుండి 2025 సెప్టెంబర్ వరకు సీక్రైట్ ల్యాబ్స్ 8 మిలియన్లకు పైగా ఎండ్‌పాయింట్లను పరిశీలించి 265.52 మిలియన్ల సైబర్ దాడులను గుర్తించింది. ట్రోజాన్లు, ఫైల్ ఇన్ఫెక్టర్లు అత్యధికంగా 70% దాడులను రూపొందించగా, క్రిప్టో జాకింగ్, ర్యాన్సమ్‌వేర్, నెట్‌వర్క్ ఎక్స్‌ప్లాయిట్లు కూడా పెద్ద సంఖ్యలో నమోదయ్యాయి. మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలు, ముంబై, న్యూ ఢిల్లీ, కోల్‌కతా నగరాలు అత్యధికంగా లక్ష్యంగా మారాయి. విద్య, ఆరోగ్య, తయారీ రంగాలు మొత్తం దాడులలో 47% కంటే ఎక్కువగా భాగస్వామ్యం చేశాయి. సీక్రైట్ ఇండియా సైబర్ బెదిరింపు నివేదిక 2026 ఈ పరిస్థితులను వివరించి, ర్యాన్సమ్‌వేర్ రికవరీ సేవ మరియు డిజిటల్ రిస్క్ ప్రొటెక్షన్ సర్వీసులు వంటి అత్యాధునిక రక్షణ పరిష్కారాలను ప్రారంభించింది. ఆర్‌ఆర్‌ఎస్ డిజిటల్ ఫోరెన్సిక్ రికవరీ ద్వారా ఎన్‌క్రిప్టెడ్ ఫైళ్లు భద్రంగా, వేగంగా పునరుద్ధరించగా, డీఆర్‌పీఎస్ వల్లతి బాహ్య డిజిటల్ బెదిరింపులను గుర్తించి, పర్యవేక్షించి, నివారిస్తుంది. ఈ రక్షణ పరిష్కారాలు భారత సంస్థలకు సైబర్ అస్తులను, డేటా, బ్రాండ్ నమ్మకాన్ని కాపాడేలా, ఆపరేషనల్ రెసిలియెన్స్ పెంచేలా రూపొందించబడ్డాయి. సీక్రైట్ 30,000కు సంస్థలకు 70కి దేశాల్లో విశ్వసనీయమైన సైబర్ రక్షణతో సేవలందిస్తుంది.

## యువతను ఇ-వేస్ట్ గురించి అవగాహన పెంచే గోద్రేజ్ ప్రోత్సాహం



గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ ఉపకరణాలు విభాగం, తన "ఇండియా ఫ్లిప్స్ ఇ-వేస్ట్" కార్యక్రమం కింద, విద్యార్థుల నుండి పెద్దల వరకు ఇ-వేస్ట్ సమస్యపై అవగాహన పెంచడానికి "మనం తినే, కాని తినకూడని ఇ-వేస్ట్" అనే ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ అభియానం దుర్వినియోగం అయిన ఇ-వేస్ట్ ఎలా మట్టిలో, నీటిలో కలిసిపోగా మన ఆహారంలోకి చేరుతుందో చిత్రీకరణ ద్వారా చూపిస్తుంది. సైకిల్ చేసిన పరికరాల భాగాలనుంచి రూపొందించిన 3 డి మోడల్స్, 'టాక్సిక్ టాకోస్' మరియు 'సర్క్యూట్ బోర్డ్ కేక్' వంటి విజువల్ ద్వారా విద్యార్థులు ఇ-వేస్ట్ యొక్క ప్రమాదాన్ని సులభంగా అర్థం చేసుకుంటారు.

భారత్‌లో ఆర్థిక సంవత్సరం 24-25లో 1.3 మిలియన్ల మెట్రిక్ టన్నుల ఇ-వేస్ట్ ఉత్పత్తి అయ్యిందటి గ్లోబల్‌గా 2030 నాటికి 82 మిలియన్ల టన్నులకి చేరనుంది. గోద్రేజ్ ఇప్పటికే 1 లక్ష టన్నుల ఇ-వేస్ట్ సేకరణ, రీసైక్లింగ్ చేసి, 5 లక్షల మందికి అవగాహన కల్పించింది. 200 కంటే ఎక్కువ పాఠశాలల్లో వర్క్‌షాపులు, సోషల్ మీడియా వీడియోలు, డిజిటల్ ప్రచారాల ద్వారా యువతలో సరైన ఇ-వేస్ట్ వాడకపు ప్రవర్తనలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది, భవిష్యత్తులో ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన పర్యావరణానికి దోహదం చేస్తుంది.

## క్యాప్‌జెమినీ-యునిసెఫ్ యువతకు గ్రీన్ కెరీర్ గైడెన్స్

Capgemini

క్యాప్ జెమినీ, యునిసెఫ్ తో కలిసి బ్రెజిల్‌లోని యువతకు గ్రీన్ స్కిల్స్ మరియు స్థానిక సుస్థిర కెరీర్లలో మార్గనిర్దేశం అందించే ఏజెన్సీ ఏఐ సొల్యూషన్‌ను అభివృద్ధి చేసింది. ఈ కొత్త టూల్ 24/7 వ్యక్తిగతీకృత కెరీర్ సహాయం అందిస్తూ, సంభాషణాత్మక విధానం ద్వారా లేదా క్లిష్టమైన సమస్యల ద్వారా యువతను వారి నైపుణ్యాలు, ఆసక్తులు మరియు లక్ష్యాల ఆధారంగా సరైన గ్రీన్ ఉద్యోగాలు, శిక్షణ అవకాశాలతో అనుసంధానిస్తుంది. ఈ పరిష్కారం క్యాప్‌జెమినీ యొక్క గ్లోబల్ డేటా సైన్స్ ఛాలెంజ్ 2025లో అభివృద్ధి చేయబడింది, ఇందులో 40 దేశాల నుంచి 1,500 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. మొదట బ్రెజిల్‌లో అందుబాటులో ఉండే ఈ టూల్, భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి సిద్ధంగా ఉంది. యునిసెఫ్ గ్రీన్ రైజింగ్ ఇనిషియేటివ్ ని మద్దతు ఇచ్చే ఈ సొల్యూషన్ ద్వారా యువతకు పర్యావరణపరమైన ప్రతికూల ప్రభావాలను తగ్గిస్తూ, గ్రీన్ ఎకానమీ అవకాశాలను అందించేలా మార్గదర్శనం చేయబడుతుంది.

## ఇండియాలో క్రిప్టో: పోరుగుబడి పెట్టుబడులలో దీర్ఘకాల ధోరణి

CoinDCX

కాయిన్ డీసీఎక్స్ 2025 వార్షిక నివేదిక ప్రకారం, భారతీయ పెట్టుబడిదారులు క్రిప్టోను కేవలం బిట్‌కాయిన్‌లో పరిమితం చేయక, 5 టోకెన్ల సగటుతో విభిన్న గుంపులుగా వివిధ పథకాల్లో పెట్టుబడి చేయడం ప్రారంభించారు. పార-1 టోకెన్లు 43.3%, బిట్‌కాయిన్ 26.5%, మెమ్-టోకెన్లు 11.8%తో భారత క్రిప్టో పోర్ట్‌ఫోలియోలో ప్రాధాన్యం పొందాయి. డీఫై, ఏఐ-ట్రెండ్ టోకెన్లు, పార-2 స్కేలింగ్ ప్లేలు కూడా పెట్టుబడిదారుల దృష్టిలోకి వచ్చాయి. 2025లో టియర్-2, టియర్-3 నగరాలు 66% ఎక్కువ పెట్టుబడులు ప్రదర్శించగా, లక్నో, పుణే, జైపూర్ వంటి నగరాలు క్రిప్టో వృద్ధిలో కీలక కేంద్రాలుగా మారాయి. మహిళా పెట్టుబడిదారులు రెట్టింపు అయ్యి, కోల్‌కతా, పుణే, భువనేశ్వర్ వంటి నగరాలు ఈ వృద్ధిని నేతృత్వం వహించాయి. ప్రామాణికత, నైపుణ్య-ఆధారిత పరిశోధన, మరియు గణనీయమైన నిధి ప్రవాహం కారణంగా 2025లో భారత క్రిప్టో మార్కెట్ స్థిరత్వం, దీర్ఘకాల దృష్టి, మరియు వ్యూహాత్మక పెట్టుబడి దిశలో పరిణమించింది. 2026లో ఈ ధోరణం పెట్టుబడుల ధోరణి మరింత స్థిరమైన, పరిశోధన ఆధారిత, సంస్థాగతంగా మద్దతు ఉన్న దశలో ప్రవేశించనుంది.

## మహేష్ బాబు పిట్టల డబ్ల్యూటీఐటీసి తెలంగాణ కార్యదర్శి నియామకం



హైదరాబాదులో 5 డిసెంబర్ 2025న ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటీఐటీసి) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మహేష్ బాబు పిట్టల నియామకాన్ని అధికారికంగా ప్రకటించింది. ఆయన అధికారిక ప్రమాణ స్వీకారం డబ్ల్యూటీఐటీసి 2025 లో దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరగనుంది. మహేష్ బాబు పిట్టల ఒక గౌరవనీయమైన విద్యావేత్త, సాఫ్ట్ గ్లోబల్ స్కూల్ మరియు హైదరాబాదులోని అనేక విద్యాసంస్థల చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఒక దశాబ్దం పైగా విద్యా రంగంలో అనుభవం కలిగిన ఆయన, ప్రీస్కూల్ నుండి ఉన్నత పాఠశాల వరకు విద్యాసంస్థలను సమర్థవంతంగా నడిపి, విద్యా ప్రమాణాలను పెంపొందించారు. అంతకుముందు, ఆయన 12 సంవత్సరాల అంతర్జాతీయ సాంకేతిక రంగ అనుభవం కలిగి, యూఎస్, యూరోప్ మరియు ఏపాక్‌లో క్లయింట్లతో పని చేశారు. సాంకేతిక, విద్యా నిర్వహణ మరియు వ్యూహాత్మక నాయకత్వంలో ఆయన అనుభవం డబ్ల్యూటీఐటీసి యొక్క రాష్ట్ర స్థాయి కార్యకలాపాలను మరియు విద్యార్థుల, వృత్తిపరుల కోసం సంకల్పాత్మక కార్యక్రమాలను బలోపేతం చేస్తుంది. డబ్ల్యూటీఐటీసి చైర్మన్ సందీప్ కుమార్ మక్తాలా మాట్లాడుతూ, ఆయన గ్లోబల్ ఐటీ అనుభవం మరియు విద్యా రంగంలో నాయకత్వాన్ని కలిగిన ఆయన తెలంగాణలో డబ్ల్యూటీఐటీసి కార్యకలాపాలను విస్తరించనాని, విద్యార్థులు, సమాజానికి సంపద్వాన్ని పెంపొందిస్తారని తెలిపారు. మహేష్ బాబు పిట్టల మాట్లాడుతూ, తెలంగాణ సాంకేతికత మరియు కొత్త తములకు కేంద్రంగా ఉన్న రాష్ట్రమని, డబ్ల్యూటీఐటీసి మిషన్ కోసం తన కృషి అందిస్తానని, దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో ప్రమాణ స్వీకారం చేసేందుకు గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ నియామకం 31 డిసెంబర్ 2027 వరకు చెల్లుబాటు అవుతుంది.

## సామ్‌సంగ్ సిఇఎస్ 2026 లో డీఎక్స్ విజన్ ప్రకటిస్తుంది

డిసెంబర్ 5, 2025న ప్రకటించినట్లుగా, సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ సిఇఎస్ 2026 ముందు, జనవరి 5, 2026న "ది ఫస్ట్ లుక్" ఈవెంట్‌లో తన డీఎక్స్ (డివైస్ ఎక్స్‌పీరియెన్స్) విభాగానికి సంబంధించిన 2026 విజన్‌ను వెల్లడించనుంది. ఈ ఈవెంట్ లాస్ వెగాస్‌లోని విన్ లాటూర్ బాల్‌రూమ్‌లో సాయంత్రం 7:00 పిఎస్టి [జనవరి 6 ఉదయం 8:30 భారత కాలమాన] ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో టిఎం రో, డీఎక్స్ విభాగం సీఈఓ మరియు హెడ్, ముఖ్య ప్రసంగకర్తగా ఉంటారు. సిస్ యంగ్, విజువల్ డిస్ప్లే వ్యాపారంలో అధ్యక్షుడు, మరియు చెయోల్ కిమ్, డిజిటల్ అప్లయెన్సెస్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, భవిష్యత్తులో వ్యాపార దిశలను పంచుకుంటారు. ఈ ఈవెంట్ సామ్‌సంగ్ న్యూస్ రూమ్, సామ్‌సంగ్ యూట్యూబ్ ఛానల్ మరియు సామ్‌సంగ్ టీవీ ప్లస్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. జనవరి 7 వరకు విన్ లాస్ వెగాస్‌లో సామ్‌సంగ్ ప్రత్యేక ప్రదర్శనలో మరిన్ని ఈవెంట్స్ మరియు ప్రదర్శనలు జరుగుతాయి.

# భారత్ తటస్థంగా ఉండదు



● మేం శాంతికే సపోర్ట్ చేస్తాం ● దౌత్యం ద్వారా ఈ వివాదం ముగించాలి
● భారత్‌కు నిజమైన స్నేహితుడు రష్యా ● ఉక్రెయిన్ యుద్ధంపై ప్రధాని మోదీ స్పందన
సాంకేతికత, కృత్రిమమేధ, అంతరిక్ష రంగాల్లో కలిసి పనిచేస్తామన్న పుతిన్

న్యూఢిల్లీ : రష్యా–ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా లేదని, శాంతివైపు ఉందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. 23వ వార్షిక శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జరిగిన చర్యలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో మోదీ ఈ విషయాన్ని చెప్పారు. కేవలం చర్చలు, దౌత్యం ద్వారా ఈ వివాదం ముగియాలని ఆయన పేర్కొన్నారు. శాంతియుత పరిష్కారానికి భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు.

మరోవైపు భారత్–రష్యా సంబంధాలు విశ్వాసంపై ఆధారపడి ఉన్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తెలిపారు. హైదరాబాద్హౌజ్లో ప్రధాని నరేంద్రమోదీ–పుతిన్ భేటీ అయ్యారు. ఇరు దేశాల ప్రతినిధి బృందాలు సైతం సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ యుద్ధం గురించి మోదీకి పుతిన్ వివరించారు. ఈ సందర్భంగానే శాంతి మాత్రమే సమస్యకు పరిష్కారమని పుతిన్కు మోదీ స్పష్టంచేశారు. అయితే తాము ఉక్రెయిన్తో సంధి ఒప్పందం చేసుకోవాలని యత్నిస్తున్నామని, శాంతి పరిష్కార మార్గాలన్నిటినీ అన్వేషిస్తున్నామని పుతిన్ చెప్పారు. బహుళ ధ్రువ ప్రపంచం కోసం పనిచేస్తామని వివరించారు. సాంకేతికత, కృత్రిమమేధ, అంతరిక్ష రంగాల్లో కలిసి పనిచేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పుతిన్ వెల్లడించారు.

రష్యా–ఉక్రెయిన్ మధ్య గత నాలుగేళ్లుగా యుద్ధం కొనసాగుతూనే ఉంది. దీని రష్యాపై పశ్చిమ దేశాలు అనేక ఆంక్షలు విధించాయి. కానీ చైనా, రష్యాకు అండగా నిలవగా, భారత్ మాత్రం శాంతిని కోరుకుంటోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధం ముగింపునకు శాంతి ఒప్పందాన్ని కుదర్చడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పుతిన్ భారత్ పర్యటనకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

పుతిన్ రాక సందర్భంగా మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యాను భారతదేశానికి 'నిజమైన స్నేహితుడు' అని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ గందరగోళం ఏర్పడిన వేళ, ఇరుదేశాల మధ్య ఉండాల్సిన పరస్పర విశ్వాసం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. "ఉక్రెయిన్తో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి, మేము నిరంతరం మాట్లాడుతూనే ఉన్నాం. మీరు నిజమైన స్నేహితుడిగా, ప్రతి విషయాన్ని మాకు తెలియజేస్తున్నారు. నమ్మకం గొప్ప బలమని నేను నమ్ముతున్నాను. కేవలం శాంతి మార్గంలోనే దేశాల సంక్షేమం ఉంటుంది. మనం కలిసి ఈ ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిద్దాం" అని ప్రధాని మోదీ అన్నారు.

**సరైన దిశలో ప్రపంచం వెళ్లాలి!**

రష్యా అధ్యక్షుడు పుతిన్తో జరిగిన సమావేశంలో మోదీ మాట్లాడుతూ, "కొవిడ్ నుంచి ఇప్పటి వరకు ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. అతి త్వరలో ఈ ప్రపంచం ఆందోళనల నుంచి విముక్తి పొందుతుందని, ప్రపంచం సరైన దిశలో వెళ్తుందని ఆశిస్తున్నాను" అని మోదీ అన్నారు. వ్లాదిమిర్ పుతిన్ మాట్లాడుతూ, "ముందుగా నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్తో జరుగుతున్న యుద్ధం గురించి నేను వివరంగా చెప్తాను. శాంతి ఒప్పందం కోసం అమెరికాతో సహా మరికొందరు భాగస్వాములతో చర్చలు జరుపుతున్నాం. ఈ యుద్ధానికి ఒక పరిష్కారం కనుగొనేందుకు మీరు చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు. వాస్తవానికి ఇక్కడ శాంతి గురించిన పదాలు ముఖ్యం కాదు. సారాంశమే ప్రధానం. మేము దానిని నిజంగా అప్రిసియేట్ చేస్తాం" అని అన్నారు. కాగా, మోదీ–పుతిన్ గత 11 ఏళ్లలో ఏకంగా 19 సార్లు సమావేశమయ్యారు. వీరి హయాంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత పటిష్టమయ్యాయని విశ్లేషకులు చెబుతున్నారు.

# రష్యా జీ-7 కూటమిలో చేరబోదు



●అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ● మా విధానాలు ఎవరికీ వ్యతిరేకం కాదన్న పుతిన్

న్యూఢిల్లీ : భారత పర్యటన వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ వైరల్ అవుతోంది. ప్రపంచ రాజకీయాలు, కూటములపై ఆయన కీలక కామెంట్స్ చేశారు. ముఖ్యంగా యురోపియన్ యూనియన్పై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రపంచంలోని ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాల రాజకీయ, ఆర్థిక వేదిక అయిన గ్రూప్ ఆఫ్ సెవెన్– జీ7పై కూడా పుతిన్ తనదైన శైలిలో స్పందించారు.

రష్యా జీ7లో చేరడాన్ని పరిశీలిస్తోందా? అని విలేకరి అడిగిన ప్రశ్నకు పుతిన్ ఆసక్తికర సమాధానం చెప్పారు. రష్యాకు జీ-7 కూటమిలో చేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. అలాగే, యురోపియన్ దేశాలతో తమకు మంచి సంబంధాలు లేవని కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. గతంలో రష్యా జీ–8లో భాగమై ఉన్నప్పటికీ, తాను ఆ సమావేశాలకు హాజరు కావడం మానేసిన తర్వాత అది మళ్లీ జీ–7గా మారిపోయిందని పుతిన్ గుర్తు చేశారు.

జి 7 దేశాలు తమను తాము 'పెద్ద ఏడు దేశాలు' అని పిలుచుకోవడాన్ని పుతిన్ తీవ్రంగా తప్పుబట్టారు. కొనుగోలు శక్తి పరంగా ఆధారంగా చూస్తే ఈ దేశాల ఆర్థిక బలం నానాటికీ తగ్గిపోతోందన్నారు. ఆ దేశాలు తమను తాము ఎందుకు పెద్ద దేశాలుగా పిలుచుకుంటున్నాయో అర్థం కావడం లేదన్నారు. కొనుగోలు శక్తి పరంగా చూస్తే భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో మూడో అతిపెద్దదని, మరి యునైటెడ్ కింగ్డమ్ వంటి దేశాలు ఎక్కడ ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. వాటి ర్యాంక్ పది లేదా అంతకంటే తక్కువగా ఉందని గుర్తు చేశారు. జీ–7 దేశాలన్నీ సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలే అయినప్పటికీ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వాటి వాటా మాత్రం ప్రతి సంవత్సరం తగ్గిపోతోందన్నారు.

అలాగే, జర్మనీ, ఫ్రాన్స్ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను కూడా పుతిన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. "జర్మనీలో వరుసగా మూడో సంవత్సరం మాంద్యం స్పష్టంగా కనిపిస్తోంది, ఫ్రాన్స్ కూడా కష్టాల్లో ఉంది. అది కూడా మాంద్యం అంచున ఉంది, ఇతర ప్రముఖ యూరోపియన్ దేశాల పరిస్థితి కూడా ఇలా ఉంది. అయినప్పటికీ, %+%7 ఒక ముఖ్యమైన వేదిక కాబట్టి వారు ముందుకెళ్లాలని కోరుకుంటున్నా" అని పుతిన్ వ్యంగ్యంగా చురకలు అంటించారు.

**అందుకే జీ–8 మీటింగ్ లకు వెళ్లడం ఆపేశా!**

జీ–8 కూటమిలో రష్యా ఉన్నప్పుడు తాను సమావేశాలకు వెళ్లడం ఎందుకు మానేశానో కూడా ఈ సందర్భంగా పుతిన్ వివరించారు. "నేను ఒక నిర్దిష్ట సమయంలో జీ–8 సమావేశాలకు వెళ్లడం మానేశాను. దానికి కారణం ఉక్రెయిన్తో వచ్చిన విభేధాలు మాత్రం కాదు. నేను ఇప్పుడు వివరాలలోకి వెళ్లను. ఈ విషయాన్ని మేము అమెరికాకు కూడా తెలియజేశాం" అని ఆయన చెప్పారు. యూఎస్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్తో ఇటీవల జరిగిన ఐదు గంటల సమావేశంలో జీ–8 సమావేశాల నుంచి వైదొలగడానికి గల కారణాలను తాను వివరించినట్లు ఆయన తెలిపారు. రష్యా జి 7 లో చేరకపోవడానికి అత్యంత కీలకమైన కారణాన్ని పుతిన్ వెల్లడించారు. 'ప్రస్తుతం రష్యా– యూరోపియన్ దేశాల మధ్య సంబంధాలు సరిగా లేవు. వారు నాతో మాట్లాడటానికి ఇష్టపడనప్పుడు, నేను జీ8 సమావేశానికి వెళ్లి ఆ దేశ సభ్యులతో ఎలా మాట్లాడగలను? నేను అక్కడ ఏం చేయాలి?' అంటూ పుతిన్ చెప్పుకొచ్చారు. ఒకవేళ వారు చర్చించడానికి సిద్ధంగా ఉంటే, భవిష్యత్తులో ఈ అంశాన్ని పరిశీలిస్తామని పుతిన్ సూచించారు.

**ఆ కూటములకు ప్రాధాన్యం**

జీ–7 కంటే ప్రస్తుతం ఏర్పడుతున్న ఇతర అంతర్జాతీయ కూటములకు రష్యా ప్రాధాన్యం ఇస్తుందని పుతిన్ పేర్కొన్నారు. షాంఘై సహకార సంస్థ , బ్రిక్స్ , జీ20 వంటి కూటముల్లో రష్యా చురుకుగా పాల్గొంటుందన్నారు. తమ విధానం ఎవరితోనూ ఘర్షణ పడేది కాదని ఆయన స్పష్టం చేశారు.

# ఉక్రెయిన్ కోసం రష్యా భద్రతను బలి చేయాలా?



●నాటో విస్తరణపై పుతిన్ ఫైర్ ●మా దేశానికి విఘాతం కలిగించే ఎలాంటి నిర్ణయాన్ని
● ఒప్పుకునే ప్రసక్తే లేదన్న పుతిన్

న్యూఢిల్లీ : ఉక్రెయిన్–రష్యా యుద్ధం, క్రెమ్లిన్ భద్రత, జెలెన్స్కీ విధానాలు, నాటో విస్తరణ, శాంతి చర్చలు, అందులో అమెరికా పాత్ర, డొనాల్డ్ ట్రంప్ చొరవ వంటి అంశాలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ కోసం రష్యా భద్రతను విఘాతం కలిగించే ఎలాంటి పనినైనా ఒప్పుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రష్యా భద్రతను బలి చేయడం ఎన్నటికీ తమకు ఆమోదయోగ్యం కాదని అని స్పష్టం చేశారు. భారత పర్యటన వేళ ఆయన జాతీయ మీడియాకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ నాయకత్వంపై పుతిన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జెలెన్స్కీ అధికారంలోకి వచ్చినప్పుడు శాంతి వాగ్దానాలు చేశారని, ఏది ఏమైనా సరే, తన పదవి పోయినా శాంతి కోసం నిలబడుతానని హామీ ఇచ్చారని పుతిన్ పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు ఆయన విధానం మారిపోయిందని, ఆయన ప్రజల ప్రయోజనాల కంటే రాడికల్ నేషనలిస్టులు అనే ఒక చిన్న వర్గం ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ వైఖరిని నయా నాజీ పాలనతో పుతిన్ పోల్చారు.

సమస్యలను పరిష్కరించడానికి శాంతియుత చర్చలే ఉత్తమ మార్గం అని ఉక్రెయిన్ ప్రభుత్వం గుర్తించడం లేదని, బదులుగా సైనిక పరిష్కారాలకే ప్రాధాన్యం ఇస్తుందని పుతిన్ అభిప్రాయపడ్డారు. అలాగే, 2022లోనే రష్యా చర్చలకు ప్రయత్నించిన విషయాన్ని ఆయన అని గుర్తు చేశారు. "జెలెన్స్కీ అధికారంలోకి వచ్చినప్పుడు శాంతి తీసుకొస్తానని ప్రమాణం చేశారు. తన పదవికి ప్రమాదం వచ్చినా శాంతి కోసం పనిచేస్తానన్నారు. కానీ ఇప్పుడు చూస్తుంటే అతను తన ముందున్న నాయకుల్లాగే తీవ్ర జాతీయవాద గ్రూపుల ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు" అని పుతిన్ తెలిపారు.

**అసలు కారణం నాటో విస్తరణే** : తూర్పు దేశాల్లో నాటో విస్తరణపై పుతిన్ తీవ్రస్థాయిలో స్పందించారు. నాటో విస్తరణ విషయం రష్యా భద్రతకు ప్రధాన సమస్యగా మారిందన్నారు. ఉక్రెయిన్ సహా ప్రతీ దేశానికి తమ రక్షణ కోసం ఏ మార్గాన్ని ఎంచుకోవాలనే స్వతంత్ర హక్కు ఉందని, దాన్ని రష్యా ఎప్పుడూ వ్యతిరేకించలేదన్నారు. కానీ, ఆ హక్కు ఇతర దేశాలకు హానీ చేసేలా ఉండ కూడదన్నారు. ఉక్రెయిన్ భద్రత అంశం రష్యా సెక్యూరిటీకి ముప్పు కలిగించే విధంగా ఉండకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. అలా జరిగితే దాన్ని అంగీకరించలేమని పుతిన్ స్పష్టంగా చెప్పారు. నాటో విస్తరణ విషయంలో 1990లలో రష్యాకు కొన్ని హామీలు ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నాటో కూటమి తూర్పు వైపు విస్తరించబోమని హామీ ఇచ్చారు. కానీ, ఆ తర్వాత నాటో అనేక సార్లు ఆ హామీని ఉల్లంఘించినట్లు పుతిన్ చెప్పుకొచ్చారు. ఉక్రెయిన్ను కూడా నాటో కూటమిలోకి లాగడం అనేది రష్యాకు తీవ్రమైన ముప్పుగా భావిస్తున్నట్లు పుతిన్ స్పష్టం చేశారు."ఉక్రెయిన్ తన భద్రత కోసం ఎలాంటి మార్గాన్ని ఎంచుకోవచ్చు. ఆ హక్కును మేం ఎప్పుడూ వ్యతిరేకించలేదు. కానీ అది రష్యా భద్రతకు ముప్పుగా ఉండకూడదు. నాటో తూర్పు దిశగా విస్తరించబోమని 1990ల్లో హామీ ఇచ్చారు. కానీ ఆ హామీని పదేపదే తుంగలో తొక్కుతూ వస్తున్నారు" అని – పుతిన్, రష్యా అధ్యక్షుడు అన్నారు.

**ట్రంప్ ప్రయత్నంలో నిజాయతీ** : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధాన్ని ముగించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని తాను నమ్ముతున్నట్లు పుతిన్ అన్నారు. ట్రంప్ నష్టాలను తగ్గించాలని కోరుకుంటున్నారని, ఆయన ఉద్దేశాలు నిజాయితీగా ఉన్నాయని చెప్పారు. అమెరికాకు ఈ సమస్యను పరిష్కరించడంలో కొన్ని రాజకీయపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు కూడా ఉన్నాయని పుతిన్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.

అలాగే, రష్యా ఇప్పటికీ చర్చలకు సిద్ధంగానే ఉందని, అయితే, తమ భద్రతకు హాని కలిగించే ఏ షరతులను అంగీకరించబోమని పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ మొదట్లో 28 అంశాలతో ఒక శాంతి ప్రణాళికను ఇచ్చిందని, తర్వాత దాన్ని 27 అంశాలుగా మార్చి, నాలుగు ప్యాకేజీలుగా చర్చలకు ప్రతిపాదించిందన్నారు. కానీ, ఆ 27 అంశాలు పాతకాలం నాటివని, అందులో కొత్త విషయాలు లేవని పుతిన్ అన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ స్వాతంత్ర్యంపై కూడా పుతిన్ మాట్లాడారు. కీవ్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పుడు మొదటి రాజ్యాంగ ప్రకటనలో ఉక్రెయిన్ ఒక తటస్థ దేశంగా ఉంటుందని స్పష్టంగా చెప్పినట్లు పుతిన్ గుర్తు చేశారు. అయితే కాలక్రమంలో ఈ అంశాన్ని చాలా మంది ఉక్రెయిన్ పాలకులు విస్మరించారని పుతిన్ దుయ్యబట్టారు.

## శనివారం 1000 లోపు సర్వీసులు రద్దు!

ఇండిగో సంక్షోభంపై స్పందించిన సీఈవో




న్యూఢిల్లీ : ఇండిగో విమాన సర్వీసుల్లో తీవ్ర అంతరాయం కొనసాగుతూనే ఉంది. శుక్రవారం వెయ్యికి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఈ క్రమంలో సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ మరోసారి స్పందిస్తూ.. ప్రయాణికులకు కలుగుతోన్న అసౌకర్యానికి క్షమాపణ చెప్పారు. శనివారం ఈ సంఖ్య వెయ్యి కన్నా తక్కువ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిసెంబర్ 10–15 మధ్య కాలంలో పరిస్థితులు సాధారణ స్థాయికి వచ్చే అవకాశం ఉందని పేర్కొంటూ ఓ వీడియో సందేశం విడుదల చేశారు."గత కొన్ని రోజులుగా తీసుకుంటున్న ముందస్తు చర్యలు సరిపోవడం లేదని రుజువైంది. అందుకే.. అన్ని వ్యవస్థలు, షెడ్యూల్లను రీబూట్ చేయాలని నిర్ణయించాం. ఫలితంగా నేడు భారీ సంఖ్యలో విమాన సర్వీసులు రద్దయ్యాయి. రేపటి నుంచి పరిస్థితులు మెరుగుపడాలంటే ఈ చర్యలు తప్పనిసరి. దీంతో శనివారం 1000 కన్నా తక్కువ సర్వీసులు రద్దవుతాయని అంచనా వేస్తున్నాం. ఎఫ్డీటీఎల్ (ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్) విషయంలో డీజీసీఏ తీసుకున్న ఉపశమన చర్యలు చాలా దోహదపడ్డాయి" అని పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు.ఇండిగో నిత్యం దాదాపు 2300 జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులను నడుపుతోంది. కొన్ని రోజులుగా వందల సంఖ్యలో విమాన సర్వీసులు రద్దుకాగా.. శుక్రవారం ఆ సంఖ్య వెయ్యి దాటినట్లు అంచనా. సాంకేతిక లోపాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, షెడ్యూల్ మార్పులు, అప్డేట్ చేసిన సిబ్బంది రోస్టరింగ్ నియమాల (ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్) అమలు వంటి అంశాలు ఈ సంక్షోభానికి కారణాలుగా తెలుస్తున్నాయి.

# 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి బీహార్ సీఎం నీతీశ్

● పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణంతో అంతర్జాతీయ గుర్తింపు!
● వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' నుంచి నీతీశ్‌కు ప్రశంసాపత్రం

పట్నా : బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' చోటు సంపాదించారు. ఏకంగా 10సార్లు బిహార్ సీఎం కావడంతో ఆయనకు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం లభించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ బ్రిటన్ రాజధాని లండన్లోని 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రధాన కార్యాలయం నుంచి సీఎం నీతీశ్కు ఒక ప్రశంసా పత్రం అందింది. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా చారిత్రక రికార్డును సృష్టించారని తెలిపింది. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1947 నుంచి 2025 వరకు ఒక రాష్ట్రానికి పదిసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన తొలి నేత నీతీశ్ కుమార్ అని ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ విజయం బిహార్తో పాటు యావత్ భారతదేశానికే గర్వకారణమని కొనియాడింది.

నీతీశ్ది అత్యంత అరుదైన, విశేషమైన విజయం

"నీతీశ్ కుమార్ రికార్డు భారత ప్రజాస్వామ్య స్థిరత్వం, ఆయన బలమైన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి ప్రతీక. ఒక రాష్ట్రానికి పదిసార్లు సీఎం అయ్యే అవకాశం దక్కడం ఏ ప్రజాస్వామిక వ్యవస్థలోనైనా అత్యంత అరుదైన, విశేషమైన విజయం. ఈ విజయం మరెంతో మందికి వ్యక్తిగత ప్రేరణ అందిస్తోంది. పరిపాలనా స్థిరత్వం, అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల నీతీశ్కు ఉన్న నిబద్ధతను బిహార్ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఆయన పాలనా విధానాలు, దూరదృష్టిపై ప్రజలు నిస్సంకోచంగా ఆమోద ముద్ర వేస్తున్నారు. నీతీశ్ది ఒక ఆదర్శప్రాయమైన విజయం. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయి రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. అందుకే నీతీశ్ కుమార్ పేరును అధికారికంగా 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చేర్చాం. ఆయనకు అధికారిక ధృవీకరణ పత్రం కూడా అందిస్తాం" అని ప్రశంసా పత్రంలో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రస్తావించింది. "నీతీశ్ కుమార్ పేరు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి ఎక్కడం చాలా సంతోషాన్ని కలిగించే అంశం. నీతీశ్కు ఈ గౌరవం దక్కడం యావత్ బిహార్ రాష్ట్రానికి గర్వకారణం. అత్యధికంగా 10సార్లు బిహార్ సీఎం అయినందుకు నీతీశ్కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కింది. నిజంగానే ఇది అరుదైన విజయం. సీఎంగా ఇన్ని ఛాన్సు ఇప్పటిదాకా ఎవరికీ రాలేదు. సీఎం నీతీశ్ను అభినందిస్తూ 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'ఒక రాష్ట్రానికి పదిసార్లు సీఎం అయ్యే అవకాశం దక్కడం ఏ ప్రజాస్వామిక వ్యవస్థలోనైనా అత్యంత అరుదైన, విశేషమైన విజయం. ఈ విజయం మరెంతో మందికి వ్యక్తిగత ప్రేరణ అందిస్తోంది. పరిపాలనా స్థిరత్వం, అభివృద్ధి, సామాజిక సంక్షేమం పట్ల నీతీశ్కు ఉన్న నిబద్ధతను బిహార్ ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ఆయన పాలనా విధానాలు, దూరదృష్టిపై ప్రజలు నిస్సంకోచంగా ఆమోద ముద్ర వేస్తున్నారు. నీతీశ్ది ఒక ఆదర్శప్రాయమైన విజయం. ఇది జాతీయ, అంతర్జాతీయ స్థాయి రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. అందుకే నీతీశ్ కుమార్ పేరును అధికారికంగా 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో చేర్చాం. ఆయనకు అధికారిక ధృవీకరణ



పత్రం కూడా అందిస్తాం" అని ప్రశంసా పత్రంలో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సంస్థ ప్రస్తావించింది. "నీతీశ్ కుమార్ పేరు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లోకి ఎక్కడం చాలా సంతోషాన్ని కలిగించే అంశం. నీతీశ్కు ఈ గౌరవం దక్కడం యావత్ బిహార్ రాష్ట్రానికి గర్వకారణం. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా చారిత్రక రికార్డును సృష్టించారని తెలిపింది. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1947 నుంచి 2025 వరకు ఒక రాష్ట్రానికి పదిసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించిన తొలి నేత నీతీశ్ కుమార్ అని ప్రశంసా పత్రంలో పేర్కొంది. ఈ విజయం బిహార్తో పాటు యావత్ భారతదేశానికే గర్వకారణమని కొనియాడింది.

నుంచి ప్రశంసా పత్రం వచ్చింది. నీతీశ్ సాధించిన రాజకీయ విజయం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయి చర్చనీయాంశంగా మారింది. బిహార్ వికాసం కోసం నీతీశ్ చేస్తున్న నిరంతర కృషి మరోసారి ప్రపంచానికి తెలిసింది" అని పేర్కొంటూ జేడీయూ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.




## వికసిత్ భారత్‌కు అవసరమైన సహకారం

ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్ష



న్యూఢిల్లీ : భారత్– రష్యా స్నేహసంబంధాలకు చారిత్రక నేపథ్యం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ద్వైపాక్షిక భేటీలో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై మోదీ, తాను చర్చించామని చెప్పారు. భారత్కు నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని పుతిన్ హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఆయిల్, గ్యాస్, బొగ్గు అన్నింటినీ సరఫరా చేస్తామని వెల్లడించారు. వికసిత్ భారత్కు అవసరమైన ప్రతీ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. భారత ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ ప్రసంగించారు."ఇంధన రంగంలో కూడా విజయవంతమైన భాగస్వామ్యం ఉంది. భారత ఇంధన రంగం అభివృద్ధికి ఆయిల్, గ్యాస్, బొగ్గుతో సహా అవసరమయ్యే అన్నింటిని సరఫరా చేయడానికి మేము భారత్తో వ్యాపార భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం. వేగంగా ఎకానమీ వృద్ధి చెందుతున్న భారత్కు అంతరాయం లేకుండా ఇంధన సరఫరాను కొనసాగించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. మేము అతిపెద్ద భారత అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించే ప్రాజెక్టుపై పని చేస్తున్నాం. ఇప్పటికే ఆరు రియాక్టర్లలో మూడింటిని ఇంధన నెట్వర్క్కు అనుసంధానించాం. మీతో సంతోషంగా ఒకటి పంచుకోవాలని కోరుకుంటున్నాను. ద్వైపాక్షిక చెల్లింపుల కోసం భారత్, రష్యా క్రమంగా జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయి. వాణిజ్య చెల్లింపులలో దీని వాటా ఇప్పటికే 96 శాతం ఉంది." అని ఎపుతిన్, రష్యా అధ్యక్షుడు అన్నారు

ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం : ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని, రెండు దేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలని ఆకాంక్షించారు. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నామని, వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తామని వివరించారు."మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ముఖ్యంగా ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించాం. భారత్తో కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల వాణిజ్యం 64 బిలియన్ డాలర్ల నుంచి వంద బిలియన్ డాలర్లకు పెరగాలి. ఇరుదేశాల ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నాం. ఇరుదేశాల మధ్య రవాణా అనుసంధానం పెంచడం మా లక్ష్యం. అంతర్జాతీయ ఉత్తర, దక్షిణ రవాణా కారిడార్ను ఏర్పాటు చేస్తాం. భారత్లో అతిపెద్ద న్యూక్లియర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరిస్తాం. చమురు, సహజవాయువు, బొగ్గు సరఫరాకు ఒప్పందాలు చేసుకున్నాం. వైద్య, వ్యవసాయ రంగాల్లో కలిసి ముందుకెళ్తాం. పరిశ్రమల స్థాపన, ఆధునిక యంత్రాల తయారీలో సహకారం అందిస్తాం. రష్యాలో భారతీయ భాషల చిత్రాలను ప్రోత్సహిస్తాం. అణువిద్యుత్ సహా పలు రంగాల్లో కీలక ఒప్పందాలు చేసుకున్నాం. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక రక్షణ, వాణిజ్య ఒప్పందాలు జరిగాయి." అని పుతిన్ అన్నారు.

## పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి ద్వారాలు

● రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యం సాధించాలని నిర్ణయం
● ప్రధాని వికసిత్ భారత్ లక్ష్య సాధనే సంస్కరణల ముఖ్య ఉద్దేశం
● భారత్-రష్యా బిజినెస్ ఫోరంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : పౌర అణుశక్తి రంగంలోనూ ప్రైవేటు రంగానికి అవకాశం కల్పించనున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. దీనివల్ల కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్–రష్యా బిజినెస్ ఫోరంలో రష్యా అధ్యక్షుడు పుతిన్తో కలిసి ప్రధాని మోదీ పాల్గొన్నారు. రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యాన్ని సాధించాలని ఇరుదేశాలు నిర్ణయించినట్లు తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యసాధనే ఈ సంస్కరణల ముఖ్యఉద్దేశమని ప్రధాని మోదీ చెప్పారు."రక్షణ, అంతరిక్ష రంగాల్లో ప్రైవేటు రంగానికి ద్వారాలు తెరిచాం. ఈ రంగాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయి. ఇక పౌర అణుశక్తి రంగంలోనూ కొత్త అవకాశాల ద్వారాలు తెరవబోతున్నాం. ఇవి పరిపాలనాపరమైన సంస్కరణలు కావు. మనసుతో చేపట్టిన సంస్కరణలు. వికసిత్ భారత్ లక్ష్యసాధనే ఈ సంస్కరణల ఉద్దేశం. రవాణా, కనెక్టివిటీ రంగంలో పూర్తి సామర్థ్యాన్ని సాధించేందుకు ప్రాధాన్యం ఇచ్చాం. చెన్నై–వ్లాదివొస్టోక్ కారిడార్పై ముందుకు వెళ్లేందుకు కట్టుబడి ఉన్నాం. దీనివల్ల రవాణా సమయం తగ్గుతుంది. వ్యయం తగ్గుతుంది. వాణిజ్యానికి కొత్త మార్కెట్లు తెరుచుకుంటాయి. డిజిటల్ టెక్నాలజీ సాయంతో కస్టమ్స్, రవాణా క్రమబద్ధీకరణ వ్యవస్థను వర్చువల్ వాణిజ్య కారిడార్తో అనుసంధానం చేయొచ్చు. దీనివల్ల కస్టమ్స్ క్లియరెన్స్ వేగం పెరుగుతుంది. పేపర్ వర్క్ తగ్గుతుంది. కార్గో మూమెంట్ వేగం పెరుగుతుంది." అని ప్రధానమంత్రినరేంద్రమోదీ అన్నారు.

## పాన్ మసాలాపై కొత్త సెస్సు

బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ: పాన్ మసాలా తయారీ యూనిట్లపై సెస్సు విధించేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్సభ శుక్రవారం ఆమోదం తెలిపింది. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను జాతీయ భద్రత, ప్రజారోగ్యానికి వినియోగించనున్నారు. 'హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్సు బిల్లు, 2025'పై చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడారు. ఈ సెస్సు ద్వారా సమకూరిన నిధులను రాష్ట్రాలతో పంచుకుంటామని వెల్లడించారు. అనంతరం ఈ బిల్లు మజూవాణి ఓటుతో లోక్సభలో ఆమోదం పొందింది.పాన్ మసాలా, ఈ తరహా ఉత్పత్తులను తయారు చేసే యూనిట్లకు ఈ సెస్సు విధిస్తారు. జాతీయ ఆరోగ్యం, జాతీయ భద్రత వంటి అంశాలకు ఈ నిధులను వినియోగిస్తామని నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రస్తుతం పాన్ మసాలాపై జీఎస్టీలో గరిష్ఠ శ్లాబు అయిన 40 శాతం విధిస్తున్నట్లు చెప్పారు. సెస్సు వల్ల జీఎస్టీ రెవెన్యూపై ఎలాంటి ప్రభవమూ పడబోదని వివరించారు. తయారీ సామర్థ్యం ఆధారంగా ఈ సెస్సును విధించనున్నట్లు తెలిపారు. 2010–2014 మధ్య సెస్సుల రూపంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం 7 శాతంగా ఉండగా.. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ఆ మొత్తం 6.1 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.



# మన్యంలో సీఎం చంద్రబాబు, నారా లోకేష్

## (పిటీఎం) పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న దృశ్యం















# మీడియా అకాడమీ నిర్వహణపై చర్చ

### చైర్మన్‌ను కలిసిన సమాచార శాఖ డైరెక్టర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. స్థానిక మీడియా అకాడమీ కార్యాలయంలో జరిగిన యీ సమావేశంలో అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన పలు కార్యక్రమాల వివరాలను చైర్మన్ వివరించారు. అకాడమీ నిర్వహణ పై పలు అంశాలపై చర్చించారు.డైరక్టర్ విశ్వనాథన్ కు సి.ఆర్.మీడియా కార్యాలయం వద్ద సెక్రటరీ వి. మణిరాం, మేనేజర్ ఎం. భాస్కర నారాయణ స్వాగతం పలికారు. సమావేశం అనంతరం కార్యాలయ సిబ్బంది ని డైరక్టర్ కు సెక్రటరీ మణిరాం పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ వ్యక్తిగత కార్యదర్శి ఎస్. శ్రీనివాస జీవన్, అకాడమీ అకౌంట్స్ అధికారి జి. శాంతారాం, లైబ్రేరియన్ వి.శేఖర్, ఇతర సిబ్బంది జాలి రెడ్డి, ఆదిత్య లు పాల్గొన్నారు.

# వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



తిరుమల : ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు దర్శించుకునే శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో.. రాబోయే పర్వదినాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ నెలాఖరు నుండి వచ్చే కొత్త సంవత్సరం వరకూ సాధారణంగా తిరుమలలో భారీగా భక్తులు చేరుతారు. ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని సమర్థంగా నిర్వహించడానికి, మరింత సాఫీదరంగా దర్శనాల ఏర్పాట్లు చేయడానికి టీటీడీ కొన్ని తేదీలలో వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది.టీటీడీ ప్రకటన ప్రకారం.. ఈరోజు నుండి 2026 జనవరి నెలాఖరు వరకు జరిగే పలు ముఖ్యమైన పర్వదినాలు, ప్రత్యేక దర్శనాలు, ఆలయ ఆచారాలు నిర్వహించే రోజుల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలు అందుబాటులో ఉండవు. ముఖ్యంగా భారీ భక్తజనసంద్రం వచ్చే రోజులను ముందుగానే గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నారు.

**రద్దు చేసిన తేదీలు , కారణాలు ఇలా ఉన్నాయి : డిసెంబర్ 23 – కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం** ఆలయ శుద్ధి, పవిత్రత కోసం నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం రోజున.. సాధారణ దర్శనాల సమయాల్లో మార్పులు ఉంటాయి. అందువల్ల ఆ రోజున వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు.

**డిసెంబర్ 29 – వైకుంఠ ఏకాదశి ముందు రోజు :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో ప్రతీ సంవత్సరం వేలాది మంది భక్తులు చేరుతారు. ముందు రోజు కూడా రద్దీ పెరగడం సహజం కాబట్టి ఈ తేదీకి కూడా వీఐపీ దర్శనాలు రద్దు చేశారు.

**డిసెంబర్ 30 నుండి జనవరి 8 వరకు – వైకుంఠ ద్వార దర్శనాలు :** వైకుంఠ ఏకాదశి నుండి వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం ఇచ్చే రోజుల్లో.. తిరుమలలో అనూహ్యంగా భారీ జనసంద్రం ఉంటుంది. భక్తులు గంటల తరబడి నిలబడినా స్వామివారి సేవ సుఖంగా పొందేలా ఏర్పాట్లు చేయడానికి ఇది కీలకం. ఈ 10 రోజుల పాటు ఎటువంటి వీఐపీ బ్రేక్ దర్శనం ఉండదు.

**జనవరి 25 – రథసప్తమి :** ప్రతిష్ఠాత్మకంగా జరుపుకునే రథసప్తమి రోజున కూడా భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ఈ సందర్భంలో కూడా ప్రోటోకాల్ ప్రముఖులను తప్ప మిగతా ఎవరికీ వీఐపీ దర్శనాలు అనుమతించరు.

**సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు :** ప్రకటించిన రద్దు తేదీలలో వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం.. సిఫార్సు లేఖలు సమర్పించినా వాటిని టీటీడీ స్వీకరించదు. ముందుగా యోచించి తిరుమలకు వచ్చే భక్తులు తమ ప్రయాణాన్ని తగిన విధంగా ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది.

**టీటీడీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం:** భారీ రద్దీ రోజుల్లో సాధారణ భక్తులకే ప్రాధాన్యం దర్శనాల వేగం పెంచేందుకు అదనపు షిఫ్టుల్లో సిబ్బంది పని లడ్డూ కౌంటర్ల సంఖ్య పెంపు క్యూలైన్ మేనేజ్మెంట్ కోసం ప్రత్యేక బృందాలు వసతి సదుపాయాలపై ప్రత్యేక పర్యవేక్షణ వీఐపీ దర్శనాలు తాత్కాలికంగా రద్దు చేయడం వల్ల సాధారణ భక్తులు మరింత సులభంగా దర్శనం పొందే అవకాశం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు.

# నూతన పరిశోధనలే వైద్యవిద్యకు భవిష్యత్ : వీసీ

తిరుపతి : వెటర్నరీ రంగంలో నూతన ఆవిష్కరణలు, యువ శాస్త్రవేత్తలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆ దశగా భవిష్యత్తులో పశువైద్యం మరింత బలోపేతానికి నూతన పరిశోధనలతో ముందుకు సాగాలని ఎస్వి పశువైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జేవి రమణ అన్నారు. శ్రీవెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలోని వెటర్నరీ సైన్స్ కళాశాలలో జంతువుల ఆరోగ్యం ఉత్పాదకతపై పశువైద్య పరిశోధన ఆవిష్కరణల ప్రభావం అనే అంశంపై రెండు రోజులు పాటు నిర్వహించిన జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి విసి డాక్టర్ జేవి రమణ, ఆంకో సీక్ కంపెనీ చైర్మన్ డా.పూసల సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ విద్యార్థుల పరిశోధన అధ్యాపకుల కృషిపై ప్రశంసించారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనా కార్యక్రమాల నాణ్యత తనను ఎంతగానో ఆకట్టుకున్నదని తెలిపారు. భవిష్యత్లో విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడానికి, సంయుక్త పరిశోధనా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. విశ్వవిద్యాలయం సమర్పించే నూతన పరిశోధనా ప్రతిపాదనలు నమ్మబలికే విధంగా ఉంటే, వాటిని ప్రోత్సహించడానికి ప్రాథమికంగా ఇరవై ఐదు లక్షల రూపాయల నిధులను విడుదల చేయడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. డాక్టర్ జె.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థులు స్వయంగా ప్రేరణతో నాణ్యమైన పరిశోధనలో పాల్గొనాలని, విశ్వవిద్యాలయం అందించే అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. పరిశోధన భవిష్యత్ వెటర్నరీ రంగానికి కీలకమని, అంతర్శాఖా పరిశోధనల అవసరం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.డీన్ డాక్టర్ ఆర్.వి.సురేష్ మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయ పూర్వవిద్యార్థులు తమ మూలాలను మరువకుండా, తదుపరి తరాల అభివృద్ధికి చేయూతనివ్వడం విశ్వవిద్యాలయానికి గర్వకారణం అని పేర్కొన్నారు. సదస్సు ముగింపు సందర్భంగా మౌఖిక పరిశోధనా ప్రదర్శనలు, పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్లో విజేతలను ప్రకటించి బహుమతులు అందజేశారు. కార్యక్రమం మొత్తం విద్యార్థులకు ఎంతో ఉత్సాహభరితంగా అనుభవపూర్వకంగా సాగింది. విద్యార్థులు వ్యక్తిగత ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చూపడమే కాకుండా, దేశంలోని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పరస్పర అనుభవాలు పంచుకునే అవకాశం పొందారు. ఈ సదస్సుకు దేశం నలుమూలల నుంచి 120



మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వివిధ భాగాలలో ప్రతిభ చాటిన వైద్య విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. సదస్సు కార్యనిర్వహణ అధికారిగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి జగపతిరామయ్య, సభా అధ్యక్షులుగా విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ ఆర్ వి సురేష్ కుమార్, డాక్టర్ సుదీర్ డాక్టర్ చైతన్య డాక్టర్ రాజా డాక్టర్ మురలీధర్ పాల్గొన్నారు.

# గ్రీన్ సిటీగా రాజధాని అమరావతి




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వప్నమైన ప్రజా రాజధాని అమరావతిని ఆకు పచ్చని నగరం గా తీర్చుదిద్దుతున్నామని అమరావతి అభివృద్ధి సంస్థ(ఏడీసీ) ఛైర్పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీ పార్థాసారథి అన్నారు. రాజధానిలో 30 శాతం అధిక ఆక్సిజన్ అందించే చెట్లతో సుందరీకరిస్తున్నామని నిష్ణాతులైన అధికారులను నియమించి రహదార్లు, పార్కులను ఆకర్షణీయమైన చెట్లతో బ్యూటిఫికేషన్ చేస్తున్నామని చెప్పారు. రోజ్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సిద్ధార్థా హొటల్ మేనేజ్మెంట్ ప్రాంగణంలో ఫల, పుష్ప ప్రదర్శనలో అమరావతి నగరంలో ఏడీసీ చేపడుతున్న వివిధ గ్రీన్ ప్రాజెక్టులను సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం ఈ ప్రదర్శనలో ఏడీసీ స్టాల్ను ఆమె ప్రారంభించారు. ఇందులో అమరావతిలో నిర్మాణం జరుపుకుంటున్న ప్రభుత్వ భవనాలు, రహదార్ల వ్యవస్థ, పార్కులు, నర్సరీలు, వాగుల వెంబడి చేపడుతున్న సుందరీకరణల ఛాయాచిత్రాలను ఈ ప్రదర్శనలో ఉంచామన్నారు. నేటి తరం యువత పచ్చదనం పెంపొందించే అలవాటును చిన్నప్పటి నుంచే అలవరుచుకొని బావి తరాలకు ప్రాణవాయును అందించాలన్నారు. ఈ ప్రదర్శనకు వచ్చే వారికి ప్రధానంగా విద్యార్థులకు రాజధానిలో చేపడుతున్న పచ్చదనం అభివృద్ధి ప్రాజెక్టులను ఏడీసీ ఉద్యానవన అధికారులు క్షేత్రస్థాయిలో వివరిస్తానని పేర్కొన్నారు. ఈ ప్రదర్శనలో ఏడీసీ ఉద్యానవన విభాగం ఉప సంచాలకులు బి.శ్రీనివాసులు, జి.ఆండాళ్, సహాయ సంచాలకులు డి.నవీన్కుమార్, కె.స్వాతి, హార్టికల్చ ఆఫీసర్ ఎన్.కిషోర్కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# హిడ్మా ఎన్‌కౌంటర్ రచ్చ..

### మారేడుమిల్లిలో ఓయూ విద్యార్థులు అరెస్ట్




పాడేరు : ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన దాదాపు 14 మంది విద్యార్థుల బృందం ఇటీవల అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం పరిధిలో గల మారేడుమిల్లి ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల హిడ్మా ఎన్కౌంటర్ జరిగిన నేపథ్యంలో, దానిపై నిజ నిర్ధారణ చేసే ఉద్దేశంతో విద్యార్థులు ఆ ప్రాంతాలను పరిశీలించడానికి ప్రయత్నించారు.అల్లూరి జిల్లాలో ఓయూ విద్యార్థులు పోలీస్ స్టేషన్కు తరలింపు..కానీ విద్యార్థులు చింతూరు ప్రాంతానికి చేరుకోగానే పోలీసులు అప్రమత్తమై వారిని అదుపులోకి తీసుకున్నారు. చింతూరులో ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు ఆ విద్యార్థుల బృందాన్ని అరెస్టు చేసి, చింతూరు పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు సమయంలో విద్యార్థులు "మావోయిస్టులు మాకొద్దు" అంటూ నినాదాలు చేశారు.బస్టాండ్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు..అంతేకాకుండా అరెస్టుకు ముందు, విద్యార్థులు బస్టాండ్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసే కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రయత్నించారు. అయితే, చింతూరు పోలీసులు ఈ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఎన్కౌంటర్ జరిగిన ప్రాంతం సున్నితమైనది కావడంతో, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.అలాగే ఎన్కౌంటర్ ప్రాంతాలను సందర్శించడానికి వెళ్లిన విశ్వవిద్యాలయాల విద్యార్థులను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా నిర్బంధించడం సరికాదని విద్యార్థి సంఘాలు, ఇతర పౌర సంఘాలు తీవ్రంగా ఖండించాయి.నిజనిర్ధారణకు వెళ్లిన విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం నేరం..ఈ రోజు (శుక్రవారం) ఉదయం 8 గంటల సమయంలో విద్యార్థుల బృందాన్ని అరెస్టు చేసి, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. రాజ్యాంగబద్ధంగా నిజనిర్ధారణకు వెళ్లిన విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని విమర్శించారు.అరెస్ట్ చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్..అరెస్టు చేసిన విద్యార్థులను పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, నిజనిర్ధారణ చేసుకోవడానికి విద్యార్థులకు అవకాశం కల్పించాలని కూడా వారు కోరారు. ఎన్కౌంటర్ ఘటనపై వాస్తవాలను తెలుసుకునే హక్కు పౌర సమాజానికి, విద్యార్థులకు ఉందని వారు వాదిస్తున్నారు.

# పరకామణి దొంగలకు తాడేపల్లి దొంగల వత్తాసు

- హిందూ భక్తులను, ఆచారాలను జగన్ కించపరుస్తున్నారు
- బోలే బాబా డైరీ వంటి కంపెనీలు సరఫరా చేసిన కల్తీ నెయ్యితో లడ్డూల తయారీ
- ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి వచ్చి నిన్న మూడు గంటల పాటు పెట్టిన ప్రెస్ మీట్, టీడీపీని విమర్శించడం కంటే ఎక్కువగా హిందూ భక్తులను, ఆచారాలను కించపరిచే విధంగా వ్యంగ్యంగా మాట్లాడటంపై ప్రజలు తీవ్రంగా బాధపడ్డారని ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ఆయన వెంకటేశ్వర స్వామిని, స్వామివారి భక్తులను ఉద్దేశించి జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీశాయి. హిందూ ధర్మానికి చెందిన విధానాలను చులకనగా మాట్లాడే హక్కు ఆయనకు లేదని, ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుమల ఆలయంలోని పరకామణి (స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించే చోటు)లో దొంగతనం చేసిన రవికుమార్ను జగన్ మోహన్ రెడ్డి సమర్థించడంపై తీవ్రంగా విమర్శించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బు తిరిగి ఇచ్చేస్తానన్నాడు కదా, వాడిని ఎందుకు పట్టుకున్నారని జగన్ ప్రశ్నించడం అంటే, దేవుడి సొమ్ము దొంగిలించడం తప్పు కాదనే సంకేతం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకామణి చోరీ చాలా చిన్న విషయమని జగన్ మాట్లాడటం, భక్తులు కొంగు బంగారం సమర్పించుకునే స్వామివారి హుండీ దోచుకోవడం చిన్న ఇష్యూనా అని ప్రశ్నించారు. కేవలం కొన్ని డాలర్లు దొంగిలిస్తే, రవికుమార్ చేత రూ. 14.5 కోట్లు విలువైన మూడు ప్లాట్లు టీటీడీకి రాయించి, కేసును మాఫీ చేయించడానికి వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి ఎవరు? ఇది వారి తాత జాగీరు కాదని, దేవుడి సొమ్మును దోచుకున్న వ్యక్తితో టీటీడీ రాజీ పడడాన్ని ప్రశ్నించారు. భక్తులను గురించి వెకిలిగా మాట్లాడటం దారుణమని విమర్శించారు. దొంగను సమర్థించడం, దొంగతనాన్ని మాఫీ చేయడం మరింత పెద్ద నేరమన్నారు. శ్రీవారి లడ్డూ పవిత్రతను కించపరుస్తూ పులివెందుల పర్యటనలో జగన్మోహన్ రెడ్డి "అదేదో లడ్డూ అంటా" అని వ్యంగ్యంగా మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండించారు. లడ్డూ తయారీ కోసం కొనుగోలు చేసిన నెయ్యి కల్తీ స్కామ్ను జగన్ తన ఐదేళ్ల పాలనలో ఎవరూ ఫిర్యాదు చేయలేదని అబద్ధం చెప్పడంపై విమర్శించారు. 2019 నుంచి 2024 వరకు నెయ్యి నాణ్యత, నిల్వ ఉండకపోవడం గురించి పత్రికల్లో, పోటు కార్మికుల నుంచి వందల ఫిర్యాదులు వచ్చినా, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి దృష్టికి రాలేదంటే వారు అమాయకులా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు విచారణ చేయమని ఆదేశించిందని, కూటమి ప్రభుత్వం కాదని గుర్తుచేశారు. బోలే బాబా డైరీ వంటి కంపెనీలు సరఫరా చేసిన కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేసి విక్రయించారని, దీనిపై సీబీఐ రిపోర్టు కూడా ఉందని తెలిపారు. గత ఐదేళ్లలో నెయ్యి కోసం రూ. 560 కోట్లు ఖర్చు పెడితే, అందులో రూ. 254 కోట్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని, ఇది రూ. 350 కోట్ల స్కామ్ అని, దీంట్లో జగన్మోహన్ రెడ్డి వాటా ఎంత అని ప్రశ్నించారు. జగన్ మోహన్ రెడ్డికి హిందూ దేవుళ్లపై నమ్మకం లేకపోగా, కనీసం చట్టం మీద, కోర్టుల మీద కూడా గౌరవం లేదని స్పష్టమైంది. సుప్రీంకోర్టు, హైకోర్టులను కూడా ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగిన వ్యక్తికి తగదని విమర్శించారు. పరకామణి కేసులో



హైకోర్టు సీఐడీ విచారణకు ఆదేశించినా, ఆ కోర్టునే దిక్కరిస్తున్నారని, అలాగే కల్తీ నెయ్యి విచారణకు సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో సీబీఐ సిట్ ఏర్పాటు చేసింది. కోర్టు తీర్పులను కూడా జగన్మోహన్ రెడ్డి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. సిట్ వంటి దర్యాప్తు సంస్థల అధికారులను ఉద్దేశించి "వాడు... వీడు" వంటి అగౌరవ పదజాలంతో మాట్లాడటం చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి కూడా చిన్న, పెద్ద తేడా లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇదే మీ సంస్కారం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉన్నత పదవుల్లో ఉన్నప్పటికీ, సంయమనం కోల్పోయి ఇటువంటి భాషను ఉపయోగించడం తప్పుఅని విమర్శించారు. మిమ్మల్నీ కూడా వెంకటేశ్వర స్వామి గుడికి ఆహ్వానిస్తున్నాం.. ఆయన కృపకటాక్షాలు మీకు కలగాలని కోరుకుంటున్నాం.. దయచేసి మా హిందూ దేవుళ్లను చులకనగా చూడటం మానేయండి. ఒక మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడిగా దేవుడి పవిత్రత, హిందు నమ్మకాల గురించి ఎగతాళిగా మాట్లాడటం తప్పు అని తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఫిబ్రవరి 8 నుంచి శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలు..

- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అధికారులు, అర్చకులతో ఈవో శ్రీనివాసరావు భేటీ..
- భక్తుల క్యూలైన్లు, మంచినీరు, పారిశుద్ధ్యం, నడకదారి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు..



శ్రీశైలం : శ్రీశైలం నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఫిబ్రవరి 8 నుంచి 18వ తేదీ వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇక, శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై దేవస్థానం అన్ని విభాగాల అధికారులు, అర్చకులతో ఈవో శ్రీనివాసరావు సమావేశం నిర్వహించారు. గత ఏడాది కంటే 30 శాతం ఎక్కువగా భక్తులకు శివరాత్రి ఏర్పాట్లు చేయాలని ఈవో ఆదేశాలు జారీ చేశారు. భక్తుల క్యూలైన్లు, మంచి నీరు, పారిశుద్ధ్యం, అటవీ ప్రాంతంలో నడకదారి భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. ఇక, ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి రోజు ప్రభుత్సవం, పాగా లంకరణ, బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనున్నాయి.ఇక, ఫిబ్రవరి 16వ తేదీన శ్రీ మల్లిఖార్జున స్వామి అమ్మవారి రథోత్సవం ఏర్పాట్లపై ఆలయ ఈవో శ్రీనివాసరావు చర్చించారు. అయితే, 11 రోజుల పాటు వైభవంగా మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం తెలిపింది. ఏర్పాట్లు అన్ని జనవరి చివరిలోగా పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# భారతావనికి మహర్దశ



**'భారత్-రష్యా'ల బంధంలో నవశకం కొత్త పుంతలు**
**రష్యాతో స్నేహబంధం తన చారిత్రక అవసరమన్న భారత్**
**ఆంక్షలెన్నెదురైనా జాతీయ ప్రయోజనాలే సర్వస్వం**
**ప్రపంచాలనికి మరో మారు అందించిన సందేశం**



**ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 23వ వార్షిక భారత్-రష్యా శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు పాలెం విమానాశ్రయంలో అపూర్వ స్వాగతం లభించింది.ఈ పర్యటనలో చోటుచేసుకున్న ముఖ్య సంఘటనలు, ప్రోటోకాల్స్ను పక్కన పెట్టి మరీ ప్రధాని మోదీ చూపిన ఆత్మీయత ఇరు దేశాల మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని మరోసారి ప్రపంచానికి చాటింది. మరిన్ని వివరాలలోకి వెళితే ...**

సాధారణంగా రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి మాత్రమే విదేశీ అధినేతలకు విమానాశ్రయంలో స్వాగతం పలకడం ప్రోటోకాల్. కానీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రాక సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఢిల్లీలోని పాలెం విమానాశ్రయానికి వెళ్లి ఆయనకు ఘన స్వాగతం పలికారు. మోదీ, పుతిన్లు ఆలింగనం చేసుకుని, కరచాలనం చేసుకుంటూ పంచుకున్న నవ్వులు, మాటలు వారి మధ్య ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, చారిత్రక స్నేహాన్ని స్పష్టంగా చూపించాయి.

**ఒకే కారులో ఇద్దరు శక్తిమంతమైన నేతలు: టయోటా ఫార్చ్యూనర్**
విమానాశ్రయం నుంచి ప్రధాని నివాసం '7, లోక్ కల్యాణ్ మార్గ్' వరకు ఇద్దరు నేతలు ప్రయాణించిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. తమతమ అత్యంత భద్రతా ప్రమాణాలు కలిగిన విలాసవంతమైన అధికారిక కార్లు (మోదీ ఉపయోగించే రేంజ్ రోవర్, పుతిన్ ఉపయోగించే ఆరస్ సెనేట్ లిమోసిన్) పక్కన పెట్టి, వారిద్దరూ కలిసి ఒక సాధారణ టయోటా ఫార్చ్యూనర్ కారులో ప్రయాణించారు.ఈ అసాధారణ నిర్ణయం భద్రతా ప్రోటోకాల్లకు భిన్నంగా ఉన్నప్పటికీ, ప్రపంచంలోని ఈ ఇద్దరు శక్తిమంతమైన నేతలు ఒకే కారులో ప్రయాణించడం భారత్-రష్యా దేశాల మధ్య ఉన్న ప్రత్యేకమైన, బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా మారింది.

**హైదరాబాద్ హౌస్ నిర్మాణం వెనుక ఒక ఆసక్తికరమైన చరిత్ర ఉంది:**
నిర్మాణానికి కారణం: అప్పటి హైదరాబాద్ సంస్థానానికి ఏడవ నిజాం అయిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఢిల్లీలో తన నివాసం కోసం దీనిని నిర్మించారు. సంస్థానాధీశులను "ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్"లోకి చేర్చినందున, బ్రిటిష్ వారు సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడల్లా బస చేయడానికి నిజాంకు రాజధానిలో నివాసం అవసరం ఉండేది.

**నిర్మాణ వ్యయం**: 1926లో నిజాం ఈ భవనం కోసం 8.2 ఎకరాల స్థలాన్ని కొనుగోలు చేశారు. దీని నిర్మాణానికి సుమారు ?50 లక్షలు ఖర్చు చేశారు, దీని విలువ నేటి కాలంలో వందల కోట్ల రూపాయలు. 1937లో టైమ్ మ్యాగజైన్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా గుర్తించిన నిజాం, దీని నిర్మాణం కోసం ఎటువంటి ఖర్చుకు వెనుకాడలేదు.

**వాస్తుశైలి:** ఈ భవనాన్ని ప్రముఖ బ్రిటిష్ ఆర్కిటెక్ట్ సర్ ఎడ్విన్ లూటియన్స్ రూపొందించారు. ఈయన వైస్రాయ్ హౌస్ (ప్రస్తుత రాష్ట్రపతి భవన్) నుంచి స్ఫూర్తి పొంది, నియో-క్లాసికల్ మరియు రోమన్ వాస్తుశిల్పం యొక్క అంశాలను, భారతీయ మొఘల్ శైలి స్పర్శతో మిళితం చేసి దీనిని డిజైన్ చేశారు. ఈ ప్రాంతంలోని ఇతర రాజ నివాసాలలో బికనీర్ హౌస్, బరోడా హౌస్, పాటియాలా హౌస్ ఉన్నాయి.

**పుతిన్ బసకు హైదరాబాద్ హౌస్:**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తన రెండు రోజుల భారత పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసే వేదికగా హైదరాబాద్ హౌస్ నిలిచింది. ఢిల్లీలోని ఇండియా గేట్ సమీపంలో ఉన్న ఈ చారిత్రక భవనం, విదేశీ దేశాధినేతలు, ప్రభుత్వాధినేతలకు ఆతిథ్యం ఇవ్వడానికి మరియు కీలక దౌత్య విందులు నిర్వహించడానికి భారత ప్రభుత్వం ఉపయోగించే ఒక మైలురాయి భవనం.



**దౌత్యపరమైన పాత్ర- ప్రస్తుత నిర్వహణ**
ప్రభుత్వ ఆధీనం: ఈ భవనాన్ని 1954లో భారత ప్రభుత్వం లీజుపై తీసుకుంది. ప్రస్తుతం ఇది విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంది.
**కీలక పాత్ర:** హైదరాబాద్ హౌస్ ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఇతర విదేశీ దేశాధినేతల మధ్య జరిగే ముఖ్యమైన ద్వైపాక్షిక శిఖరాగ్ర సమావేశాలకు వేదికగా మారింది. పుతిన్ వంటి అత్యున్నత అతిథికి ఇక్కడ ఆతిథ్యం ఇవ్వడం భారతీయ దౌత్యానికి, గౌరవానికి ప్రతీక.
నిర్వహణ: హైదరాబాద్ హౌస్ యొక్క క్యాటరింగ్ మరియు నిర్వహణ సేవలను ఇండియా టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ నిర్వహిస్తుంది.

**భారత్-రష్యా మైత్రి శిఖరం: 25కు పైగా ఒప్పందాలు ఖరారు!**
**రక్షణ రంగంలో కీలక ఒప్పందాలు**
భారతదేశ రక్షణ అవసరాలలో రష్యా ప్రధాన భాగస్వామిగా ఉంది. ఈ పర్యటనలో సైనిక, సాంకేతిక సహకారాన్ని మరింత పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు:
**ఎస్-400 క్షిపణి వ్యవస్థ:** భారత్ కొనుగోలు చేసిన అధునాతన గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400 (ఎస్ -400) క్షిపణులకు సంబంధించి మరికొన్ని





రెజిమెంట్లు కొనుగోలు చేసే విషయంపై ఒప్పందం కుదిరింది. రష్యా నుంచి పూర్తి స్థాయిలో ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.
**కొత్త తరం రక్షణ వ్యవస్థలు:** భారతదేశం రష్యా నుంచి అత్యంత అధునాతన క్షిపణి వ్యవస్థ ఎస్-500 (%ా%-500) కొనుగోలు, అలాగే ఆధునిక ఐదవ తరం యుద్ధ విమానం సుఖోయ్-57 (ఎస్ యు -57) కొనుగోలు విషయాలపై చర్చలు జరిగాయి.
**సైనిక సాంకేతిక సహకారం:** రక్షణ రంగంలో సాంకేతికత పంచుకోవడం, ఉమ్మడి ఉత్పత్తి, మరియు సైనిక విడిభాగాల సరఫరా వంటి అంశాలపై ఒప్పందాలు జరిగాయి.

**ఆర్థికం, వాణిజ్యం, మానవ వనరుల ఒప్పందాలు :** వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ సదస్సులో పలు నిర్ణయాలు తీసుకున్నారు.
**వాణిజ్య లక్ష్యం**: 2030 నాటికి ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 100 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.
**రూపీ-రూబుల్ విధానం:** అమెరికా ఆంక్షల ప్రభావం లేకుండా, ఇరు దేశాల మధ్య సులభంగా వాణిజ్యం జరగడం కోసం, రూపాయి-రూబుల్ అనుసంధానం మరియు వాణిజ్య చెల్లింపుల విధానాన్ని పటిష్టం చేయడంపై ఒప్పందం కుదిరింది.
**మానవ వనరుల ఒప్పందం:** భారత్ నుంచి రష్యాకు నైపుణ్యం కలిగిన మానవ వనరుల (65 వేల మంది ఇంజనీర్లు, డాక్టర్లు, ఫైర్ ఫైటర్లు) తరలింపునకు సంబంధించిన కీలక ఒప్పందంపై సంతకాలు జరిగాయి.
**సహకారం విస్తరణ:** సాంస్కృతికం, ఇంధనం, అంతరిక్షం, ఆర్కిటిక్ రంగం, ఉన్నత విద్య, టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ఉమ్మడి ఒప్పందాలు కుదిరాయి.

**అంతర్జాతీయ వేదికపై సహకారం**
యు ఎన్ ఎస్ సి , ఎన్ ఎస్ జి మద్దతు: భారతదేశం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి(యు ఎన్ ఎస్ సి) లో శాశ్వత సభ్యత్వం, అణు సరఫరాదారుల బృందం (ఎన్ ఎస్ జి)లో సభ్యత్వం పొందేందుకు రష్యా నుంచి పూర్తి మద్దతు లభించింది.
**ఆసియా-పసిఫిక్ సలహా:** ప్రపంచంలోని క్లిష్ట పరిస్థితులు, ముఖ్యంగా ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో సవాళ్లను ఎదుర్కోవడానికి ఇరు దేశాలు పరస్పరం సహకరిం చుకోవాలని, సలహాలు ఇచ్చుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ ఒప్పందాలు రాబోయే కాలంలో భారత్-రష్యా మైత్రీ బంధాన్ని మరింత దృఢంగా, వ్యూహాత్మకంగా ముందుకు నడిపించనున్నాయి.

**భారత్-రష్యా రక్షణ వాణిజ్య చరిత్ర:**
**సోవియట్ యుగం (1960-1991)**
నాన్-అలైన్మెంట్ వైఖరి: స్వాతంత్ర్యం తర్వాత, భారతదేశం అమెరికా మరియు సోవియట్ యూనియన్ నేతృత్వంలోని రెండు శక్తుల కూటములలో చేరకుండా అలీన విధానాన్ని అవలంబించింది. అయితే, అమెరికా పాకిస్తాన్కు మద్దతు ఇవ్వడంతో, భారత్ సోవియట్ యూనియన్ వైపు మొగ్గు చూపింది.
**1960లలో ప్రారంభం:** రక్షణ పరికరాల కోసం భారతదేశం సోవియట్ యూనియన్పై ఆధారపడటం 1960వ దశకం మధ్యలో ప్రారంభమైంది.
**1971 మైలురాయి:** 1971లో ఇరు దేశాల మధ్య కుదిరిన శాంతి, మైత్రి మరియు సహకార ఒప్పందం రక్షణ బంధాన్ని పటిష్టం చేసింది. ఇది 1971 ఇండో-పాక్ యుద్ధంలో భారత్కు పరోక్షంగా చాలా సహాయపడింది.
**సామగ్రి సరఫరా:** సోవియట్ యూని యన్ భారతదేశానికి తక్కువ ధరలకు, సులభమైన వాయిదాల పద్ధతిలో అత్యాధునిక యుద్ధ విమానాలు, ట్యాంకులు, జలాంతర్గాములు మరియు ఇతర ఆయుధాలను సరఫరా చేసింది.భారత సాయుధ దళాల ప్రధాన బలం మిగ్ యుద్ధ విమానాలు, టీ-సిరీస్ ట్యాంకులు మరియు క్షిపణి వ్యవస్థలు సోవియట్ యూనియన్ నుంచే వచ్చాయి.

**రష్యన్ భగవద్గీత బహుమతి**
ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు పుతిన్‌కు ఒక అద్భుతమైన బహుమతిని అందజేశారు. పుతిన్ కోసం ప్రత్యేకంగా తయారు చేయబడిన రష్యన్ భాషలోకి అనువదించిన భగవద్గీత ప్రతిని మోదీ బహూకరించారు. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే గీత బోధనల గురించి మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. రష్యా అధ్యక్షుడు ఈ బహుమతి పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



**సోవియట్ విచ్ఛిన్నం తర్వాత (1991-ప్రస్తుతం)**
**నిరంతర భాగస్వామ్యం:** 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత, రష్యా దాని చారిత్రక రక్షణ సంబంధాన్ని కొనసాగించింది. సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, విడిభాగాల సరఫరాలో కొన్ని సమస్యలు తలెత్తినప్పటికీ, రష్యా భారతదేశానికి అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా స్థిరంగా ఉంది.
**కీలక కొనుగోళ్లు:**
**సుఖోయ్-30 ఎంకెఐ (ఎస్‌యు-30ఎంకెఐ):** భారత వైమానిక దళానికి వెన్నెముకగా నిలిచిన ఈ అధునాతన యుద్ధ విమానాలను రష్యా నుంచి కొనుగోలు చేసింది.
**ఐఎన్ఎస్ విక్రమాదిత్య :**రష్యా నుంచి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక.
**అకులా క్లాస్ జలాంతర్గామి :** రష్యా నుంచి లీజుకు తీసుకున్న అణు జలాంతర్గామి.
**ఉమ్మడి ఉత్పత్తి:** రెండు దేశాలు కేవలం అమ్మకాలు, కొనుగోళ్లకే పరిమితం కాకుండా, ఉమ్మడి పరిశోధన మరియు ఉత్పత్తి వైపు దృష్టి సారించాయి. దీనికి అత్యుత్తమ ఉదాహరణ బ్రహ్మోస్ సూపర్సోనిక్ క్రూయిజ్ క్షిపణి.
**ప్రస్తుత అవసరం:** ప్రస్తుతం, భారత సాయుధ దళాలలో దాదాపు 60% నుండి 70% వరకు ఆయుధాలు, పరికరాలు రష్యా మూలానికి చెందినవిగా ఉన్నాయి. అందుకే, ఈ వ్యవస్థల నిర్వహణ, విడిభాగాల సరఫరా కోసం భారతదేశం రష్యాపై ఇంకా ఆధారపడాల్సి ఉంది.
**ఎస్ -400 క్షిపణి వ్యవస్థ:** అత్యంత ముఖ్యమైన, ఇటీవలి ఒప్పందాలలో ఒకటి -ఎస్ -400400 ట్రయంఫ్ గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థ కొనుగోలు. ఇది భారత్కు మరింత వ్యూహాత్మక రక్షణ బలాన్ని చేకూర్చింది.
ఈ చారిత్రక నేపథ్యం కారణంగానే, అంతర్జాతీయ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, రష్యా అధ్యక్షుడి పర్యటన, రక్షణ మరియు వాణిజ్య ఒప్పందాలు భారతదేశానికి అత్యంత కీలకంగా మారాయి.

**మోదీ-పుతిన్ మైత్రి: అదనపు వ్యూహాత్మక ప్రయోజనాలు**
మోదీ - పుతిన్ మధ్య నెలకొన్న ప్రత్యేక బంధం, దౌత్య చర్చలను అనధికారిక, వేగవంతమైన ప్రక్రియగా మారుస్తుంది. వ్యక్తిగత పరిచయం మరియు పరస్పర గౌరవం కారణంగా, క్లిష్టమైన నిర్ణయాలను తీసుకోవడంలో ప్రభుత్వాల స్థాయిలో ఎదురయ్యే సాధారణ దస్త్రాల నిర్వహణ మరియు ఆలస్యాన్ని తగ్గించవచ్చు. ముఖ్యంగా, తక్షణ చర్యలు అవసరమయ్యే సంక్షోభ సమయాలలో (ఉదాహరణకు, భారతీయ పౌరుల తరలింపు లేదా అత్యవసర రక్షణ సరఫరా వంటివి), నేరుగా ఉన్నత స్థాయిలో సంప్రదింపులు జరిపే అవకాశం లభిస్తుంది. ఈ చొరవతో కూడిన విధానం, ద్వైపాక్షిక సంబంధాల డైనమిక్స్ను మెరుగుపరుస్తుంది, ఇతర దేశాలతో పోలిస్తే భారత-రష్యా సంబంధాలలో చర్యల వేగాన్ని పెంచుతుంది.
ఈ స్నేహం ఇరు దేశాలకు సాంకేతిక సహకారం మరియు మానవ వనరుల భాగస్వామ్యంలో కొత్త మార్గాలను తెరుస్తుంది. రష్యా, ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలు, అణు శక్తి మరియు అధునాతన ఐటీ సాంకేతికతలలో అపారమైన అనుభవాన్ని కలిగి ఉంది. ఈ వ్యక్తిగత బంధం వల్ల, భారత్ యొక్క 'మేక్ ఇన్ ఇండియా' మరియు డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలకు మద్దతుగా, రష్యా తన అత్యంత సున్నితమైన సాంకేతికతలను పంచుకోవడానికి మరింత సిద్ధంగా ఉంటుంది. ఇటీవల కుదిరిన నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికులను రష్యాకు తరలించే ఒప్పందం కూడా ఈ ఉన్నత స్థాయి వ్యక్తిగత చొరవ వల్లే సులభతరమైంది. దీని ద్వారా భారతీయ శ్రామికశక్తికి కొత్త అంతర్జాతీయ అవకాశాలు లభించగా, రష్యాకు మానవ వనరుల కొరత తీరుతుంది.
భారతదేశం ఆసియాలో మరియు ఆఫ్రికాలో తన ప్రభావాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో, పుతిన్-మోదీల స్నేహం వల్ల బహుళపక్ష ప్రపంచంలో భారత్కు వ్యూహాత్మక మద్దతు లభిస్తుంది. రష్యా ఒక శాశ్వత ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సభ్య దేశంగా ఉండటం వల్ల, భారత్ తన ప్రాంతీయ లక్ష్యాలను (ఉదాహరణకు, అంతర్జాతీయ ఉత్తర-దక్షిణ రవాణా కారిడార్ - ఐ ఎన్ ఎస్ టి సి ప్రాజెక్టును వేగవంతం చేయడం) సాధించడానికి మరియు మధ్య ఆసియాలో తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి రష్యా మద్దతును సమర్థవంతంగా ఉపయోగించుకోవచ్చు. ఈ పరస్పర మద్దతు ఇరు దేశాలకు బహుళ-ధృవ ప్రపంచం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పడానికి, తద్వారా పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని సమతుల్యం చేయడానికి దోహదపడుతుంది. ఈ విధంగా, ఇద్దరు నేతల మధ్య ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యం దౌత్యపరమైన లాభాలను మించి, కొత్త వ్యూహాత్మక సహకార రంగాలను తెరిచే సాధనంగా మారుతుంది.
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటన, ప్రధాని నరేంద్ర మోదీతో ఆయనకు ఉన్న వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని మరియు ఇరు దేశాల మధ్య ఉన్న దశాబ్దాల వ్యూహాత్మక మైత్రి బంధాన్ని మరోసారి ప్రపంచానికి చాటింది. ఈ పర్యటన కేవలం ఒక దౌత్య లాంఛనం మాత్రమే కాదు, క్లిష్టమైన అంతర్జాతీయ పరిస్థితులలోనూ భారత్ మరియు రష్యాలు ఒకరికొకరు నిలదొక్కుంటాయని ఇచ్చిన స్పష్టమైన హామీ.
ఒకవైపు హైదరాబాద్ హౌస్ వంటి చారిత్రక, ప్రతిష్టాత్మక వేదికపై కీలక ద్వైపాక్షిక చర్చలు జరగడం, మరోవైపు రక్షణ, ఇంధనం, సాంకేతిక రంగాలలో 25కు పైగా ఒప్పందాలు కుదరడం, ఇరు దేశాలు తమ భవిష్యత్తు భాగస్వామ్యాన్ని మరింత సుదూర లక్ష్యాలతో నిర్దేశించుకున్నాయని రుజువు చేసింది. పుతిన్ పర్యటనలో ప్రధాని మోదీ చూపిన అపూర్వ ఆతిథ్యం, ఒకే కారులో ప్రయాణించడం వంటి అరుదైన దృశ్యాలు పరస్పర నమ్మకాన్ని సూచిస్తాయి.
ఈ మైత్రి, భారతదేశానికి రక్షణ సామర్థ్యాల స్థిరత్వం మరియు శక్తి భద్రతకు భరోసా ఇస్తుంది. అదే సమయంలో, ప్రపంచ రాజకీయాలలో ఏ ఒక్క కూటమిపైనా ఆధారపడకుండా, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని భారత్ పటిష్టంగా కొనసాగించడానికి రష్యా మద్దతు ఒక బలమైన అండగా నిలుస్తుంది. భవిష్యత్తులోనూ భారత్-రష్యా సంబంధాలు ఆర్థిక, సాంకేతిక, మరియు వ్యూహాత్మక రంగాలలో కొత్త శిఖరాలను అధిరోహించడానికి ఈ శిఖరాగ్ర సమావేశం ఒక బలమైన పునాదిని వేసింది.

**తేజస్విని -హైదరాబాద్**

## కీలక ఒప్పందాలు ఇవే!

- **ఇంధన సరఫరా :** రష్యా భారతదేశానికి నిరంతరాయంగా ఇంధన సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. పుతిన్ మాట్లాడుతూ, "అభివృద్ధి చెందుతున్న భారత ఆర్థిక వ్యవస్థ కోసం ఇంధనాన్ని నిరంతరాయంగా రవాణా చేయడానికి మేము" సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.
- **పారిశ్రామిక సహకారం :** రష్యాలో యూరియా ప్లాంట్ను స్థాపించడానికి భారత కంపెనీలు, రష్యాకు చెందిన యూరల్కెమ్తో ఒప్పందం చేసుకున్నాయి.
- **ఆహార భద్రత - వినియోగదారుల రక్షణ :** భారతదేశానికి చెందిన ఎఫ్ఎస్ఎస్ఏఐ, రష్యాకు చెందిన వినియోగదారుల రక్షణ సంస్థ మధ్య ఒప్పందం కుదిరింది.
- **ఆరోగ్య రంగం :** వైద్యం, ఆరోగ్య సంరక్షణలో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరుదేశాల మధ్య అవగాహన ఒప్పందాలు కుదిరాయి.
- **పోర్టు అండ్ షిప్పింగ్ :** సీ లాజిస్టిక్స్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి భారత్, రష్యాలు ఎంవోయూపై సంతకాలు చేశాయి.
- **వలసలు :** ఇరుదేశాల మధ్య వలసలు, మొబిలిటీని సులభతరం చేసేందుకు కూడా భారత్, రష్యాలు ఓ అంగీకారానికి వచ్చాయి.
- వీటికి అదనంగా, కొత్త అంతర్జాతీయ లాజిస్టిక్స్ మార్గాలను నిర్మించడానికి రష్యా, భారత్తో కలిసి పనిచేస్తోందని పుతిన్ అన్నారు. చిన్న మాడ్యూలర్ న్యూక్లియర్ రియాక్టర్లు, తేలియాడే అణు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణంలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# రస్సెల్ మౌనభంగం






హైదరాబాద్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నుంచి తన ఆకస్మిక రిటైర్మెంట్ పై వెస్టిండీస్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ తన మౌనాన్ని వీడి, ఈ నిర్ణయం వెనుక ఉన్న అసలు కారణాన్ని వివరించాడు. 12 సీజన్లు ఫ్రాంచైజీతో గడిపిన తర్వాత డిసెంబర్లో జరిగే ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు ఈ కరేబియన్ ఆల్ రౌండర్ను కోల్కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) విడుదల చేసింది. ఆ తర్వాత, వేలంలో లేదా మరేదైనా ఫ్రాంచైజీలో అతని కోసం బిడ్డింగ్ యుద్ధాన్ని ప్రారంభించేందుకు కెకెఆర్ అతన్ని తిరిగి తీసుకువస్తుందని చాలామంది భావించారు. అయితే, రస్సెల్ టోర్నమెంట్ నుండి తన షాకింగ్ రిటైర్మెంట్ను ప్రకటించాడు. ఇటీవల, ఈ అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ ఐపీఎల్ నుండి వైదొలగాలని తాను తీసుకున్న నిర్ణయం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించాడు. ఐపీఎల్లో ఆడుతున్నప్పుడు తాను ఎదుర్కొన్న సవాళ్లను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. "ఖచ్చితంగా. ఇది ఆటల సంఖ్య మరియు ప్రయాణాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వీలైనంత త్వరగా కోలుకోవాలని మరియు తాజాగా ఉండటానికి మరియు మీ శరీరాన్ని నిర్వహించడానికి, ప్రాక్టీస్ సెషన్లను మరియు జిమ్లో మీ పనిభారాన్ని నిర్వహించడానికి మీరు నిర్ధారించుకోవాలి. మీరు ఖచ్చితంగా ప్రాక్టీస్ చేయాలి, మీరు జిమ్కు వెళ్లాలి, కానీ ఎక్కువగా చేయకూడదని కూడా నిర్ధారించుకోవాలి. వంటి పెద్ద లీగ్తో, ఆల్ రౌండర్గా ఇది నాకు ఎల్లప్పుడూ సవాలుతో కూడుకున్నది. మరియు నేను నా తరపున మాత్రమే మాట్లాడగలను, ఎందుకంటే బ్యాటింగ్, బౌలింగ్ చేయడం మరియు తరువాత మీరు కొన్ని క్యాచింగ్ మరియు ఫీల్డింగ్ పనులు చేసేలా చూసుకోవడం – ఇది ఎల్లప్పుడూ సవాలుతో కూడుకున్నది. ఈ లీగ్ చాలా పెద్దదని నేను భావిస్తున్నాను, మీ ఉత్తమ ప్రదర్శన ఎల్లప్పుడూ చేతిలో ఉండేలా చూసుకోవాలి, "అని రస్సెల్ క్రిక్బజ్తో అన్నారు. తాను ఎప్పుడూ బ్యాటర్గా మాత్రమే ఆడతానని ఊహించుకున్నానని మరియు రెండు నైపుణ్యాలపై దృష్టి పెడతానని రస్సెల్ ఇంకా చెప్పాడు. "నేను దాని గురించి ఎప్పుడూ ఆలోచించలేదు, ఎందుకంటే నా బ్యాటింగ్ నా బౌలింగ్కు మరియు నా బౌలింగ్ నా బ్యాటింగ్కు పూరకంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఒక ఆటలో కనీసం రెండు ఓవర్లు బౌలింగ్ చేయడానికి నేను ఎల్లప్పుడూ ఎదురు చూస్తాను. నేను బాగా బౌలింగ్ చేస్తే, నా బ్యాటింగ్ స్వయంచాలకంగా ప్రవహిస్తుంది మరియు అది నాకు చాలా ముఖ్యం," అని అతను జోడించాడు.

రస్సెల్ నుండి రిటైర్ అయినప్పటికీ, అతను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర 20 లీగ్లలో ఆడటం కొనసాగిస్తాడు. అతను మొత్తం 140 మ్యాచ్లు ఆడాడు, 174.18 ఉరుములతో కూడిన స్ట్రైక్ రేట్తో 2,651 పరుగులు సాధించాడు.

కనీసం 1000 బంతులు ఎదుర్కొన్న ఆటగాడికి ఈ సంఖ్య అత్యధిక స్ట్రైక్ రేటును సూచిస్తుంది. 2015 మరియు 2019 ఎడిషన్లలో రస్సెల్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. రెండు ఎడిషన్లలోనూ అతను అత్యంత విలువైన ఆటగాడిగా ఎంపికయ్యాడు. అలాగే, అతను 2014 మరియు 2024లో తో వరుసగా రెండు టైటిళ్లను గెలుచుకున్నాడు.

# షఫాలీ విజయగాథ




భారత బ్యాట్స్మన్ షఫాలీ వర్మ జాతీయ జట్టులోకి తిరిగి రావడం ఒక అద్భుత కథగా మారుతోంది. ప్రపంచ కప్ ఫైనల్లో వీరోచిత ఆట ఆడిన తర్వాత, మహిళల ప్రపంచ కప్ ఫైనల్లో మ్యాచ్ విన్నింగ్ వీరోచిత ప్రదర్శన తర్వాత నవంబర్ కోసం షార్ట్లిస్ట్ చేయబడిన అభ్యర్థులలో షఫాలీ పేరు పెట్టారు. ప్రపంచ కప్ ఫైనల్లో గాయం స్థానంలో జట్టులోకి ఎంపికైన షఫాలీ, 87 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసి, టోర్నమెంట్ చరిత్రలో భారత్ తొలిసారి టైటిల్ గెలవడానికి సహాయపడింది. పెద్ద దశలో ఆమె ప్రతిభకు ధన్యవాదాలు, ఆమె ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పొందింది. ఇప్పుడు, నెలవారీ గౌరవాలలో ఉండే పేర్లలో ఆమె షార్ట్లిస్ట్ చేయబడింది. షఫాలీతో పాటు, యుఎఇ కెప్టెన్ ఇషా ఓజా మరియు థాయిలాండ్కు చెందిన వర్ధమాన స్టార్ తిపట్చా పుట్టావాంగ్ నామినేషన్లలో ఉన్నారు. బ్యాంకాక్లో జరిగిన ఉమెన్స్ ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీలో ఇద్దరూ అద్భుతంగా రాణించారు. ఓజా టోర్నమెంట్లో 187 పరుగులు సాధించి, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ను గెలుచుకోవడానికి ఏడు వికెట్లు కూడా తీసుకుంది. ఈ మ్యాచ్లో పుతావాంగ్ 15 వికెట్లతో సంయుక్తంగా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా నిలిచింది, ఇందులో టైటిల్ విజేతగా నిలిచిన నాలుగు వికెట్లు కూడా ఉన్నాయి. పురుషుల షార్ట్లిస్ట్ గౌరవాలలో ముగ్గురు అత్యుత్తమ ప్రదర్శనకారులు ఉన్నారు. దక్షిణాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ తన జట్టును వారి సొంత మైదానంలో భారతదేశంపై టెస్ట్ సిరీస్ విజయానికి నడిపించాడు, 8.94 బౌలింగ్ సగటుతో 17 వికెట్లు తీసుకున్నాడు. బంగ్లాదేశ్కు చెందిన తైజుల్ ఇస్లాం కూడా నామినేషన్లో పేరు పొందాడు, అతను తన జట్టును ఐర్లాండ్పై 2–0 టెస్ట్ సిరీస్ విజయానికి నడిపించాడు, సిరీస్లో 13 వికెట్లు తీసుకున్నాడు. పాకిస్తాన్కు చెందిన మహ్మద్ నవాజ్ కూడా ప్రభావవంతమైన పరుగులు మరియు ఆటను మార్చే స్పెల్లతో అన్ని ఫార్మాట్లలో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చాడు. షఫాలి 10 ఇన్నింగ్స్లలో 63 సగటుతో 567 టెస్ట్ పరుగులు చేసింది, ఇందులో ఒక సెంచరీ మరియు మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఆమె నుండి 24.70 సగటు మరియు 86.46 స్ట్రైక్ రేట్తో 741 పరుగులు చేసింది. క్రికెట్లో, అతను 131.03 స్ట్రైక్ రేట్తో 2221 పరుగులు సాధించాడు.

# స్మృతి పెళ్లి గోల





భారత మహిళా క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన పేరు గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. ఐసీసీ మహిళల వన్డే వరల్డ్కప్–2025లో భారత్ విజేతగా నిలవడం ఇందుకు ఓ కారణం అయితే.. అర్ధంతరంగా ఆమె పెళ్లి ఆగిపోవడం మరో కారణం. సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్ తో ప్రేమలో ఉన్నట్లు గతేడాది స్మృతి వెల్లడించింది. టీమ్ టూర్లకు సైతం అతడిని స్మృతి వెంట తీసుకువెళ్లేది. ఈ క్రమంలో వన్డే వరల్డ్కప్ టోర్నీ ముగిసిన తర్వాత స్మృతి ఇండోర్ (పలాష్ స్వస్థలం) కోడలు కాబోతోందంటూ పలాష్ ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు.

తన వేలికి ఉన్న ఉంగరాన్ని చూపిస్తూ..

అందుకు తగ్గట్లుగానే వరల్డ్కప్ గెలిచిన తర్వాత.. తాము నిశ్చితార్థం చేసుకున్న విషయాన్ని ధ్రువీకరిస్తూ.. స్మృతి మంధాన తన వేలికి ఉన్న ఉంగరాన్ని చూపిస్తూ సహచర ఆటగాళ్లతో కలిసి వీడియో విడుదల చేసింది. అనంతరం పలాష్ సైతం స్మృతి వేలికి ఉంగరాన్ని తొడుగుతూ ఆమెకు ప్రపోజ్ చేసిన వీడియోను షేర్ చేశాడు. ఘనంగా వేడుకలుఆ తర్వాత స్మృతి– పలాష్ హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలు కూడా ఘనంగా జరిగాయి. అయితే, మరికొన్ని గంటల్లో పెళ్లి ఉందనగా స్మృతి తండ్రి శ్రీనివాస్ మంధాన ఛాతీ నొప్పితో ఆస్పత్రిలో చేరారు. దీంతో వివాహాన్ని నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్మృతి మేనేజర్ వెల్లడించారు.

అకస్మాత్తుగా ఆగిన పెళ్లి.. అనుమానాలు : అయితే, ఆ తర్వాత పలాష్ ముచ్చల్ కూడా ఆస్పత్రిలో చేరడం.. అతడు తనతో అసభ్యకర రీతిలో చాట్ చేశాడంటూ ఓ అమ్మాయి స్క్రీన్షాట్లు షేర్ చేయడం అనుమానాలు రేకెత్తించాయి. ఈ క్రమంలో స్మృతిని పలాష్ మోసం చేశాడంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగగా.. ఇరు కుటుంబాలు మౌనం వహించాయి.

భిన్న స్పందనలు : ఈ క్రమంలో త్వరలోనే స్మృతితో తన కుమారుడి వివాహం జరుగనుందని పలాష్ తల్లి అమితా వెల్లడించగా.. స్మృతి సోదరుడు శ్రవణ్ మాత్రం పెళ్లికి సంబంధించిన తాము కొత్త తేదీ ఫిక్స్ చేయలేదని స్పష్టం చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో స్మృతి మంధాన శుక్రవారం తొలిసారిగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది.

రింగ్ తీసేసిన స్మృతి?

ఓ ప్రముఖ బ్రాండ్ కోసం చేసిన యాడ్లో స్మృతి.. తన వరల్డ్కప్ విన్నింగ్స్ మూమెంట్స్ గురించి మాట్లాడింది. ఇందులో స్మృతి వేలికి ఎంగేజ్మెంట్ రింగ్ కనిపించలేదు. దీంతో ఆమె నిశ్చితార్థాన్ని రద్దు చేసుకుందని కొంతమంది నెటిజన్లు పేర్కొంటున్నారు. అయితే, ఈ యాడ్ ఎంగేజ్మెంట్కు ముందే షూట్ చేశారని ఆమె అభిమానులు కౌంటర్ ఇస్తున్నారు. ఏదేమైనా స్మృతి ముఖం కళ తప్పినట్లు కనిపిస్తోందని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. కాగా పెళ్లి వాయిదా పడిన వెంటనే స్మృతి.. తన వివాహ వేడుకలు, ఎంగేజ్మెంట్ రివీల్ వీడియోలను డిలీట్ చేయడం గమనార్హం.

# తెలంగాణకు నాలుగు పతకాలు



స్కూల్గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్జీఎఫ్ఐ) జాతీయ స్విమ్మింగ్ చాంపియన్షిప్లో తెలంగాణ స్విమ్మర్లు నాలుగు పతకాలు సాధించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఈ పోటీల్లో అండర్–19 బాలుర విభాగంలో సుహాస్ ప్రీతమ్ 200 మీటర్ల బ్యాక్స్ట్రోక్లో స్వర్ణ పతకం గెలిచాడు. సుహాస్ 2 నిమిషాల 06.28 సెకన్లలో రేసును ముగించి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. కేరళ తరఫున బరిలోకి దిగిన ఆంధ్రప్రదేశ్ స్విమ్మర్ మొంగం తీర్థ సామ (2ని:11.24 సెకన్లు) కాంస్య పతకాన్ని సొంతం చేసుకున్నాడు. అండర్–19 బాలుర 400 మీటర్ల వ్యక్తిగత మెడ్లేలో తెలంగాణకు చెందిన ధూళిపూడి వర్షిత్ (4ని:40.41 సెకన్లు) రజత పతకం సంపాదించాడు. ఆంధ్రప్రదేశ్కు చెందిన మొంగం తీర్థ సామ (4ని:39.85 సెకన్లు) స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. అండర్–17 బాలుర 50 మీటర్ల బటర్ఫ్లైలో తెలంగాణకు చెందిన ఇషాన్ దాస్ (25.93 సెకన్లు) రజతం, గౌతమ్ శశివర్ధన్ (26.25 సెకన్లు) కాంస్యం సాధించారు.

# అంజలి రజత విజయం



అంబాలా: టీ అమ్మేవారి కుమార్తె అంజలి, హర్యానాలోని అంబాలా జిల్లాకు మాత్రమే కాకుండా, టీం ఇండియా రజత పతకాన్ని గెలుచుకున్న మహిళల జూనియర్ ట్రోఫీ కాంటినెంటల్ ఫేజ్–ఆసియా టోర్నమెంట్లో తన అద్భుతమైన ప్రదర్శన ద్వారా మొత్తం దేశానికే కీర్తిని తెచ్చిపెట్టింది. ఈ పోటీలో తొమ్మిది దేశాల జట్లు పాల్గొన్నాయి. టీం ఇండియా రెండవ స్థానంలో నిలవగా, ఉజ్బెకిస్తాన్ మొదటి స్థానంలో నిలిచింది. ఈ టోర్నమెంట్ నవంబర్ 24 నుండి 28 వరకు థాయిలాండ్లోని సుఫాన్ బురిలో జరిగింది. అంజలి సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గానికి చెందినది. ఆమె తండ్రి టీ అమ్మేవాడు మరియు ఆమె తల్లి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తుంది. బీహార్కు చెందిన ఆమె కుటుంబం గత 30 సంవత్సరాలుగా అంబాలాలోని లాల్కుర్తి ప్రాంతంలో నివసిస్తోంది. "ఆర్థిక ఇబ్బందులతో పోరాడుతున్నప్పటికీ, నా తల్లిదండ్రులు ఎల్లప్పుడూ నాకు క్రీడల పట్ల ఉన్న మక్కువకు మద్దతు ఇచ్చారు, వారు చేయగలిగిన విధంగా నాకు సహాయం చేశారు" అని అంజలి చెప్పారు. అంబాలాలోని %ాణ% కళాశాల విద్యార్థిని అంజలి 11 సంవత్సరాల వయస్సులో హ్యాండ్బాల్ ఆడటం ప్రారంభించింది మరియు ప్రతి ఉదయం మరియు సాయంత్రం తన చదువుతో పాటు దాదాపు మూడు గంటలు ప్రాక్టీస్ చేస్తుంది. గుజరాత్లోని ఇంటర్నేషనల్ క్యాంప్లో శిక్షణ పొందడం ఆమె నైపుణ్యాలను మరింత పదును పెట్టింది, తద్వారా ఆమె అంతర్జాతీయ స్థాయికి చేరుకుంది. ఆమె అనేక రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో పతకాలు గెలుచుకుంది. తన ప్రయాణాన్ని పంచుకుంటూ, అంజలి ఉత్తరప్రదేశ్లోని అలీఘర్లో జరిగిన ప్రత్యేక శిక్షణా శిబిరంలో ఎంపికయ్యానని, అక్కడ ఒక నెల పాటు చాలా కష్టపడి పనిచేశానని చెప్పారు. ఆమె ప్రదర్శన ఆధారంగా, సెలెక్టర్లు ఆమెను టీమ్ ఇండియాలో చేర్చారు. ఆ తర్వాత ఆమె థాయిలాండ్కు వెళ్లి మహిళల జూనియర్ ట్రోఫీ కాంటినెంటల్ ఫేజ్–ఆసియా టోర్నమెంట్లో అసాధారణంగా రాణించింది. తన స్వస్థలానికి తిరిగి వచ్చిన తర్వాత, అంజలి తన కుటుంబంతో కలిసి రాష్ట్ర హోం మరియు ఆరోగ్య మంత్రి అనిల్ విజ్ను కలిశారు. మంత్రి అంజలిని అభినందించారు మరియు ఆమెకు ఉజ్వల భవిష్యత్తును కోరుకున్నారు. "అంజలి పోరాటం మరియు అభిరుచి ప్రతి క్రీడాకారిణికి ప్రేరణ" అని విజ్ అన్నారు. "నా తదుపరి లక్ష్యం భారతదేశం కోసం బంగారు పతకం గెలవడం మరియు ఒక రోజు ఒలింపిక్స్లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం. నా ప్రయాణంలోని ప్రతి అడుగులోనూ నా తల్లిదండ్రులు నాకు మద్దతు ఇచ్చారు. మంత్రి విజ్ను కలవడం మరియు ఆశీర్వాదాలు పొందడం ఒక అద్భుతమైన అనుభవం."

# అబుదాబి జీపీపై నోరిస్ మాట




ఈ సీజన్ ఫార్ములావన్ చాంపియన్షిప్ కోసం జట్టు సహచరుడు పియాస్ట్రితో ఎలాంటి మంతనాలు ఉండవని లాండో నోరిస్ వ్యాఖ్యానించాడు. మెక్లారెన్ డ్రైవర్లలో నోరిస్ 408 పాయిం ట్లతో అగ్రస్థానంలో ఉండగా, ఆస్కార్ పియాస్ట్రి 392 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. గత ఆదివారం ఖతర్ గ్రాండ్ప్రి గెలుపొందడంతో రెడ్బుల్ రేసర్ వెర్స్టాపెన్ (396) రెండో స్థానంలోకి దూసుకు రావడంతోనే ఈ సీజన్ 'ఫార్ములా' ఆఖరి మజిలీకి చేరింది. ఈ ఆదివారం జరిగే అబుదాబి గ్రాండ్ప్రిపై రేసింగ్ ప్రియుల ఆసక్తిని పెంచింది.

ఈ రేసుకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో పియాస్ట్రి, వెర్స్టాపెన్లతో కలిసి నోరిస్ పాల్గొన్నాడు. 'నిజాయితీగా చెబుతున్నా... గెలవాలని నాకున్నా గెలిపించేందుకు సహకరించమని అడగను. దీనికి ఆస్కార్ ఒప్పుకుంటాడో లేదో తెలీదు. తప్పనిసరి అని నేను భావించను' అని నోరిస్ స్పష్టం చేశాడు. ఇద్దరు మెక్లారెన్ డ్రైవర్ల (పియాస్ట్రి, నోరిస్)లో నోరిస్కే టైటిల్ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎంతలా అంటే అబుదాబిలో వెర్స్టాపెన్ గెలిచినా కూడా నోరిస్ టాప్–3లో ఉంటే చాలు మెక్లారెన్ జట్టు 17 ఏళ్ల తర్వాత ఫార్ములావన్ విజేతగా నిలుస్తుంది. 2008లో హామిల్టన్ తర్వాత మరే మెక్లారెన్ డ్రైవర్ విజేతగా నిలువలేకపోయాడు. మరోవైపు వెర్స్టాపెన్ మాట్లాడుతూ ఆఖరి రేసులో ఏమైనా జరగొచ్చని, రేసు ఆషామాషీగా ఉండబోదని చెప్పాడు.

# 2026 వరల్డ్ కప్ డ్రా సెట్స్




ఫిఫా ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్ ఫైనల్ డ్రా శుక్రవారం వాషింగ్టన్, జరుగుతుంది, క్రీడలోని ప్రముఖులు ఈ ఈవెంట్ను అలంకరించనున్నారు. భారత కాలమానం ప్రకారం డ్రా జరుగుతుంది మరియు మెగా ఈవెంట్ కోసం నాలుగు జట్ల చొప్పున 12 గ్రూపుల కూర్పును ఖరారు చేస్తారు, వచ్చే ఏడాది , కెనడా మరియు మెక్సికోలు 48 జట్లతో నిర్వహించనున్నాయి. మార్క్యూ ఫుట్బాల్ టోర్నమెంట్ జూన్ 11 నుండి ప్రారంభమవుతుంది. గ్రూపులను ఖరారు చేసిన తర్వాత, ఫిఫా డిసెంబర్ 6న వాషింగ్టన్లో జరిగే మరో ఈవెంట్లో వేదికలు మరియు కిక్–ఆఫ్ సమయాలతో కలిపి పూర్తి షెడ్యూల్ను ప్రచురిస్తుంది, ప్రకారం. ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్, ఆరుసార్లు ప్రీమియర్ లీగ్ మరియు ఇంగ్లీష్ దిగ్గజం మాంచెస్టర్ యునైటెడ్తో ఒకప్పుడు ఛాంపియన్స్ లీగ్ విజేత, డ్రా సమయంలో కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తాడు, దీనికి ప్రెజెంటర్ సామ్ జాన్సన్ మద్దతు ఇస్తాడు. ఈ కార్యక్రమానికి వివిధ క్రీడలకు చెందిన క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు, వారిలో నేషనల్ ఫుట్బాల్ లీగ్ గ్రేట్ టామ్ బ్రాడీ, ఏడుసార్లు సూపర్ బౌల్ ఛాంపియన్, ఐస్–హాకీ లెజెండ్ వేన్ గ్రెట్జ్కీ, మేజర్ లీగ్ బేస్బాల్ స్టార్ ఆరోన్ జడ్జ్ మరియు నేషనల్ బాస్కెట్బాల్ అసోసియేషన్ హాల్ ఆఫ్ ఫేమర్ షాకిల్ ఓ'నీల్, లేకర్స్ మరియు మయామి హీట్తో నాలుగుసార్లు ఛాంపియన్ మరియు రెండుసార్లు సూపర్ బౌల్ ఛాంపియన్ ఎలి మానింగ్ ఉన్నారు, అతను తన మొత్తం కెరీర్లో న్యూయార్క్ జెయింట్స్కు ప్రాతినిధ్యం వహించి, డ్రా ప్రారంభమయ్యే ముందు రెడ్ కార్పెట్ సెగ్మెంట్ను నిర్వహిస్తున్నాడు. 48 జట్లు వరకు 12 సమాన గ్రూపులుగా విభజించబడతాయి, ఒక్కొక్కటి నాలుగు మరియు టాప్ తొమ్మిది సీడ్లు, మూడు సహ–హోస్ట్లతో పాటు, పాట్ వన్లో భాగం అవుతాయి. ఆతిథ్య దేశాలు, మెక్సికో కెనడా మరియు ఇప్పటికే సంప్రదాయం ప్రకారం వారి గ్రూపులను అందుకున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ అర్జెంటీనా, స్పెయిన్, ఫ్రాన్స్ మరియు ఇంగ్లాండ్లతో కలిసి డ్రాలో టాప్–సీడ్ జట్లు మరియు పూల్ 1లో ఉన్నాయి. ఈ నాలుగు జట్లు కనీసం సెమీస్ వరకు ఒకరినొకరు ఎదుర్కోలేవు. ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్స్ బ్రెజిల్, క్రిస్టియానో రొనాల్డో పోర్చుగల్, నెదర్లాండ్స్, బెల్జియం మరియు నాలుగుసార్లు ఛాంపియన్స్ జర్మనీ డ్రా కోసం పాట్ వన్లో ఉన్నాయి. ఇంకా నిర్ణయించని ఆరు ప్లేఆఫ్ క్వాలిఫయర్లు పాట్ ఫోర్లో ఉంచబడ్డాయి. నాలుగుసార్లు ఛాంపియన్స్ ఇటలీ ప్లేఆఫ్ జట్లలో ఉన్నాయి మరియు వారు అర్హత సాధిస్తే పాట్ ఫోర్లో ముగుస్తుంది. అరంగేట్రం చేసిన ఉజ్బెకిస్తాన్ పాట్ 3లో భాగం కాగా, తోటి ఫస్ట్ టైమర్లు జోర్డాన్ మరియు కేప్ వెర్డే పాట్ 4లో ఉన్నారు.

ప్రపంచ కప్ 2026 పాట్స్ పాట్ 1: కెనడా, మెక్సికో, స్పెయిన్, అర్జెంటీనా, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, బ్రెజిల్, పోర్చుగల్, నెదర్లాండ్స్, బెల్జియం, జర్మనీపాట్ 2: క్రొయేషియా, మొరాకో, కొలంబియా, ఉరుగ్వే, స్విట్జర్లాండ్, జపాన్, సెనెగల్, ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ఈక్వెడార్, ఆస్ట్రియా, ఆస్ట్రేలియాపాట్ 3: నార్వే, పనామా, ఈజిప్ట్, అల్జీరియా, స్కాట్లాండ్, పరాగ్వే, ట్యునీషియా, ఐవరీ కోస్ట్, ఉజ్బెకిస్తాన్, ఖతార్, దక్షిణాఫ్రికాపాట్ 4: జోర్డాన్, కేప్ వెర్డే, కురాకో, ఘనా, హైతీ, న్యూజిలాండ్, నాలుగు యూరోపియన్ ప్లేఆఫ్ విజేతలు, ఇద్దరు ఇంటర్ కాంటినెంటల్ ప్లేఆఫ్ విజేతలు.

సూర్య www.suryaa.com

# సినిమా

## 'సైక్ సిద్ధార్థ' చాలా బావుంది అందరికీ నచ్చుతుంది



యంగ్ హీరో శ్రీనందు తన అప్‌కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాంకింగ్‌తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్‌రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీనందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్- స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్దార్థలో హై ఎనర్జీ ఎంటర్‌టైన్మెంట్ వుండబోతుంది. ఈ చిత్రంలో యామినిభాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. డిసెంబర్ 12న సైక్ సిద్ధార్థ గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమా నుంచి ధుమ్ తకుమ్ సాంగ్ లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో నిర్మాత సురేష్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నిర్మాత సురేష్‌బాబు మాట్లాడుతూ... స్పిరిట్ మీడియాలో తేజ అనే ఆయన మాతో కలిసి వర్క్ చేస్తుంటారు. ఒక సినిమా ఉంది. మీరు చూస్తే బావుంటుంది అని కోరారు. సరే ఇంటికి రమ్మని చెప్పాను. వరుణ్‌తో పాటు మరికొందరు వచ్చి సినిమా చూపించారు. చాలా డిఫరెంట్ పర్‌ఫెక్టివ్‌తో తీసిన సినిమా ఇది. హై ఎనర్జీతో ఇంతకుముందు చేయని విధంగా చిలా అద్భుతంగా చేశారు. కొన్ని సీన్స్‌లో నాకు తెగ నవ్వొచ్చింది. నందు నాకు పెళ్లిచూపులు అప్పటి నుంచి తెలుసు. ఏవీఎం వారి బ్యానర్ కింద ఎఫర్ట్స్ నెవర్ ఫెయిల్ అని రాస్తారు. శరవన్‌గారు నిన్న చనిపోయారు. ఆయనకి నా సంతాపం తెలియజేస్తున్నాను. ఇప్పుడు రానా అక్కడే ఉన్నారు. నందు వరుణ్ వీళ్ళందర్నీ చూస్తున్నప్పుడు నిజంగా వాళ్లు ఈ సినిమా కోసం ఎఫర్ట్ పెట్టారనిపించింది. చాలా పాషన్ తోచేశారు. చాలా రిస్క్ కూడా తీసుకున్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. రాఘవేంద్రరావుగారితో పాటు చాలా మందికి ఈ సినిమా చూపించాము. అందరు కూడా చాలా అప్రిషి యేట్ చేశారు. సినిమా చూపించారు. చాలా డిఫరెంట్ పర్స్ పెక్టివ్‌తో తీసిన సినిమా ఇది. హై ఎనర్జీతో ఇంతకుముందు చేయని విధంగా చాలా అద్భుతంగా చేశారు. కొన్సీన్స్‌లో నాకు తెగ నవ్వొచ్చింది. నందు నాకు పెళ్లిచూపులు అప్పటి నుంచి తెలుసు. ఏవీఎం వారి బ&c కింద ఎఫర్ట్‌స్ నెవర్ ఫెయిల్ అని రాస్తారు. శరవన్ నిన్న చనిపోయారు. ఆయ నకి నా సంతాపం తెలియజేస్తున్నాను. ఇప్పుడు రానా అక్కడే ఉన్నారు. నందు వరుణ్ వీళ్ళందర్నూస్తున్నప్పుడు నిజంగా వాళ్ళు ఈ సినిమా కోసం ఎఫర్ట్ పెట్టిపించింది. చాలా పాషన్‌తో చేశారు. చాలా రిస్క్ కూడా తీసుకున్నారు. చాలా హార్డ్ వర్క్ చేశారు. రాఘవేంద్రరావు గారితో పాటు చాలా మందికి ఈ సినిమా చూపించాము. అందరు కూడా చాలా అప్రిషియేట్ చేశారు.

## బాలీవుడ్

బాలీవుడ్ స్టార్స్ షారూఖ్ ఖాన్, కాజోల్ లీసెస్టర్ స్క్వేర్‌లో కొత్త కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ దర్శకుడు ఆదిత్య చోప్ర తెరకెక్కించి దిల్‌వాలే దుల్హనియా లేజాయెంగే సినిమా భారతీయ సినిమాల్లోనే అత్యంత ఆదరణ పొందిన సినిమాగా నిలిచింది. ఈ సినిమాలో రాజ్, సిమ్రాన్ పాత్రలను పోషించినందుకు వారి పాత్రలకు దక్కిన గౌరవమది. యష్ రాజ్ ఫిల్మ్స్‌లో 30 సంవత్సరాలను పూర్తి చేసుకున్న ఈ బ్లాక్ బస్టర్ మూవీలోని రాజ్, సిమ్రాన్ పాత్రలకు సంబంధించిన ఐకానిక్ స్టిల్‌ను కాంస్య

## దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే 30 వసంతాలు పూర్తి

విగ్రహంగా రూపొందించారు. ఈ విగ్రహం వరల్డ్ వైడ్‌గా దక్షిణాసియాలో ఈ చిత్రానికి ఉన్న శాశ్వతమైన పాప్ కల్చర్‌ను ప్రభావితం చేసేలా సెలబ్రేట్ చేస్తోంది. లండన్ లీసెస్టర్‌లో విగ్రహ రూపంలో ఆవిష్కరింపబడ్డ తొలి ఇండియన్ సినిమా ఇదే. హ్యారీ పోటర్, మేరి పాపిన్స్ ప్యాడింగ్టన్, సింగింగ్ ఇన్ ది రెయిన్ వంటి చార్మిత్రాత్మక చిత్రాల్లోని ప్రముఖ పాత్రలతో పాటు బ్యాట్ మ్యాన్, వండర్ ఉమెన్ వంటి వాటి సరసన ఇప్పుడీ విగ్రహం ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది.




## 'సిగ్మా' లో కేథరీన్ థ్రెసా స్పెషల్ సాంగ్

విజనరీ సుబాస్కరన్ నేతృత్వంలోని లైకా ప్రొడక్షన్స్, అద్భుతమైన సాంకేతిక నైపుణ్యం, వరల్డ్ వైడ్ ఎట్రాక్షన్ వుండే బిగ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే చిత్రాలని చేస్తోంది. జాసన్ సంజయ్ దర్శకత్వంలో యాక్షన్-అడ్వెంచర్ కామెడీ సిగ్మాను నిర్మాణ సంస్థ ప్రస్తుతం చిత్రీకరిస్తోంది. ఇందులో సందీప్ కిషన్ హీరో పాత్ర పోషిస్తున్నారు. షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఫరియా అబ్దుల్లా, రాజు సుందరం, అన్బు థాసన్, యోగ్ జాపీ, సంపత్ రాజ్, కిరణ్ కొండా, మగలక్ష్మి సుదర్శనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇందులో కొన్ని ప్రత్యేక అతిధి పాత్రలు వున్నాయి. బిగ్ స్కేల్, యూత్ వైబ్‌తో, సిగ్మా మోస్ట్ ఇంటెన్స్ యాక్షన్ అడ్వెంచర్‌గా మారుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్ కేథరీన్ థ్రెసా, సందీప్ కిషన్‌తో కలిసి డ్యాన్స్ చేయనుంది. అద్భుతమైన సౌండ్‌ట్రాక్‌లు, నేపథ్య స్కోర్‌లకు పేరుగాంచిన ఎస్ థమన్ పవర్ ఫుల్ ట్రాక్‌ను కంపోజ్ చేశారు, ఇది సినిమాకి ఒక హైలైట్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది. భారీ, కలర్ ఫుల్ సెట్‌లో చిత్రీకరించబడిన ఈ పాటలో సందీప్ కిషన్, కేథరీన్ థ్రెసా హై-ఎనర్జీ తో స్క్రీన్‌ను ఉగ్రూతలూగిస్తుంది. సిగ్మాలో సందీప్ కిషన్‌ను ఇంతకు ముందు ఎప్పుడూ చూడని యాక్షన్ పెర్సోనాలో కనిపించనున్నారు ఇటీవల విడుదలైన ఫస్ట్-లుక్ పోస్టర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తనదైన దారిలో నడిచే 'సిగ్మా' అనే మావెరిక్ హీరో చుట్టూ కథ తిరుగుతుంది. అతని పట్టుదల, సహనం, ఎవరూ ఊహించని పద్ధతుల్లో ఎదగడం థ్రిల్‌ని ఇస్తుంది. యంగ్ డైనమిక్ దర్శకుడు జేసన్ సంజయ్ సెన్సిబిలిటీలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకు లకు కొత్త అనుభూతిని అందించబోతోంది.



## 'శంబాలా' నైజాం హక్కులు పొందిన మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్

వర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ లేటెస్ట్ సినిమా శంబాలా. కెరీర్ ఆరంభం నుంచే డిఫరెంట్ కథా చిత్రాలు చేస్తూ వస్తున్న ఈ హీరో.. ఇప్పుడు మరో వైవిధ్యభరితమైన థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు ఎ మిస్టికల్ వరల్డ్ అనేది ట్యాగ్ లైన్.



యుగంధర్ ముని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాజశేఖర్ అన్నభిమొజు, మహీధర్ రెడ్డి కలిసి షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి పోస్టర్స్, వీడియోస్ వదిలి హైప్ పెంచేసిన టీమ్.. ఈ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో శంబాలా జర్నీలో ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి భాగమైంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి ఈ చిత్రానికి సంబంధించిన నైజాం హక్కులను భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకుంది. శంబాలా యూనిట్‌లో మైత్రీ వారు కూడా జాయిన్ కావడంతో సినిమాపై మరింత హైప్ పెరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇక శంబాలా శాటిలైట్, డిజిటల్ హక్కుల విషయానికి వస్తే.. ప్రముఖ ఓటీటీ సంస్థ ఆహా ఈ చిత్రానికి ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను పొందగా, జీ నెట్‌వర్క్ శాటిలైట్ ప్రసార హక్కులను సొంతం చేసుకుంది. ఇప్పటికే ప్రకటించినట్టుగా, మూన్‌షైన్ సినిమాస్ ఈ చిత్రాన్ని ఓవర్సీస్‌లో విడుదల చేయనుంది. దీంతో గ్లోబల్ లెవెల్‌లో కూడా మంచి రీచ్ అందుకోనుందని చెప్పుకోవచ్చు. ప్రస్తుతం శంబాలా ప్రమోషనల్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.

## 'వెంకటలచ్చిమి'గా పాయల్ రాజ్‌పుత్

'ఆర్‌ఎక్స్ 100' 'మంగళవారం' వంటి సినిమాలతో యూత్ ఆడియన్స్‌కు హాట్ ఫేవరేట్ హీరోయిన్‌గా మారిన పాయల్ రాజ్‌పుత్ ఈ సారి 'వెంకటలచ్చిమి' గెటప్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పాయల్ రాజ్‌పుత్ జన్మదినం సందర్భంగా డైరెక్టర్ ముని తెరకెక్కిస్తున్న ఆమె అప్ కమింగ్ మూవీ 'వెంకటలచ్చిమి' బర్త్ డే పోస్టర్ ను విడుదల చేశారు. పోస్టర్ చూస్తేనే సినిమా ఎంత ఇంటెన్స్‌గా, ఎంత థ్రిల్లింగ్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. రాజా,పవన్ బండ్రేడ్డి నిర్మిస్తున్న 'వెంకటలచ్చిమి' మూవీ బర్త్ డే పోస్టర్‌లో హీరోయిన్‌ను ఒక జైలు గదిలో పైకప్పుకు తలక్రిందులుగా వ్రేలాడితీసి చేతికి సంకెళ్లు, మేడలో మంగళసూత్రం ఉంచినట్టు కనిపిస్తుంది. రక్తపు మరకలు, మధ్యన భయానక వాతావరణం.. అన్ని కలిసి పోస్టర్‌కి పవర్‌ఫుల్ టచ్‌ను ఇస్తున్నాయి. ఆమె చేతులుకి సంకెళ్లు ఉండటం, రక్తంతో కూడిన మంగళసూత్రం, చుట్టూ నిశ్శబ్ద భయానికి సూచనగా ఉన్న నేపథ్యం సినిమాపై ఉత్కంఠను పెంచుతూ, సినిమాపై భారీ అంచనాలు పెంచుతున్నాయి. పోస్టర్‌పై "First Look & Glimpse Coming Soon" అని ప్రకటించడం ద్వారా త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ రానున్నట్లు మేకర్స్ తెలియజేశారు. బర్త్ డే పోస్టర్ విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ పాయల్ రాజ్‌పుత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది. ఆదివాసీ మహిళ ప్రతీకార కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు ఆసక్తికరంగా ఉంటాయని దర్శకుడు ముని పేర్కొన్నారు. ఈ కథ తనకు ఎంతగానో నచ్చిందని, ఈ సినిమా తర్వాత తనను ప్రేక్షకులు వెంకటలచ్చిమి అనే పేరుతో పిలుస్తారని, అంత బలమైన భావోద్వేగాలుంటాయని పాయల్ రాజ్‌పుత్ చెప్పింది. పాన్ ఇండియా స్థాయిలో 6 భాషల్లో తెరకెక్కించబోతున్న ఈ చిత్రానికి ముని దర్శకత్వం వహిస్తున్నారు. రాజా, పవన్ బండ్రేడ్డి లు నిర్మాతలు.



## 'హైకు' ఫస్ట్ లుక్ విడుదల

నిజాయితీతో, భావోద్వేగపూరిత కథలను ప్రోత్సహిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తూ వేగంగా ఎదుగుతోన్న నిర్మాణ సంస్థ విజన్ సినిమా హౌస్. డా. అరుళనందు, మాథ్యో అరుళనందు ఆధ్వర్యంలో ఈ నిర్మాణ సంస్థ తమ మూడో చిత్రంగా 'హైకు'ని ప్రకటించింది. నిర్మాతల్లో ఒకరైన డాక్టర్ అరుళనందు పుట్టినరోజు (డిసెంబర్ 5) సందర్భంగా హైకు ఫస్ట్ లుక్ను మేకర్స్ విడుదల చేశారు. ఈ చిత్రం తెలుగు, తమిళ మరియు మళయాళం భాషల్లో రూపొందుతోన్న ఈ సినిమా అందరిలోనూ ఆసక్తి నెలకొంది. 'హైకూ' చిత్రంలో ఏగన్ హీరోగా నటిస్తున్నారు. ఆయనతో పాటు కోర్ట్: కోర్ట్ వర్సెస్ ఏ నోబడి ద్వారా గుర్తింపు పొందిన శ్రీదేవి అపల్ల, మిన్నల్ మురళి చిత్రంతో ప్రేక్షకులకు దగ్గరైన ఫెమినా జార్జ్ ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమిస్తే.. ఇదొక రొమాంటిక్ డ్రామా అని తెలుస్తుంది. యువతీ యువకుల్లోని అమాయకత్వంతో కూడిన ప్రేమ, విద్యార్థి జీవితంలో ఆశలు, వారు కనే కలల నేపథ్యంతో ఈ ఫీల్ గుడ్ రొమాంటిక్ డ్రామా రానుంది. రంగురంగుల కుర్చీలతో ఖాళీగా ఉన్న గ్యాలరీలో కూర్చున్న హీరో హీరోయిన్ మనకు కనిపిస్తున్నారు. వారి మధ్య చక్కటి కెమిస్ట్రీ మనకు పోస్టర్‌లో అందంగా కనిపిస్తోంది. ఆకాశంలో కనిపించే లవ్ సింబల్ టైటిల్‌ను సూచించే సున్నితమైన భావాన్ని తెలియజేస్తోంది. అలాగే హీరో హీరోయిన్ వెనుకగా కనిపిస్తోన్న ఫాలింగ్ సూన్ అనే లైన్ వారి ఎమోషనల్ జర్నీని సూచిస్తోంది. యువరాజ్ చిన్నసామి ఈ సినిమాకు రైటర్‌గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన యూత్‌కు కనెక్ట్ అయ్యేలా యూనిక్ స్టోరీ నెరేషన్‌తో ఓ ప్రత్యేకతను తీసుకొచ్చారు. హరిహరన్‌తో కలిసి స్క్రీన్ ప్లే రాశారు.




## అందాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్న శిల్పా



బాలీవుడ్ నటి శిల్పా శెట్టి ఈ మధ్యకాలంలో తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్న సంగతి మనకు తెలిసిందే. రీసెంట్‌గా శిల్పా శెట్టి, రాజ్ కుంద్రా దంపతులు 60కోట్ల చీటింగ్ కేసులో చిక్కుకున్నారు. ఇప్పటికే వీరిపై కేసు నడుస్తున్న సంగతి కూడా తెలిసిందే. ఇలాంటి నేపథ్యంలో తాజాగా తన ఫోటోలతో శిల్పా శెట్టి ఇంటర్నెట్ ని షేక్ చేసింది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కోర్టు కేసులతో సతమతమవుతున్నప్పటికీ తన అభిమానులని మాత్రం అందాలతో అలరిస్తోంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని హాట్ ఫోటోలు షేర్ చేసుకుంది. కోర్టు కేసులు నడుస్తున్న గందరగోళం నుండి కాస్త ప్రశాంతంగా పక్కకు తప్పుకొని ట్రెండీ ఫోజులతో తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన శిల్పా శెట్టి ఫోటోలు చూసిన చాలామంది నెటిజన్లు ఫిదా అవుతున్నారు. 50 ఏళ్ల వయసులోనూ ఈ అందం ఏంటి తల్లి..అన్నం తింటున్నావా.. అందం తింటున్నావా అంటూ వైరల్ కామెంట్స్ పెడుతున్నారు. మరి కొంతమంది మాత్రం ఎప్పటిలాగే శిల్పా శెట్టి అందాలకు మెస్మరైజ్ అవుతూ ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. శిల్పాశెట్టి సినిమాల విషయానికి వస్తే..ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది కన్నడలో 'కె.డి.: ది డెవిల్' అనే మూవీలో కనిపించింది. చాలామంది శిల్పా శెట్టి తిరిగి సౌత్ లో నటిస్తుందని అనుకున్నారు. అంతే కాదు ఈ సినిమా ప్రమోషన్ సమయంలో మళ్లీ తెలుగు సినిమాల్లో అవకాశం వస్తే నటించడానికి సిద్ధంగా ఉన్నానని కూడా చెప్పింది. కానీ ఇప్పటివరకు శిల్పాశెట్టికి తెలుగు ఇండస్ట్రీ నుండి ఎలాంటి స్క్రిప్ట్ మాత్రం వెళ్లలేదట. మరి ముందు ముందు అయినా ఈ హీరోయిన్‌కి తెలుగు సినిమాల్లో మళ్ళీ అవకాశాలు ఇస్తారా అనేది చూడాలి.

## 'ఈషా' అందర్నీ భయపెడుతుంది... అలరిస్తుంది

ప్రముఖ కథానాయిక జెనీలియా ప్రధాన పాత్రలో రూపొందిన 'కథ' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు శ్రీనివాస్ మన్నె, కొంత విరామం తరువాత ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఈషా'. ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ఈ హారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాప టేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డిసెంబరు 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది ఈసందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీనివాస్ మన్నె శుక్రవారం పాత్రికేయులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.



**కథ చిత్రం తరువాత ఇంత విరామం తీసుకోవడానికి రీజన్ ఏమిటి?**

కథ చిత్రానికి నాకు మంచి ప్రశంసలు లభించాయి. ఆ చిత్రానికి ఉత్తమన టనకు జెనీలియాకు నంది అవార్డు కూడా వచ్చింది. కథ సినిమాకు మంచి అప్లాజ్‌వచ్చింది. కమర్షియల్‌గా పెద్దగా ఆడకపోయినా మంచి ప్రశంసలు వచ్చాయి.అనుకోకుండా నా వ్యక్తిగత కారణాల వల్ల దర్శకత్వానికి గ్యాప్ వచ్చింది. దామోదర్ ప్రసాద్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. ఆయన ఇచ్చిన సపోర్ట్‌తో ఈ సినిమా చేశాను.

**ఇంత గ్యాప్ వచ్చింది కదా? ప్రస్తుతం తెలుగు సినిమా ధోరణి మారిపోయింది. మిమ్ములను మీరు అప్‌డేట్ చేసుకున్నారా?**

నాకు సినిమా అనేది డ్రీమ్.. నేను ఎప్పుడూ అప్‌డేట్‌లోనే ఉంటాను. ఈ గ్యాప్‌లో కథలు సిద్దం చేసుకున్నాను.నేను కొరియన్, హాలీవుడ్‌సినిమాలు చూస్తుండేవాడ్ని. ఇప్పుడు సినిమా టెక్నికల్ గాకూడా చాలా మార్పులొచ్చాయి. లైటింగ్,సౌండ్ అన్నింట్లో అప్‌డేట్ అయ్యాయి. స్టోరీ స్ట్రాంగ్‌గా ఉంటే టెక్నికల్‌గా అటు ఇటు ఉన్న సినిమా సక్సెస్ అవుతుంది. కానీ టెక్నికాలిటి అనేది కూడా సినిమా చాలా ముఖ్యం. ఇక అందరి లైఫ్‌లో భగవంతుడు ఏమీ జరగాలోముందే రాస్తాడు. అక్కడకి మనం వెళతాం. రిజల్ట్ కూడా ఫిక్స్ కానీ మనకు తెలియదు. మనం వెళ్లేప్రాసెస్‌అంతే అది నేను నమ్ముతున్నా

**ఇప్పటి వరకు వచ్చిన హారర్ థ్రిల్లర్స్‌తో పోలిస్తే ఈ సినిమాలో ఉన్న కొత్తదనం ఏమిటి?**

హారర్‌తో పాటు మన జీవితాల్లో ఉన్న చావులు పుట్టుకలు, అండర్ కరెంట్‌లో దైవత్వం, సృష్టి చేసే పనులు ఇలా అన్ని అంశాలు ఉంటాయి. సృష్టి అన్నింటిని బ్యాలెన్స్ చేస్తుంది. ఈ చిత్రంలో స్ట్రాంగ్‌గా కంటెంట్‌గా ఉంటుంది. ఈ సినిమాలో అన్ని అంశాలను టచ్‌చేశాం. టెక్నికల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉండే సినిమా ఇది. మేకప్, కాస్ట్యూమ్, లైటింగ్, సౌండ్ డిజైనింగ్ అన్నింట్లో కేర్‌తీసుకున్నాం.

## 'అమరకావ్యం' ట్రైలర్..

ధనుష్, కృతి సనన్ హీరో హీరోయిన్లుగా ఆనంద్ ఎల్.రాయ్ దర్శకత్వంలో భూషణ్ కుమార్ నిర్మించిన చిత్రం 'తేరే ఇష్క్ మై'కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ దక్కుతోంది. ఇప్పటికే సినిమా బాక్సాఫీస్ దగ్గర దూసుకెళ్తోంది. ధనుష్, కృతి నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యి వారిని ప్రశంసిస్తున్నారు. సినిమాలోని పాత్రలు, వాటి మధ్య ఉన్న ఎమోషన్స్, ఎ.ఆర్.రెహ్మాన్ సంగీతం ఇలా అన్నీ కలిసి ప్రేక్షకులను మెప్పిస్తున్నాయి. దీన్ని నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లేలా సినిమా తెలుగు ట్రైలర్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో హల్ చల్ చేస్తోంది. దీంతో సినిమా చూడాలనే ఎగ్జయిట్మెంట్ మరింతగా పెరుగు తోంది. హీరో హీరోయిన్ మధ్య ప్రేమ, కొన్ని పరిస్థితుల్లో హీరో ప్రేమను కోల్పోవటం, ఆ బాధ నుంచి బయటకు రావటం వంటి ఫీలింగ్స్‌ను ట్రైలర్‌లో చాలా చక్కగా చూపించారు. కథలోని డెప్త్, ప్రేమలోని తెలియని బాధలను కూడా ప్రేక్షకులు మెచ్చే రీతిలో తెరకెక్కించారు. కథను సినిమాగా తెరకెక్కించటంలో తన ప్రత్యేకతను చాటే దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ శైలి ఇందులో స్పష్టంగా తెలుస్తోంది. సినిమాలోని ఎమో షనల్ డెప్త్‌ను తన రైటింగ్ స్టైల్లోనే ఆయన ఆవిష్కరించాడు. ఇది సినిమాను మరింత గొప్ప సినిమాటిక్ జర్నీగా మార్చింది. గుల్షన్ కుమార్, టి సిరీస్, కలర్ ఎల్లో సమర్పణలో రూపొందిన తేరే ఇష్క్ మై సినిమాను ఆనంద్ ఎల్. రాయ్, హిమాన్షు శర్మ, భూషణ్ కుమార్, కృష్ణ కుమార్ నిర్మించారు. ఆనంద్ ఎల్.రాయ్ సిని మాను తెరకెక్కించారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044